RNI.No. APTEL/2014/57702
ESTD: 1999
www.voodayam.com
Postal Regd. No. GTR/117/2025-27




# వుదయం




గుంటూరు | 11-02-2026 బుధవారం | సంపుటి : 12 | సంచిక : 347 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal
Follow us on

## మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

- సీఐపై ఆరోపణలతో సస్పెన్షన్
- నెల్లూరు జిల్లా సీతారామపురంలో ఘటన
- పోలీస్ స్టేషన్‌లోనే నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన కానిస్టేబుల్ జ్యోతి
- మీడియా సమావేశంలో సీఐ వెంకట్రావుపై ఆరోపణలు చేసిన వైనం
- కానిస్టేబుల్ జ్యోతిపై క్రమశిక్షణా చర్యలు చేపట్టిన అధికారులు



5

## నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాలి

- అర్జీదారుడికి స్పష్టంగా ఎండార్స్‌మెంట్ చేసి ఇవ్వాలి
- ఐవీఆర్ఎస్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- పీ3 అమలులో గ్రామ, మండల స్థాయిలో ప్రజల చురుకైన భాగస్వామ్యం ఉండాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు
- జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం

5




### దిగొచ్చిన అమెరికా..
## బంగ్లాదేశ్‌పై భారీగా తగ్గిన సుంకాలు

- బంగ్లాదేశ్‌తో కొత్త వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న అమెరికా
- బంగ్లా ఎగుమతులపై సుంకాన్ని 19 శాతానికి తగ్గించిన యూఎస్
- అమెరికా కాటన్‌తో తయారైన వస్త్రాలకు సున్నా సుంకం వెసులుబాటు
- సుంకాల తగ్గింపునకు బదులుగా అమెరికా ఉత్పత్తులకు బంగ్లాలో ప్రాధాన్యం

**న్యూఢిల్లీ :**



అమెరికా, బంగ్లాదేశ్ మధ్య కీలక వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం, బంగ్లాదేశ్ నుంచి వచ్చే ఎగుమతులపై అమెరికా విధించే సుంకాలను 19 శాతానికి తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. వాషింగ్టన్ డీసీలో సోమవారం ఇరు దేశాల ప్రతినిధులు 'యునైటెడ్ స్టేట్స్-బంగ్లాదేశ్ రెసిప్రోకల్ ట్రేడ్ ఒప్పందం'పై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ఇరు దేశాల ఎగుమతిదారులకు అపూర్వమైన అవకాశాలు కల్పిస్తుందని వైట్ హౌస్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ ఒప్పందంలో మరో కీలకమైన అంశం కూడా ఉంది. అమెరికా నుంచి దిగుమతి చేసుకున్న కాటన్, ఇతర ఫైబర్‌తో బంగ్లాదేశ్‌లో తయారైన వస్త్రాలకు అమెరికా మార్కెట్‌లో సున్నా సుంకం (సుంకం లేని) ప్రవేశం కల్పించనున్నారు. ఇది బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న రెడీమేడ్ గార్మెంట్స్ రంగానికి పెద్ద ఊరటనిస్తుందని భావిస్తున్నారు. ఈ విషయాన్ని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ ధ్రువీకరించారు.

గత ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభమైన చర్చల తర్వాత ఈ ఒప్పందం ఖరారైంది. మొదట బంగ్లాదేశ్ ఎగుమతులపై అమెరికా 37 శాతం వరకు సుంకాలు విధించాలని ప్రతిపాదించింది. సుదీర్ఘ చర్చల అనంతరం దీనిని మొదట 20 శాతానికి, ఇప్పుడు తాజాగా 19 శాతానికి తగ్గించారు. ఈ సుంకాల తగ్గింపునకు బదులుగా, బంగ్లాదేశ్ కూడా కొన్ని అమెరికా పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తులకు తమ మార్కెట్‌లో ప్రాధాన్యం ఇవ్వనుంది. ఈ ఒప్పందం అధికారికంగా అమల్లోకి రావాలంటే ఇరు దేశాలు నోటిఫికేషన్లు జారీ చేయాల్సి ఉంటుంది.

### సాగు నీటి ప్రాజెక్టులకు
# అనుమతులు, ఆర్థిక సాయం అందించండి

- ఢిల్లీలో సీఎం చంద్రబాబు.. ఏపీ ప్రాజెక్టులపై కేంద్ర జలశక్తి మంత్రితో భేటీ
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో చంద్రబాబు సమావేశం
- పోలవరం ప్రాజెక్టుకు నిధులు, అనుమతులపై ప్రధానంగా చర్చ
- అంతర్రాష్ట్ర జలవివాదాల పరిష్కారానికి చొరవ చూపాలని వినతి
- పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుకు సాయం అందించాలని కోరిన సీఎం
- ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపుపై ఏపీ అభ్యంతరాలను వినిపించిన చంద్రబాబు



**న్యూఢిల్లీ :**

సీఎం చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక జలవనరుల అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించారు. మంగళవారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్‌తో ఆయన సమావేశమై, రాష్ట్రంలోని పలు సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు, ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల భవిష్యత్తు, తాగునీటి భద్రతకు ఈ ప్రాజెక్టులు ఎంతో ముఖ్యమని ఆయన కేంద్ర మంత్రికి సవివరంగా తెలియజేశారు.

భేటీలో ప్రధానంగా రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ప్రాజెక్టు పనులకు ఆటంకంగా ఉన్న "స్టాప్ వర్క్ ఆర్డర్"ను శాశ్వతంగా ఎత్తివేయాలని కోరారు. కుడి, ఎడమ కాలువల సామర్థ్యం పెంపు కారణంగా పెరిగిన వ్యయాన్ని రీయింబర్స్‌మెంట్ చేయాలని కోరారు. అలాగే, భూసేకరణ, పునరావాసం వంటి పనులు చేపట్టాల్సిన ఫేజ్-IIకు అదనంగా సుమారు రూ.32,000 కోట్ల నిధులు అవసరమని, వాటిని వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం, గోదావరి వరద జలాలను రాయలసీమ వంటి వర్షాభావ ప్రాంతాలకు తరలించే లక్ష్యంతో ప్రతిపాదించిన పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు గురించి వివరించారు. జాతీయ నదుల అనుసంధాన విధానంలో భాగంగా ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చి, సాంకేతిక, ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

అంతర్రాష్ట్ర జలవివాదాల పరిష్కారంపైనా సీఎం చంద్రబాబు దృష్టి సారించారు. ఆంధ్రప్రదేశ్-ఒడిశా మధ్య ఉన్న వంశధార నదీ జలాల వివాదాన్ని పరిష్కరించేందుకు ట్రైబ్యునల్ తుది నివేదికను వెంటనే గెజెట్‌లో ప్రచురించాలని, తద్వారా నేరడి బ్యారేజ్ నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని కోరారు. అలాగే ఏపీ-తెలంగాణ మధ్య గోదావరి జలాల పంపకంపై వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో, దీని పరిష్కారానికి తక్షణమే గోదావరి నీటి వివాదాల ట్రైబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎగువ కృష్ణాపై కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపు ప్రతిపాదనపై ఏపీ అభ్యంతరాలను బలంగా వినిపించారు. డ్యామ్ ఎత్తు పెంచితే దిగువన ఉన్న ఏపీకి నీటి ప్రవాహంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## ఎయిర్‌పోర్టులో చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన సచిన్

- ఇద్దరి మధ్య కాసేపు కొనసాగిన ఆత్మీయ సంభాషణ
- అంతకుముందు పార్టీ ఎంపీలతో లాంజ్‌లో సమావేశమైన సీఎం
- కేంద్ర మంత్రులతో భేటీ అయ్యేందుకు రాజధానికి

**న్యూఢిల్లీ :**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర మంత్రులతో సమావేశం కోసం ఢిల్లీ వెళ్లిన చంద్రబాబును క్రికెట్ దిగ్గజం, భారతరత్న సచిన్ టెండూల్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీ విమానాశ్రయంలో వీరిద్దరి మధ్య ఈ భేటీ జరిగింది.వివరాల్లోకి వెళితే, రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన చేపట్టారు. ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు పార్టీ ఎంపీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం, ఎయిర్‌పోర్టులోని లాంజ్‌లో ఎంపీలతో కలిసి ఆయన కొద్దిసేపు సమావేశమయ్యారు. అదే సమయంలో విమానాశ్రయంలో ఉన్న సచిన్ టెండూల్కర్.. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అక్కడే ఉన్నారని తెలుసుకున్నారు. వెంటనే ఆయన వద్దకు వచ్చి మర్యాదపూర్వకంగా పలకరించారు. ఇద్దరు ప్రముఖులు కాసేపు ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. ఇది పూర్తిగా ఊహించని, మర్యాదపూర్వక భేటీ అని తెలుస్తోంది. ఎంపీలతో సమావేశం, సచిన్‌తో సంభాషణ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలోని 1 జన్‌పథ్‌లో ఉన్న తన అధికారిక నివాసానికి బయలుదేరి వెళ్లారు. తన పర్యటనలో భాగంగా ఆయన పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై చర్చించనున్నారు.

### యూరప్‌ను కుదిపేస్తున్న ఎప్‌స్టీన్ ఫైల్స్..
## పలువురి రాజీనామా!

- ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదలతో యూరప్‌లో రాజకీయ సంక్షోభం
- బ్రిటన్‌లో కీలక నేత తొలగింపు, రాయల్ ఫ్యామిలీపై ఒత్తిడి
- నార్వే మాజీ ప్రధానిపై అవినీతి విచారణ ప్రారంభం
- స్లోవేకియా జాతీయ భద్రతా సలహాదారు పదవి నుంచి వైదొలగింపు

**న్యూఢిల్లీ :**



అమెరికాకు చెందిన ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబంధించిన ఫైల్స్ యూరప్ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. అమెరికా న్యాయశాఖ ఇటీవల ఈ పత్రాలను విడుదల చేయగా, పలు దేశాల్లో ఉన్నతస్థాయి వ్యక్తులపై విచారణలు, రాజీనామాలకు దారితీస్తోంది. యూరప్‌లో తీవ్ర దుమారం రేగుతున్నా, అమెరికాలో మాత్రం ఈ స్థాయిలో పరిణామాలు కనిపించకపోవడం గమనార్హం.ఈ పత్రాల విడుదలతో బ్రిటన్‌లో లేబర్ పార్టీ సీనియర్ నేత పీటర్ మాండెల్‌సన్‌ను ఆ పార్టీ అధినేత కైర్ స్టార్మర్ పదవి నుంచి తొలగించారు. బ్రిటిష్ రాజకుటుంబానికి చెందిన ప్రిన్స్ ఆండ్రూపై అమెరికాలో విచారణకు హాజరు కావాలనే ఒత్తిడి పెరుగుతోంది. మరోవైపు, సారా ఫెర్గూసన్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థను మూసివేశారు. 2011 వరకు ఆమెకు ఎప్‌స్టీన్‌తో సంబంధాలున్నట్లు తేలడమే ఇందుకు కారణం.

నార్వేలో మాజీ ప్రధాని థోర్బ్‌జోర్న్ జాగ్‌లాండ్‌పై ఆర్థిక నేరాల విభాగం విచారణ ప్రారంభించింది. అలాగే, దౌత్యవేత్తలు మోనా జుల్, టెర్జే రోడ్-లార్సెన్‌లకు ఎప్‌స్టీన్ నుంచి 10 మిలియన్ డాలర్ల వారసత్వం లభించినట్లు పత్రాల్లో వెల్లడైంది. ఇక స్లోవేకియాలో జాతీయ భద్రతా సలహాదారు మిరోస్లావ్ లజ్కాక్ తన పదవికి రాజీనామా చేశారు. పోలాండ్, లాట్వియా, లిథువేనియా వంటి దేశాలు కూడా ఈ పత్రాలపై దర్యాప్తు ప్రారంభించాయి. ఎప్‌స్టీన్ బాధితుల్లో పోలాండ్ పౌరులు ఉన్నారా, రష్యా నిఘా సంస్థలతో ఏమైనా సంబంధాలున్నాయా అనే కోణంలో విచారణ జరుపుతామని పోలాండ్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఫైల్స్ ద్వారా ఎప్‌స్టీన్‌కు ప్రపంచవ్యాప్తంగా రాజకుటుంబీకులు, బిలియనీర్లు, రాజకీయ నేతలతో ఉన్న విస్తృత నెట్‌వర్క్ బయటపడిందని చతామ్ హౌస్ థింక్ ట్యాంక్ డైరెక్టర్ గ్రెగోయిర్ రూస్ పేర్కొన్నారు.

## వృత్తి సాఫ్ట్‌వేర్.. సైడ్ బిజినెస్ దొంగతనాలు!

**వైజాగ్ :**




పగలు ఏసీ గదుల్లో కూర్చుని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా కనిపించే వ్యక్తి, చీకటి పడగానే మాస్క్ తగిలించి ఇళ్ల తాళాలు పగలగొట్టే కిలాడీ దొంగగా మారుతాడని ఎవరూ ఊహించలేదు. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అచ్చి మహేష్ రెడ్డి అలియాస్ సన్నీ ఇదే పని చేస్తూ దొరికిపోయాడు. వీక్ డేస్‌లో ఉద్దయోగం.. వీకెండ్స్ లో సైడ్ బిజినెస్‌గా వైజాగ్‌లో వరుస చోరీలు చేస్తూంటాడు.

అచ్చి మహేష్ రెడ్డి పీజీ పూర్తి చేసి ఐటీ రంగంలో స్థిరపడినా జీవితమంతా దొంగతనాలే. చిన్నప్పుడే దొంగతనాలుచేసి జువైనల్ హోమ్‌కు వెళ్లాడు. మొత్తంగా ఏపీ వ్యాప్తంగా సుమారు 60కి పైగా చోరీలకు పాల్పడ్డాడు. గాజువాకలో జరిగిన ఒక దొంగతనమే ఇతన్ని పట్టించింది. 17 తులాల బంగారం దోచుకున్న సమయంలో సీసీ కెమెరాల్లో రికార్డైన దృశ్యాలు, నంబర్ ప్లేట్ లేని స్కూటీలు వాడటం వంటి తెలివైన ఎత్తుగడలు వేసినా పట్టుకునేలా చేసింది. వైజాగ్ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి దొంగతనాలను సీరియస్‌గా తీసుకున్నారు. చోరీల నమూనాను విశ్లేషించిన క్రైమ్ విభాగం, నిందితుడు ఎక్కడా ఫింగర్ ప్రింట్స్ లేదా కనీస ఆధారాలు దొరక్కుండా జాగ్రత్తపడటం చూసి ఆశ్చర్యపోయింది. కిలోన్నర బంగారం, ఆరు కిలోల వెండిని మాయం చేసిన సన్నీని పట్టుకోవడానికి సీసీ కెమెరాల నెట్‌వర్క్, లేటెస్ట్ టెక్నాలజీని వాడారు. చివరికి మాధవధారలోని అతడి ఇంటిని గుర్తించిన పోలీసులు, అక్కడ దొరికిన ఖరీదైన వస్తువులను చూసి విస్తుపోయారు. జైలు నుండి విడుదలైన ప్రతిసారీ తన నేరాల వేగాన్ని పెంచే సన్నీ, రాజమండ్రి సెంట్రల్ జైలులో 14 నెలలు గడిపినప్పటికీ తన పంథా మార్చుకోలేదు. సంపాదించిన దొంగ సొమ్ముతో బీఎండబ్ల్యూ కారు కొని, సమాజంలో పెద్ద మనిషిలా చలామణి అవుతూ రాత్రిపూట దొంగతనాలు చేస్తున్నాడు. బయటకు వచ్చినా మారుతాడన్న గ్యారంటీ ఉండదు. కొంత మంది అంతే అన్నట్లుగా ఉంటారు. ఆయన బయటకు వస్తే జనం జాగ్రత్త పడాల్సిందే.

## మాజీ సైన్యాధిపతి పుస్తకంలో ఏముంది? ఎందుకు బ్యాన్ చేశారు?

**న్యూఢిల్లీ :**




భారత మాజీ సైన్యాధిపతి జనరల్ ఎం.ఎం. నరవణె ఆత్మకథ ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఆయుధంగా మారింది. దాన్ని పట్టుకుని రాహుల్ గాంధీ పార్లమెంట్ లో పోరాటంచేస్తున్నారు. అయితే అసలు ఆ బుక్ అధికారికం కాదని బీజేపీ అంటోంది. నిజంగానే ఆ బుక్ మార్కెట్ లోకి రాలేదు. కానీ అనధికారికంగా సర్క్యూలేట్ అవుతోంది.

**పుస్తకంలో ఏముంది?**

జనరల్ నరవణె తన సర్వీసు కాలంలోని కీలక పరిణామాలను ఈ పుస్తకంలో పొందుపరిచారు. ముఖ్యంగా 2020లో తూర్పు లడఖ్‌లో భారత్-చైనా మధ్య జరిగిన గాల్వన్ లోయ ఘటన , ఆ సమయంలో భారత నాయకత్వం తీసుకున్న నిర్ణయాలు, అగ్నిపథ్ పథకం ప్రవేశపెట్టే ముందు జరిగిన అంతర్గత చర్చల వంటి సున్నితమైన అంశాలను ఆయన ఇందులో ప్రస్తావించారు. దేశ భద్రతకు సంబంధించిన అత్యున్నత స్థాయి నిర్ణయాల వెనుక ఉన్న వాస్తవాలను ఆయన తన కోణంలో వివరించారు.

**వివాదానికి కారణం ఏమిటి?**

2023 చివరలో ఈ పుస్తకంలోని కొన్ని భాగాలు బయటకు వచ్చాయి. ఆ సమయంలో చైనా సరిహద్దు ఉద్రిక్తతలపై ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై నరవణె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. అప్పటికే రాజకీయంగా సెన్సిటివ్ ఉన్న ఈ అంశాలపై ఒక మాజీ సైన్యాధిపతి బహిరంగంగా రాయడం ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. దీనిపై ప్రతిపక్షాలు, ముఖ్యంగా రాహుల్ గాంధీ పార్లమెంటులో ప్రస్తావించడంతో వివాదం మరింత ముదిరింది.




# లిక్కర్ కేసు తీవ్రత చెప్పిన సుప్రీంకోర్టు వ్యాఖ్యలు !



**న్యూఢిల్లీ :**

రాజ్ కేసిరెడ్డి బెయిల్ పిటిషన్ కొట్టివేస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు.. లిక్కర్ కేసు ఎంత బలంగా ఉందో నిరూపిస్తంది. ఏపీ హైకోర్టు గతంలోనే ఆయన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చింది. దానిని సవాల్ చేస్తూ ఆయన సర్వోన్నత న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది. నిందితుడి తరపు న్యాయవాదులు వాదనలు ప్రారంభించగానే, పిటిషన్‌లో జోక్యం చేసుకోవడానికి ఎటువంటి ఆస్కారం లేదని ధర్మాసనం స్పష్టం చేస్తూ విచారణకు మొగ్గు చూపలేదు.

**అసలు సూత్రధారి ఎవరు?**

రాష్ట్ర ఖజానాకు వేల కోట్ల రూపాయల గండి కొట్టిన మద్యం కుంభకోణంలో ప్రధాన సూత్రధారిగా రాజ్ కేసిరెడ్డిని సుప్రీంకోర్టు అభివర్ణించింది. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, బెయిల్ ఇచ్చేందుకు ససేమిరా అని స్పష్టం చేసింది. పిటిషన్‌లో జోక్యం చేసుకోవడానికి ఎలాంటి ఆస్కారం లేదని తేల్చి చెప్పడం ద్వారా.. ఈ కేసులో సాక్ష్యాధారాలు ఎంత బలంగా ఉన్నాయో కోర్టు పరోక్షంగా వెల్లడించింది. ఆర్థిక నేరాలలో నిందితులకు ఊరటనివ్వడం సరైనది కాదని కోర్టు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దర్యాప్తు సంస్థలకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయి. మద్యం కుంభకోణంలో రాజ్ కేసిరెడ్డి కేవలం ఒక ముసుగు మాత్రమేనని, దీని వెనుక అసలు కథానాయకుడు ఉన్నారన్నది బహిరంగ రహస్యం.

**పాలసీలు మార్చి పక్కా దోపిడీ**

పారదర్శకతను పక్కనపెట్టి, డిజిటల్ చెల్లింపులను కాదని, కేవలం నగదు రూపంలోనే మద్యం విక్రయాలు జరిపించి వేల కోట్ల రూపాయలను దారి మళ్లించిన ఈ వ్యవస్థ వెనుక పెద్దల హస్తం ఉందని మొదటి నుండి ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు రాజ్ కేసిరెడ్డిని ప్రధాన సూత్రధారి గా పేర్కొనడంతో, దర్యాప్తు సంస్థల చూపు సహజంగానే ఈ చక్రం తిప్పిన అసలు బాస్ వైపు మళ్లే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మద్యం సరఫరా , డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లో జరిగిన భారీ అవకతవకలపై విచారణ సంస్థలు ఇప్పటికే లోతైన సాక్ష్యాధారాలను సేకరించాయి. సుప్రీంకోర్టు వ్యాఖ్యలు ఈ దర్యాప్తుకు మరింత చట్టబద్ధమైన బలాన్ని చేకూర్చాయి. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా, కల్తీ మద్యం ద్వారా ప్రజల ప్రాణాలతో ఆడుకున్న ఈ వ్యవస్థపై లోతైన విచారణ జరిగితే, తదుపరి సంచలన పరిణామాలు నేరుగా వైసీపీ అధినాయకత్వాన్నే తాకే అవకాశం ఉంది.

**బాస్‌ను వదిలి పెట్టరుగా!**

ఈ కేసులో రాజ్ కేసిరెడ్డి బెయిల్ నిరాకరణ అనేది కేవలం ఆరంభం మాత్రమేనని, అసలు దోషులు బయటకు వచ్చే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా, ఈ నిర్ణయం కుంభకోణంతో సంబంధం ఉన్న ఇతర నిందితులపై కూడా తీవ్ర ప్రభావం చూపనుంది. కింగ్‌పిన్‌కే బెయిల్ దక్కని పరిస్థితుల్లో, మిగిలిన పాత్రధారులు కూడా కటకటాల వెనక్కి వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. కోర్టు వ్యాఖ్యలు లోతైన దర్యాప్తుకు మార్గం సుగమం చేయడమే కాకుండా, రాబోయే రోజుల్లో ఏపీ రాజకీయాల్లో పెను మార్పులకు కారణం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

# మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

- సీఐపై ఆరోపణలతో సస్పెన్షన్
- నెల్లూరు జిల్లా సీతారామపురంలో ఘటన
- పోలీస్ స్టేషన్‌లోనే నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన కానిస్టేబుల్ జ్యోతి
- మీడియా సమావేశంలో సీఐ వెంకట్రావుపై ఆరోపణలు చేసిన వైనం
- కానిస్టేబుల్ జ్యోతిపై క్రమశిక్షణా చర్యలు చేపట్టిన అధికారులు



**నెల్లూరు జిల్లా :** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సీతారామపురం పోలీస్‌స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా కానిస్టేబుల్ నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడటం, ఆ తర్వాత మీడియా సమావేశం నిర్వహించి సీఐపై ఆరోపణలు చేయడంతో ఉన్నతాధికారులు ఆమెను సస్పెండ్ చేశారు. ఇక్కడి పోలీస్ స్టేషన్‌లో జరిగిన పరిణామాలు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. వివరాల్లోకి వెళితే.. విధుల్లో నిర్లక్ష్యం, ఇతర ఆరోపణల నేపథ్యంలో సీతారాంపురం ఎస్ఐ శివకృష్ణారెడ్డిని ఉన్నతాధికారులు ఇటీవల సస్పెండ్ చేశారు. ఈ క్రమంలో అదే పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న జ్యోతి నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. విషయం గమనించిన సహచరులు ఆమెను వెంటనే వింజమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

చికిత్స అనంతరం ఆమె స్వగ్రామం ఉదయగిరికి వెళ్లి అక్కడ మీడియాతో మాట్లాడారు. ఉదయగిరి సీఐ వెంకట్రావు, ఇటీవల సస్పెన్షన్‌కు గురైన ఎస్ఐ శివకృష్ణారెడ్డి మధ్య విభేదాలు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో తనకు ఎస్ఐతో వివాహేతర సంబంధం ఉందని సీఐ ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చారని ఆమె ఆరోపించారు. అందువల్లే ఎస్ఐ శివకృష్ణారెడ్డి సస్పెన్షన్‌కు గురయ్యారని చెప్పారు. అయితే, ఎస్ఐపై తప్పుడు ఫిర్యాదులు చేసి అతని సస్పెన్షన్‌కు కారణమయ్యానని తనపైనే సీఐ నిందలు మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనతో సీఐ గత ఐదు నెలలుగా అవమానకరంగా మాట్లాడుతున్నారని, దీనిపై ప్రశ్నించినందుకు తనపై కక్షగట్టి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన వ్యక్తిత్వంపై తప్పుగా ప్రచారం జరుగుతుండటంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని ఆమె వెల్లడించారు. ఇదిలా ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా విలేకరుల సమావేశం నిర్వహించి సీఐ వెంకట్రావుపై నిరాధార ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఉన్నతాధికారులు ఆమెపై క్రమశిక్షణా చర్యలు చేపట్టారు. ఆమెను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ అనిత వేజండ్ల ఉత్తర్వులు జారీ చేశారు.

# నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాలి

- అర్జీదారుడికి స్పష్టంగా ఎండార్స్‌మెంట్ చేసి ఇవ్వాలి
- ఐవీఆర్ఎస్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- పీ3 అమలులో గ్రామ, మండల స్థాయిలో ప్రజల చురుకైన భాగస్వామ్యం ఉండాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు
- జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం




**తిరుపతి, ఫిబ్రవరి 10, వుదయంప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, మునిసిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజన్, మండల, తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు పరిష్కారంపై జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని పి జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని, తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వరాదని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. ప్రతి సోమవారం అన్ని మండల పరిధిలో, డివిజన్ పరిధిలో తప్పని సరిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని, ఈ కార్యక్రమం నిర్వహించు ప్రదేశం, సమయం అర్జిదారులకు తెలిసేలా సమాచారం ఇవ్వాలి అని అన్నారు. అర్జీదారులు వారి సమస్యకు పరిష్కారం కొరకు పీజీఆర్ఎస్ కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని సంతృప్త స్థాయిలో పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఎ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను రిఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తప్పుడు ఎండార్స్ మెంటు లేకుండా చూడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను జిల్లాలో పూర్తి ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు కావడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరుతాయని తెలిపారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సందర్భంగాకుటుంబ సభ్యుల వివరాలు, ఆదాయ సమాచారం, సామాజిక–ఆర్థిక స్థితిగతులు పూర్తిగా పరిశీలించి నమోదు చేయాలి,డూప్లికేట్ ఎంట్రీలు, తప్పు సమాచారం నమోదు కాకుండా క్రాస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయాలి,ప్రజలకు సర్వే ఉద్దేశ్యం, ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలి అని సూచించారు. సర్వే ప్రక్రియలో నిర్లక్ష్యం, తప్పుడు నమోదు జరిగితే సంబంధిత సిబ్బంది, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రభుత్వ విధానాలకు పునాది లాంటిదని, దీన్ని అత్యంత బాధ్యతగా చేపట్టాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి 3 విధానాన్ని జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో మరింత బలంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రజలు కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పి3 అమలులో గ్రామ, మండల స్థాయిలో ప్రజల చురుకైన భాగస్వామ్యం ఉండాలి,స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలి,

పారదర్శకత, బాధ్యతతో సమన్వయముతో నిర్వహించాలి అని తెలిపారు. పి3 ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతాయని, ప్రజల నమ్మకం పెరుగుతుందని పేర్కొంటూ, అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు ఈ విధానాన్ని ప్రాధాన్యతగా తీసుకొని అమలు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఐ. వి. ఆర్ . ఎస్, పి 4, సర్వే, టెంపుల్, హెల్త్ తదితర అంశాల పై అధికంగా పిర్యాదులు వస్తున్నందున సంబందిత సచివాలయ సిబ్బంది ఐ. వి. ఆర్. ఎస్. పైన అవగాహన కలిగి ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని, ఎటువంటి పిర్యాదులు రాకుండా చూడాల్సిన బాద్యత సంబందిత శాఖల వారిదేనని సూచించారు. "అక్షర ఆంధ్ర" ద్వారా ప్రతి పౌరుడికి చదువు హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ కార్యక్రమాన్ని సామూహిక బాధ్యతగా భావించి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిడిఓ నారాయణ రెడ్డి, డి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ జగదీష్ సి పి ఓ వెంకటేశ్వర్లు, డిఎంఅండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి సి హెచ్ ఎస్ ఆనందమూర్తి,అనిమల్ హస్బండ్రీ జెడి డాక్టర్ రవికుమార్, రవాణా శాఖ అధికారి మురళీమోహన్, డి ఎస్ ఓ రాజు, ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ కుమార్ సంబందిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష, కరపత్రం విడుదల

### పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి




**కావలి, ఫిబ్రవరి 10, వుదయం న్యూస్:** నెల్లూరు జిల్లా కావలి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో బోగోలు మండలం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో కలిసి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఫిబ్రవరి 26వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు జరగనున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన బ్రోచర్లను విడుదల చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం ట్రాఫిక్ నియంత్రణ భద్రతా ఏర్పాట్లు వైద్య సదుపాయాలు ప్రసాదం, అన్నదానం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరగాలంటేఅన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, భక్తుల సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో ఆర్డీవో వంశీకృష్ణ, కావలి మున్సిపల్ కమిషనర్ శ్రవణ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీరామ్ మాల్యాద్రి, కమిటీ సభ్యులు, ఈవో, ధర్మకర్తలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులను అమ్మాలని చూస్తే ఉద్యమిస్తాం

### ఆర్టీయూ సిద్ధిరామయ్య, ఆర్సీపీ మడగలం ప్రసాద్



**కడప, ఫిబ్రవరి 10, (వుదయం ప్రతినిధి)** ప్రజల ఆస్తులను కాపాడుతూ, వాటిని పెంచాల్సిన అధికారులు, కొత్తవి ఏవి పెంచకపోగా! ఉన్న ఆస్తులను అమ్మాలని చూడటం, బలిసిన వాళ్లకు తనకా పెట్టడం ప్రజాపరిపాలన చేతకానితనానికి నిదర్శనమని, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వారికి అప్పగించాలని చూస్తే! ఉద్యమిస్తామని, రాయలసీమ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సిద్దిరామయ్య, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరుగుతున్న జనరల్ బాడీ సమావేశాన్ని ముట్టడించే కార్యక్రమం చేపట్టారు, పోలీసులు బారికెట్లను అడ్డు పెట్టి లోపలికి పంపించకపోవడంతో అక్కడే నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకంచె చేనును మేసిందన్న విధంగా ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన అధికారులు ప్రైవేట్ వారికి దోచి పెట్టాలని చూడటం తగదని, ప్రజల ఆస్తులు ఎప్పటికీ ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అన్ని రాష్ట్రాలలో ఉన్న వాటిని అమ్మటం ఆనవాయితీగా పెట్టుకున్నారని, ఇదే కొనసాగితే రానున్న కాలంలో, రోడ్లమీద తిరగటానికి కూడా డబ్బులు చెల్లించి తిరిగే రోజులు దాపరిస్తాయి అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పి పి పి, డుం డుం డుం అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతూ, ప్రజల వీపు విమానం మోత మోగిస్తున్నారని, ప్రభుత్వ ఆస్తులను కోల్పోతే, ప్రైవేట్ వారిని ఆశ్రయిస్తూ లక్షల రూపాయలను ఖర్చు చేయాల్సి ఉంటుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ వారికి ప్రభుత్వ ఆస్తులను పెట్టడానికి వ్యతిరేకంగా, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందని, ప్రజలను చైతన్య పరుస్తుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో, విజయ్ కుమార్ రవి రమేష్, ప్రతాప్ రెడ్డి మునిరెడ్డి వెంకటేష్, చిన్న సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.




## శిక్షణ కార్యక్రమంలో రైతులకు ఇన్‌పుట్స్ పంపిణీ

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 10, (వుదయం ప్రతినిధి)** శిక్షణ కార్యక్రమంలో రైతులకు ఇన్‌పుట్స్ పంపిణీ శిక్షణ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న రైతులకు పశువుల ఆరోగ్యం మరియు ఉత్పాదకత పెంపొందించేందుకు అవసరమైన ఇన్‌పుట్స్‌ను పంపిణీ చేశారు. మినరల్ మిక్చర్ పశువుల ఎముకల బలం, శరీర వృద్ధి, పాలు/మాంస ఉత్పత్తి పెరుగుదలకు మినరల్ మిక్చర్ ప్రాధాన్యతను వివరించి, దాని వినియోగ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. లివర్ టానిక్స్ పశువుల ఆకలి పెరగడం, జీర్ణక్రియ మెరుగుపడడం, అనారోగ్యాల తర్వాత త్వరిత పునరుద్ధరణకు లివర్ టానిక్స్ ఉపయోగాన్ని వివరించి, సరైన మోతాదు, వినియోగ సమయాలపై సూచనలు ఇచ్చారు. కృమినాశక మందులు పశువుల్లో అంతర్గత కృముల నియంత్రణ కోసం కృమినాశక మందుల ప్రాముఖ్యతను వివరించి, నిర్ణీత కాల వ్యవధుల్లో కృమినాశనం చేయాలని రైతులకు తెలియజేశారు.



## నిర్ణీత గడువులోగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

### రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ బాబు

**నాయుడుపేట, ఫిబ్రవరి 10, వుదయంప్రతినిధి:** రాష్ట్రంలో గృహ నిర్మాణాలను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తిచేసేలా పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ బాబు అన్నారు. మంగళవారం తిరుపతి జిల్లా నాయుడుపేటలో నిర్మాణంలో ఉన్న గృహాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణంలో పెండింగ్ లో ఉన్న గృహాలను ఉగాది నాటికి పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉగాది రోజున గృహప్రవేశాల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన నేపథ్యంలో నిర్మాణం పూర్తయిన గృహాలను ఉగాది రోజున గృహ ప్రవేశం చేయించాలని సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న గృహాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట తిరుపతి జిల్లా పిడి శ్రీనివాసులు, నాయుడుపేట ఎఇ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




## హిందువులపై ప్రేమ ఎవరికి ఉంది.. ?

- ఆలోచించాల్సిన మేధావులు దృష్టి పెట్టండి
- లడ్డు కుట్ర పై ఘాటైన వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేతలు

**కావలి, ఫిబ్రవరి 10, వుదయం న్యూస్:** ఈ దేశంలో రాష్ట్రంలో ప్రపంచవ్యాప్తంగా హిందువులు భక్తి కలిగిన వారు ఉన్నారని, అటువంటి హిందువులను ప్రేమించే నాయకులు ఎవరైనా ఉన్నారా అంటే, అది కేవలం ఒక్క జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని, మేధావులు యువత, పెద్దలైన వారు ఈ విషయాల్లో జ్ఞానముతో వ్యవహరించి, పరిశీలించి దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని వైసిపి నాయకులు పేర్కొన్నారు. కావలి పట్టణం వైసీపీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కూటమి కుట్రకు దేశము ప్రపంచంలోనే హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కూటమి నేతలు పెద్దలు మాట్లాడటంపై తిప్పికొట్టారు. కావలి వైసిపి నేతలు ఘాటైన సమాధానాన్ని ఇచ్చారు. కావలి వైసిపి కార్యాలయంలో వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలతో పట్టణ కన్వీనర్ కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి నెల్లూరు వెంకటేశ్వర రెడ్డి, జిల్లా నేత రాష్ట్ర నాయకులు దాంశెట్టి సుధీర్ నాయుడు, కుందుర్తి శ్రీనివాసులు, బోగోలు మండల కన్వీనర్ వీర రఘు, కృష్ణారావు, గంధం ప్రసన్నాంజనేయులు, వైసీపీ నేతలు గంధం ప్రసన్న ఆంజనేయులు, కుందుర్తి కామయ్య, వి తిరుపతి, నాయబ్ రసూల్, కళ్యాణి, శ్రావణి, కీర్తి షాహుల్ హమీద్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొని మాట్లాడారు.

## బౌద్ధ పర్యాటక అభివృద్ధికి ప్రణాళిక అభినందనీయం

### ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ ఫిబ్రవరి10 (వుదయం ప్రతినిధి):** రాష్ట్రంలో బౌద్ధ పర్యాటక అభివృద్ధికి ప్రణాళిక తయారు చేయటం అభినందనీయం అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం అవనిగడ్డలో ఎమ్మెల్యేను వారి కార్యాలయంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ.ఉమారాణి ఆధ్వర్యంలో చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ డీ.రాజ్యలక్ష్మి కలిసి తాను తయారు చేసిన రాష్ట్ర బౌద్ధ పర్యాటక అభివృద్ధి ప్రణాళిక అందచేశారు. రాష్ట్రంలో బౌద్ధ సర్క్యూట్ ఏర్పాటు ఆవశ్యకత వివరిస్తూ, బౌద్ధ పర్యాటక అభివృద్ధి ద్వారా రాష్ట్రంలో పెరిగే ఉద్యోగ, ఉపాధి, వ్యాపార అవకాశాలు వివరిస్తూ నివేదిక తయారు చేసినట్లు వివరించారు. రాష్ట్రంలోని గుంటుపల్లి, ఘంటసాల, భట్టిప్రోలు, అమరావతి, గుమ్మడిదుర్రు, బావికొండ, తోటకొండ, నాగార్జునకొండ, బొజ్జనకొండ, శాలిహుండం బౌద్ధ క్షేత్రాలను అభివృద్ధి చేసి, వీటన్నిటినీ బౌద్ధ సర్క్యూటుగా అభివృద్ధి చేస్తే ఆర్థిక అభివృద్ధిలోనూ ఈ సర్క్యూట్ కీలకంగా నిలుస్తుందనే అంశాలు నివేదికలో పొందుపర్చినట్లు ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాచీన బౌద్ధ చరిత్రకు నిలయమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బౌద్ధం విలసిల్లిన చరిత్రకు జ్ఞాపకాలుగా నిలిచిన బౌద్ధ క్షేత్రాల ఖ్యాతి, ఔన్నత్యం భావితరాలకు తెలియచెప్పేందుకు అనుగుణంగా కేంద్రప్రభుత్వ ప్రోత్సా హం, సహకారం కీలకంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర బౌద్ధ సర్క్యూట్ ఏర్పాటు – అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పర్యాటక, ఆర్థిక శాఖల ప్రోత్సాహం కోరుతూ అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ.ఉమారాణి ప్రోత్సాహంతో చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ డీ.రాజ్యలక్ష్మి సమగ్ర నివేదిక తయారు చేయటం అభినందనీయం అన్నారు. ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కేంద్ర సహకారం, ప్రోత్సాహం సాధించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఏ.వీరకుమారి, ఐక్యూసీఎస్ కో–ఆర్డినేటర్ ఆర్.అంకారావు, లైబ్రేరియన్ కే.విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.



## రోడ్డు పనులకు ఎమ్మెల్యే వరద భూమి పూజ

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 10, (వుదయం ప్రతినిధి)** 3.75 కోట్ల రూపాయలతో పొట్టిపాడు రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎమ్ఎల్ఏ నంద్యాల వరదరాజులరెడ్డి. నియోజకవర్గ పరిధిలోని పొట్టిపాడు రోడ్డు పనులకు మంజూరైనా 3కోట్ల 75లక్షల రూపాయలతో పనులు ప్రారంభించుటకు భూమి పూజ చేసిన ఎమ్ఎల్ఏ నంద్యాల వరదరాజులరెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య,మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి ,కేసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ గురివిరెడ్డి , రాజుపాలెం మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి , యువనాయకుడు బచ్చల వీరప్రతాప్,టిడిపి జిల్లా జెనరల్ సెక్రెటరీ జబిబుల్లా,పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, బొల్లవరం వెంకటేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, యనమల రామసుబ్బారెడ్డి,టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి, ఘంటశాల వెంకటేశ్వర్లు, యనమల రామసుబ్బారెడ్డి, రమణ యాదవ్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆప్ కీ ఆవాజ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- జిల్లా అధ్యక్షులుగా సయ్యద్ షాజహాన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా షరీఫ్
- మైనార్టీ వర్గాలపై జరుగుచున్న దాడులను అరికట్టాలి
- ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మక్బుల్ భాషా పిలుపు



**కడప, ఫిబ్రవరి 10, (వుదయం ప్రతినిధి)** మైనార్టీల హక్కుల సాధన కోసం మైనార్టీల పైన జరుగుతున్న దాడులను అరికట్టటం కోసం ఆప్ కి ఆవాజ్ పనిచేస్తున్నదని నిరంతరం మైనార్టీ వర్గాల కోసం మైనార్టీలను చైతన్యం పరచటం కోసం ఎంతో కృషి చేస్తున్నదని మంగళవారం ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యాలయంలో కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మక్బూల్ భాష ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మక్బుల్ భాష మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం విచ్చలవిడిగా పెరిగిపోయిందని మైనార్టీల పైన మైనార్టీ వర్గాలపైన దళిత గిరిజనుల పైన కులం పేరుతోదాడులు చేస్తున్నారని అధికార పార్టీ ఇన్ని విధాలుగా దాడులు జరుగుతున్న కేంద్రం పైన ఒత్తిడి తీసుకురాలేక పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా అనేక వక్ఫ్ బోర్డు ఆస్తులు అధికార పార్టీకి సంబంధించిన నాయకులే కబ్జాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు కాపాడుటం కోసం పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పోరాటం చేయకపోతే మన పూర్వీకులు దానాధత్వం చేసిన ఆస్తులను పోగొట్టుకోవాల్సి వస్తుందని ఆస్తులను కాపాడుటం కోసం ప్రతి ఒక్కరూ ఆందోళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నారని ఆప్ కి ఆవాజ్ చేస్తున్నటువంటి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ కలిసి వచ్చేలా ప్రయత్నించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆప్ కి ఆవాజ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక.జిల్లా అధ్యక్షులుగా సయ్యద్ షాజహాన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా షరీఫ్,తోపాటు 17 మందిని ఎన్నుకోవడం జరిగింది.10 న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా.ఈనెల 16వ తేదీన వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాలని ఆప్ కి ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని ఆప్ కీ అవాజ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మక్బూల్ బాషా తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ అన్ని ప్రాంతాల ప్రజలను కలిసి 16వ తేదీ జరిగే ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో నూతన కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్న పత్రికలకు ప్రభుత్వం న్యాయం చేయాలి



**కడప, ఫిబ్రవరి 10 (వుదయం ప్రతినిధి)** రాష్ట్రం లోని చిన్న పత్రికల మనుగడ కోసం, అం దులో పనిచేస్తున్న పాత్రికేయులకు అక్రెడిటేషన్లు మంజూరు చేయాలని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్యోతి జార్జి, నాగెండ్ల వెంకట సుబ్బా రెడ్డి లు కోరారు. మంగళవారం కడపలో వారు మాట్లాడుతూ అందరికీ న్యాయం జరిగేలా కూటమి ప్రభు త్వం కొన్ని నిబంధనలు సడలించి అక్రెడిటే షన్లు మంజూరు చేయా లని జర్నలిస్టులు కోరారు. ప్రభు త్వ పథకాలను ప్రజల్లోకి తీసుకె ళుతూ ఎప్పటి కప్పుడు వార్తలు ప్రచురి స్తున్నప్పటికీ, నిబంధనల పేరిట ఆయా పత్రికలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు. చాలా కాలం నుండి జర్నలిస్టు లుగా పని చేస్తున్న వారికి కొన్ని సడలింపులు ఇచ్చి అక్రెడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు. ఆన్ లైన్ లో పేర్లు రిజిస్టర్ చేసు కున్న విలేకరుల విషయంలో జిల్లా సర్వోన్న తాధి కారి, అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్ రెండవ విడతలో తగు న్యాయం చేయాలని కోరారు.



## నారా లోకేష్ విజన్‌తో విద్యలో నాణ్యత

### కాలేజీ ఫీజు నిమిత్తం రూ. 30 వేలు ఆర్థిక సహాయం అందించిన గద్దె క్రాంతి

**విజయవాడ ఫిబ్రవరి 10 ఉదయం న్యూస్ బ్యూరో :–** పేద కుటుంబం సైతం ధనికులుగా, ఉన్నత స్థాయికి ఎదగాలంటే అందుకు ఉన్న ఏకైక మార్గం నాణ్యమైన విద్య మాత్రమేనని, విద్య ద్వారానే తరతరాల పేదరికాన్ని ఛేదించవచ్చు అని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్ నీలవేణి రోడ్‌లో నివసిస్తున్న రిక్షా కార్మికుడు పటాన్ షఫీ ఖాన్ కుమార్తెలు రుక్సాన, రెహానాల కాలేజీ ఫీజు నిమిత్తం ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆదేశాల మేరకు గద్దె క్రాంతి కుమార్ రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ నారా లోకేష్ నాయకత్వంలో విద్యలో నాణ్యత, స్కూల్‌ల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

దానిలో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, డిజిటల్ క్లాస్‌రూములు, నాణ్యమైన బోధన, ఉపాధ్యాయుల శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. చదువుతోనే ఉద్యోగాలు, గౌరవం, ఆర్థిక స్వావలంబన సాధిస్తారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ భావించి అనేక మంది పేద విద్యార్థులకు చదువుకోసం ఫీజులు కడుతున్నారన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందించినందుకు షఫీ ఖాన్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌కు, గద్దె క్రాంతి కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సింగంశెట్టి రమేష్, గాదిరెడ్డి అమ్ములు, చిన్నం ఈశ్వర రావు, నిమ్మల హైమ, సట్టు శ్రీను, అబ్దుల్ మసీమ్, గంధం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## తెరుచుకోని గ్రామ సచివాలయాలు

### అందుబాటులో లేని సిబ్బంది

**ఓజిలి, ఫిబ్రవరి 10, వుదయం ప్రతినిధి:** తిరుపతి జిల్లా ఓజిలి మండలం చిలమానుచేను గ్రామ సచివాలయంలో సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడినట్లు తెలిపారు. గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఇటు అధికారులు మరియు సిబ్బంది ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడినట్లు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ విషయమై మండల స్థాయి ఉన్నతాధికారులు స్పందించి సిబ్బందిని ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## నాల్గో రోజు దీక్షకు న్యాయవాదులు,ప్రజా సంఘాల నేతల సంఘీభావం

**కడప, ఫిబ్రవరి 10, (వుదయం ప్రతినిధి)** ఎర్రముక్కపల్లె కంది పాలెం ఇల్లు కూల్చివేత ఘటనా స్థలం వద్ద బాధిత కుటుంబ సభ్యులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాలుగో రోజుకి చేరుకున్నాయి. బాధిత కుటుంబాలకు సత్వరమే పూర్తి న్యాయం జరగాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబ సభ్యులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సంఘీభావంగా కాంగ్రెస్ పార్టీ డిసిసి సెక్రెటరీ పీసీ వెంకటస్వామి, జై హిందుస్థాన్ పార్టీ అధ్యక్షులు వంగల గోవర్ధన్ రెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, సీఎంపీ పార్టీ జీ రమణయ్య,న్యాయవాదులు కడప బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ నాగభూషణం, న్యాయవాదులు గుర్రప్ప నాయుడు, బాలసుబ్బయ్య, పెంచలయ్య, రామ సంజీవ కుమార్ లు, మహిళా సమాఖ్య నగర కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఆటో వర్కర్స్ యూనియన్ ఆవుల నారాయణ, భారవి ,భాస్కర్ లు మాట్లాడుతూ రిపబ్లిక్ డే నాడు అర్ధరాత్రి ఇల్లు కూల్చి 15 రోజులైనప్పటికీ ప్రభుత్వ స్పందన నామమాత్రంగా ఉండడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వంలో అనగారిన వర్గాలకు అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.సట్టి నితీష్ కుమార్, మాధవి, అనూష, సిపిఐ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మం, నరసమ్మలు నాలుగవ రోజు దీక్షలో కూర్చున్నారు. ఇంకా ఈ దీక్షలకు సంఘీభావంగా వివిధ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు ఆల్ఫ్రెడ్, జగదీష్, శివ ప్రసాద్ రెడ్డి, బాలకృష్ణ రావు, ఇందిరమ్మ, హిమబిందు, వరప్రసాద్, పుల్లయ్య తదితరులు మద్దతు ప్రకటించి ఈ అమాన ఘటనను తీవ్రంగా ఖండించారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు అందని ద్రాక్షగా వైద్య సేవలు




**ఓజిలి, ఫిబ్రవరి 10, వుదయం ప్రతినిధి:** తిరుపతి జిల్లా ఓజిలి మండలం ఆరిమేనిపాడు గ్రామీణ వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రజలకు వైద్య సేవలు అందరి ద్రాక్షాలా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. గ్రామీణ వైద్య ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది వివిధ రకాల సర్వేల పేరుతో ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించడం అంతంత మాత్రమే ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆరిమేనిపాడు గ్రామం మారుమూల ప్రాంతం కావడంతో అధికారుల పర్యవేక్షణ కొరబడుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇకనైనా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆరిమోనిపాడు గ్రామీణ వైద్యానికి కేంద్రంపై ప్రత్యేక దృష్టి సారించి వైద్య సేవల సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని ప్రజల కోరుతున్నారు.

# జాతీయం-అంతర్జాతీయం

## యుఎస్‌తో వాణిజ్య ఒప్పందం

**అమెరికా ఆహార ఉత్పత్తులకు ద్వారాలు తెరిచిన బంగ్లాదేశ్**



**వాషింగ్టన్, ఫిబ్రవరి 10 (ఉదయం):**

కీలకమైన పాడి, గొడ్డుమాంసం, కోళ్ల పరిశ్రమ వంటి రంగాలలోకి మరింత విస్తృతంగా అమెరికా ఉత్పత్తులు ప్రవేశించేందుకు అనుమతిని అంగీకరిస్తూ బంగ్లాదేశ్, యునైటెడ్ స్టేట్స్‌తో వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేసింది. ఇందుకు బదులుగా అమెరికా సుంకాలను 19 శాతానికి తగ్గించింది. అమెరికాబంగ్లాదేశ్ మధ్య సోమవారం వాణిజ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయి. దీని ప్రకారం ఆ దేశంపై సుంకాలు 20 శాతం నుంచి 19 శాతానికి తగ్గనున్నాయి. సోమవారం అమెరికా వాణిజ్య ప్రతినిధి జెమీసన్ గ్రీర్, బంగ్లా ప్రతినిధి షేక్ బషీరుద్దీన్ సంతకాలు చేశారు. ఈ విషయాన్ని వైట్ హౌజ్ ఓ ప్రకటనలో ధ్రువీకరించింది. ఈ ఒప్పందం ప్రకారం బంగ్లాదేశ్ టెక్స్‌టైల్స్, అప్పెరల్స్ సరకులపై మినహాయింపులు పొందేందుకు వాషింగ్టన్ ప్రయత్నిస్తుంది. అయితే అమెరికాలో తయారైన కాటన్ ఉపయోగించేందుకు బంగ్లాదేశ్ అంగీకరించినట్లు ఆ దేశ సలహాదారు మహమ్మద్ యూనస్ స్వయంగా సోషల్ మీడియాలో వెల్లడించారు. గతంలో బంగ్లాదేశ్‌పై ట్రంప్ 37శాతం టారిఫ్‌లు విధించగా.. ఆ తర్వాత దానిని 20 శాతానికి తీసుకొచ్చారు. ఈ ఒప్పందం తర్వాత మరొక శాతం తగ్గించి 19 శాతం వద్ద స్థిరీకరించారు. ఈ ఒప్పందంలో భాగంగా, బంగ్లాదేశ్ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన కార్మిక హక్కులను పరిరక్షించడానికి కట్టుబడి ఉంది. బలవంతపు శ్రమ ద్వారా ఉత్పత్తి చేసిన వస్తువుల దిగుమతులను నిషేధించడం, సభలు జరుపుకునేందుకు స్వేచ్ఛ, సామూహిక బేరసారాలకు హామీ ఇవ్వడానికి కార్మిక చట్టాలను సవరించడం, కార్మిక నిబంధనల అమలును బలోపేతం చేయడం ఇందులో ఉన్నాయి.

భారత్అమెరికా వాణిజ్యఒప్పందం 18 శాతం టారిఫ్‌ల వద్ద కుదరడంతో.. వస్త్ర పరిశ్రమ ఆధారిత ఆర్థికవ్యవస్థ అయిన బంగ్లాదేశ్‌లో కంగారు మొదలైంది. దీంతో దేశంలో ఎన్నికల వేళ భారత్ కంటే తక్కువ టారిఫ్‌లతో ఒప్పందం కుదుర్చుకొనేందుకు యత్నించింది. ఈ క్రమంలో అమెరికా పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తులు, రసాయనాలు, మెడికల్ పరికరాలు, ఆటోపార్టులు, ఇంధన ఉత్పత్తులకు బంగ్లాదేశ్ మార్కెట్‌ను తెరిచేందుకు అంగీకరించింది.

## జ్ఞాపకాల వివాదంపై స్పందించిన మాజీ సైన్యాధ్యక్షుడు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (ఉదయం) :**

తన ప్రచురించని జ్ఞాపకాలపై చెలరేగిన వివాదం క్రమంలో మాజీ సైన్యాధ్యక్షుడు జనరల్ (రిటైర్డ్) ఎంఎం నరావాణే మంగళవారం స్పందించారు. ప్రచురణకర్త పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా ఇచ్చిన స్పష్టీకరణను సమర్థించారు. సోమవారంనాడు, ప్రచురణకర్త ఒక పుస్తకాన్ని ప్రకటించడం లేదా ముందస్తు ఆర్డర్ తీసుకోవడం అధికారిక ప్రచురణ లేదా బహిరంగ విడుదలకు సమానం కాదని స్పష్టం చేశారు. ఒక పుస్తకం రిటైల్ గా కొనుగోలుకు అందుబాటులో ఉన్నప్పుడు మాత్రమే ప్రచురితమైనట్లు పరిగణించాలి" అని ప్రచురణకర్త అన్నారు, ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ ఏ రూపంలోనూ ప్రచురింతం కాలేదని అన్నారు.




**రాహుల్ వాదన**

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రచురణకర్త వైఖరిని ప్రశ్నించి, పుస్తకం స్థితిపై అస్థిరమైన ప్రకటనలు ఉన్నాయని ఆరోపించిన తర్వాత ఈ స్పష్టత వచ్చింది. నరావణే 2023 పోస్ట్‌ను ప్రస్తావిస్తూ, "హలో ఫ్రెండ్స్. నా పుస్తకం ఇప్పుడు అందుబాటులో ఉంది. లింక్‌ను అనుసరించండి. సంతోషంగా చదవండి. జై హింద్ష అంటూ ట్వీట్‌లో పేర్కొన్నట్లు గాంధీ పేర్కొన్నారు. పుస్తకం అందుబాటులోకి వచ్చిందని, నరావణే లేదా ప్రచురణకర్త దాని విడుదల గురించి "అబద్ధం" చెబుతున్నారని ఆరోపించారు.

**బిజెపి విమర్శలు**

కాగా, బిజెపి అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి కూడా మాజీ సైన్యాధ్యక్షుడు జనరల్ (రిటైర్డ్) ఎంఎం నరావణే జ్ఞాపకాల చుట్టూ ఉన్న వివాదంపై, రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు గుప్పించారు, గాంధీ వైఖరిలో వైరుధ్యం ఉందని ఆయన పేర్కొన్నారు. భండారి మాట్లాడుతూ, రాహుల్ గాంధీ "నేను మాజీ ఆర్మీ చీఫ్‌ను నమ్ముతాను" అని అంటుండగా, పుస్తకం ప్రచురించలేదని ప్రచురణకర్త చేసిన వివరణను నరావణే ఇప్పుడు పునరుద్ఘాటించడాన్ని పట్టి చూపారు.

గాంధీ ప్రవర్తనను ప్రశ్నిస్తూ, ఈ సమస్య వల్ల ఏర్పడిన వివాదంపై కాంగ్రెస్ నాయకుడు ఇప్పుడు దేశానికి క్షమాపణ చెబుతారా అని భండారి ప్రశ్నించారు. గాంధీ ఉదహరించిన సోషల్ మీడియా పోస్ట్‌లో ప్రీఆర్డర్ లింక్ మాత్రమే ఉందని, రెండు రోజుల్లోనే పుస్తకాన్ని ఉపసంహరించుకున్నారని పెంగ్విన్ వాదించింది. అప్పటి నుండి, ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ ఇకామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో లేదని ప్రచురణకర్త తెలిపారు. బిజెపి నాయకుడు షెహజాద్ పూనవాలా రాహుల్ గాంధీపై తీవ్ర దాడి చేసి, ఆయనను "జాతీయ ఇబ్బంది" అని అభివర్ణించి, ముందస్తు ఆర్డర్ లిస్టింగ్ కు, ప్రచురితమైన పుస్తకం మధ్య వ్యత్యాసాన్ని ఆయన అర్థం చేసుకోలేదని ఆరోపించిన తర్వాత ఈ సమస్య మరింత తీవ్రమైంది. కాపీరైట్ చట్టం, అధికారిక రహస్యాల చట్టం కింద ఉల్లంఘనలు జరిగే అవకాశం ఉందని, గాంధీ పుస్తకం కాపీని ఎలా పొందారని కూడా పూనవాలా ప్రశ్నించారు. గాంధీ దేశాన్ని తప్పుదారి పట్టించారని, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌పై తప్పుడు ఆరోపణలు చేశారని, పార్లమెంటు ప్రక్రియకు అంతరాయం కలిగించారని ఆయన ఆరోపించారు.

**పెంగ్విన్ ఇండియా వివరణ**

అంతకుముందు, పెంగ్విన్ ఇండియా ఎక్స్ పై అధికారిక ప్రకటన విడుదల చేసింది, ఈ జ్ఞాపకాల ప్రచురణ హక్కులు తమవేనని, అది ఇంకా విడుదల కాలేదని పేర్కొంది. ఈ పుస్తకం ప్రచురణలోకి రాలేదని మేం స్పష్టం చేయాలనుకుంటున్నాం. ఈ పుస్తకం కాపీలు, ప్రింట్ లేదా డిజిటల్ రూపంలో, పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా ద్వారా ప్రచురితంకాలేదు, పంపిణీ కాలేదు, విక్రయించలేదు లేదా ప్రజలకు అందుబాటులో ఉంచలేదు" అని ప్రచురణకర్త తెలిపారు.

ప్రస్తుతం చెలామణిలో ఉన్న ఏవైనా కాపీలు, అవి ప్రింట్, డిజిటల్, పిడిఎఫ్ లేదా మరేదైనా ఫార్మాట్‌లో ఉన్నా, కాపీరైట్ ఉల్లంఘన కిందకు వస్తాయని, వాటిని వెంటనే నిలిపివేయాలని ప్రచురణకర్త హెచ్చరించారు, పుస్తకం పంపిణీ జరిగితే, చట్టపరమైన పరిష్కారాలను అనుసరిస్తామని కూడా జోడించారు.

రాహుల్ గాంధీ లోక్‌సభలో ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ కాపీని ప్రదర్శించిన తర్వాత వివాదం చెలరేగింది, దీనిపై సీనియర్ బిజెపి నాయకులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు, ప్రతిపక్ష నాయకుడు పార్లమెంటులో ప్రచురించని పుస్తకం నుండి ఉటంకించకూడదని వాదించారు.

## ప్రతిపక్ష ఎంపీల ప్రవర్తనపై తీవ్ర ఆగ్రహం

**పార్లమెంటులో ఘర్షణ వీడియోను విడుదల చేసిన మంత్రి రిజిజు**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (ఉదయం) :**

ఫిబ్రవరి 4న లోక్‌సభలో జరిగిన ఘర్షణకు సంబంధించిన వీడియోను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు విడుదల చేశారు. కాంగ్రెస్, ప్రతిపక్ష ఎంపీల ప్రవర్తనను అత్యంత అవమానకరమైనదిగా అభివర్ణిస్తూ, పరిస్థితిని అదుపు చేయకపోతే, అది భౌతిక ఘర్షణకు దారితీసేదని ఆయన పేర్కొన్నారు. లోక్‌సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మాన చర్చకు సమాధానం ఇవ్వకపోవడానికి కారణముందంటూ స్పీకర్ ఓం బిర్లా వ్యాఖ్యానించిన అనంతరం ప్రతిపక్ష మహిళా సభ్యులు విమర్శనాస్త్రాలు సంధించిన విషయం తెలిసిందే. లోక్‌సభలో ప్రధాని సమాధానం ఇవ్వవలసి ఉన్న రోజున నాటి ఫుటేజ్ ను రిజిజు విడుదల చేశారు. కేంద్రమంత్రి రిజిజు ప్రకారం, అనేకమంది కాంగ్రెస్ ఎంపీలు ప్రధానమంత్రి కుర్చీ వైపుగా కదిలారు, ఈ చర్యను ప్రధాని ప్రవేశాన్ని అడ్డుకుని నేరుగా ఎదుర్కొనే ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు.



తమ ఎంపీల అత్యంత అవమానకరమైన ప్రవర్తనకు కాంగ్రెస్ పార్టీ గర్వపడుతోంది!! మనం అందరు బిజెపి ఎంపీలను, మహిళా ఎంపీలను ఆపి, కాంగ్రెస్ ఎంపీలను ఎదుర్కోవడానికి అనుమతించకపోతే, అది చాలా అగౌరవకరమైన సన్నివేశానికి దారితీసి ఉండేది. పార్లమెంటు గౌరవం, పవిత్రతను కాపాడటానికి మేం కట్టుబడి ఉన్నాం అని వీడియోతో పాటుగా తన వ్యాఖ్యలను కూడా పోస్టు చేశారు. గౌరవనీయ ఎంపీల నుంచి ఇటువంటి ప్రవర్తనను ఎవరు సమర్థించగలరు? మా నాయకత్వం నుండి వచ్చిన దిశానిర్దేశం చాలా స్పష్టంగా ఉంది. మనం సభ గౌరవాన్ని కాపాడుకోవాలి, ఏ బిజెపి ఎంపీ కూడా మొరటుగా ప్రతిపక్ష ఎంపీలతో భౌతిక ఘర్షణకు దిగకూడదనే నియమం ఉందని ఆయన ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు.

మంత్రి షేర్ చేసిన వీడియోలో లోక్‌సభలో ప్రధానమంత్రికి నిర్దేశించిన సీటు చుట్టూ మహిళా ఎంపీలు నిలబడి ఉన్నట్లు కనిపిస్తోంది. వారు బ్యానర్లు, పోస్టర్లు పట్టుకుని పదే పదే అభ్యర్థించినా కదలడానికి నిరాకరిస్తున్నారు. అశ్విని వైష్ణవ్, గిరిరాజ్ సింగ్ సహా ఇద్దరు, ముగ్గురు మంత్రులు ఎంపీలను తమ సీట్లకు తిరిగి వెళ్లమని ఒప్పించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఫుటేజీలో కనిపించింది. వారు ఎంపీలతో దగ్గరగా వెళ్లి మాట్లాడటం, సంయమనం పాటించమని కోరడం కనిపిస్తోంది. దీనిని రిజిజు అమర్యాదకర ప్రవర్తనగా అభివర్ణించారు. అయితే, మహిళా ఎంపీలు అక్కడి నుంచి కదలడానికి ఇష్టపడలేదు. రిజిజు ప్రకారం, ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఈ ఘర్షణ మునుపెన్నడూ లేని, అమర్యాదకరమైన ప్రతిష్టంభనను సూచిస్తోంది. పరిస్థితిని యుక్తితో నిర్వహించకపోయి ఉంటే, ప్రతిపక్షాల చర్యలు సభను యుద్ధభూమిగా మార్చేవని ఆయన అన్నారు. ఈ పరిణామాల కారణంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకున్నారు. గురువారం, బిర్లా మాట్లాడుతూ, ఏదైనా అమర్యాదాకరమైన సంఘటన జరగకుండా నిరోధించేందుకు ప్రధానమంత్రిని సభకు రావద్దని కోరినట్లు చెప్పారు. కొంతమంది కాంగ్రెస్ ఎంపీలు ప్రధానమంత్రి సీటు వద్దకు వెళ్లి ముందెన్నడూ లేని విధమైన చర్యకు పాల్పడే అవకాశం ఉందని తనకు సమాచారం అందిందని ఆయన పేర్కొన్నారు.

ఫిబ్రవరి 4వ తేదీన ఈ పరిణామాల కారణంగా, ప్రధానమంత్రి సమాధానం ఇవ్వకుండానే ధన్యవాద తీర్మానాన్ని సభలో ఆమోదించారు.

## ఫ్యాక్ట్ షీట్ విడుదల చేసిన అమెరికా

**భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (ఉదయం):**

పరస్పరం ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందంపై చేసుకున్న తాత్కాలిక ఒప్పందం కోసం అమెరికా సోమవారం చట్రాన్ని ప్రకటించింది. అమెరికా పారిశ్రామిక వస్తువులు, కొన్ని పప్పుధాన్యాలుతో సహా విస్తృత శ్రేణి ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై భారతదేశం సుంకాలను తొలగిస్తుందని లేదా తగ్గిస్తుందని పేర్కొంటూ వైట్ హౌస్ ఒక ఫ్యాక్ట్ షీట్‌ను విడుదల చేసింది.



భారత్అమెరికా తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్‌లో నిర్దిష్ట పప్పుధాన్యాలుపై సుంకాల కోతలను కొత్తగా ప్రస్తావించారు. ఈ వివరాలు ఫిబ్రవరి 6న జరిగిన ఉమ్మడి ప్రకటనలో లేవు. భారత్ అమెరికా పారిశ్రామిక వస్తువులు, అనేక వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తగ్గిస్తుంది లేదా తొలగిస్తుంది. ఈ ఒప్పందం సుంకాల ఉద్రిక్తతలను తగ్గించి, భారత్ విస్తారమైన మార్కెట్‌ను అమెరికన్ ఎగుమతులకు తెరవడం లక్ష్యంగా చేసుకున్నది.

**నిర్దిష్ట పప్పుధాన్యాల ప్రస్తావన ఎందుకు ముఖ్యమైంది?**

ఫిబ్రవరి 6న ప్రకటించిన ఉమ్మడి ప్రకటనలో నిర్దిష్ట పప్పుధాన్యాల ప్రస్తావన చేర్చలేదు కనుక వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్‌లో ఇది ముఖ్యమైంది. భారతదేశం అన్ని అమెరికా పారిశ్రామిక వస్తువులు, విస్తృత శ్రేణి యుఎస్ ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తొలగిస్తుంది లేదా తగ్గిస్తుంది, వీటిలో ఎండిన డిస్టిలర్ల ధాన్యాలు (డిడిజిలు), ఎర్ర జొన్న, చెట్టు గింజలు, తాజా, ప్రాసెస్ చేసిన పండ్లు, కొన్ని పప్పుధాన్యాలు, సోయాబీన్ నూనె, వైన్, స్పిరిట్స్ సహా అదనపు ఉత్పత్తులు ఉన్నాయి అని ఫ్యాక్ట్ షీట్ పేర్కొంది. యునైటెడ్ స్టేట్స్, భారతదేశం చారిత్రక వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించాయనే శీర్షికతో వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్ ను విడుదల చేసింది. ఈ వాణిజ్య ఒప్పందం 1.4 బిలియన్లకు పైగా జనాభా కలిగిన భారతదేశ మార్కెట్‌ను అమెరికన్ వస్తువులకు తెరుస్తుందని అమెరికా తెలిపింది. భారతదేశం అన్ని యుఎస్ పారిశ్రామిక వస్తువులు, విస్తృత శ్రేణి యుఎస్ ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తొలగిస్తుంది లేదా తగ్గిస్తుంది, వీటిలో ఎండిన డిస్టిలర్ల ధాన్యాలు (డిడిజిలు), పశుగ్రాసం కోసం ఎర్ర జొన్న, చెట్ల గింజలు, తాజా ప్రాసెస్ చేసిన పండ్లు, సోయాబీన్ నూనె, వైన్, స్పిరిట్స్, అదనపు ఉత్పత్తులు ఉన్నాయి అని ఫిబ్రవరి 6న విడుదల చేసిన మునుపటి ఉమ్మడి ప్రకటనలో పేర్కొంది.

**భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం**

సుంకాల సంబంధిత ఉద్రిక్తతల నడుమ నెలల తరబడి చర్చల తర్వాత ఫిబ్రవరి 2న భారత్అమెరికా తాత్కాలిక వాణిజ్య ఒప్పందం ప్రకటించారు. ఇది భారతీయ వస్తువులపై పరస్పర అమెరికా సుంకాలను 18 శాతానికి తగ్గించడానికి వీలు కల్పిస్తుంది. సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ) వైపు చర్చలు కొనసాగిస్తూనే, ఆ చట్రాన్ని అమలు చేయడానికి త్వరగా ముందుకు సాగుతామని రెండు దేశాలు ఒక ఉమ్మడి ప్రకటనలో తెలిపాయి.

## మణిపుర్‌లో మళ్లీ చెలరేగిన హింస

**ఇంఫాల్:** మణిపుర్‌లోని ఉఖ్రుల్ జిల్లాలో మంగళవారం ఉదయం మళ్లీ హింసాకాండ చెలరేగింది. గత శనివారం రాత్రి టాంగ్‌ఖుల్ నాగ కమ్యూనిటీకి చెందిన ఒక వ్యక్తిపై కొందరు దాడి చేశారనే ఆరోపణలతో మొదలైన వివాదం క్రమంగా పెద్దఎత్తున హింసకు దారి తీసింది. వందలాది మంది టాంగ్‌ఖుల్ గ్రామస్థులు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు ఇళ్లు వదిలి కాంగ్పోక్పి, ఉఖ్రుల్ జిల్లాలోని సురక్షిత ప్రాంతాలకు.. రెండ్రోజులుగా తరలిపోతున్నారు. ఈ క్రమంలో ఉఖ్రుల్ జిల్లాలో తాజాగా హింస చెలరేగింది. నాగాలు వదలివెళ్లిన ఇళ్లకు కొందరు నిప్పు పెట్టారని, కాల్పులు చోటుచేసుకున్నాయని పోలీసులు తెలిపారు. ఉఖ్రుల్, కాంజోంగ్ జిల్లాల్లో కుకీల కదలికలపై రెండు నాగా సంస్థలు ఆంక్షలు విధించిన నేపథ్యంలో లిటాన్ సారేఖాంగ్‌లో కాల్పులు, ఇళ్లకు నిప్పు పెట్టడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. కొందరు సాయుధులు.. నాగాలు విడిచివెళ్లిన ఇళ్లకు నిప్పుపెట్టి, కాల్పులు జరిపారని, పరిస్థితి ఉద్రిక్తంగానే ఉందని ఓ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు అదనపు సాయుధ బలగాలను ఆ ప్రాంతంలో మోహరించినట్టు చెప్పారు. కాగా, ముందు జాగ్రత్త చర్యగా ఉఖ్రుల్ జిల్లా రెవెన్యూ పరిధిలో బ్రాడ్‌బ్యాండ్, వీపీఎన్, వీసాట్ సహా ఇంటర్నెట్ సర్వీసులను 5 రోజుల పాటు మణిపుర్ ప్రభుత్వం నిలిపివేసింది. సాయుధుల హింసాకాండలో ఇప్పటివరకూ మొత్తం 21 ఇళ్లు దగ్ధమైనట్టు మంత్రి గోవిందాస్ కొంతౌజం తెలిపారు. పరిస్థితి ఉద్రిక్తంగానే ఉందని, శాంతియుత పరిస్థితులు నెలకొల్పేందుకు అదనపు బలగాలను పంపామన్నారు.






## రఫేల్ ఒప్పందంపై త్వరలో సంతకాలు

- ఫ్రెంచి అధ్యక్షుడు మక్రాన్ పర్యటనకు ముందే రక్షణ శాఖ ఆమోద ముద్ర
- రూ.3.25 లక్షల కోట్ల విలువైన 114 ఫైటర్ జెట్లు కొనుగోలు
- సాంకేతికత బదిలీతో మేకిన్ ఇండియాకు ప్రోత్సాహం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (ఉదయం):**

భారత వైమానిక దళం కోసం మల్టీ రోల్ ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ (ఎంఆర్ఎఫ్ఎ) కార్యక్రమం కింద 114 ఫ్రెంచ్ నిర్మిత్ రఫేల్ ఫైటర్ జెట్‌లను కొనుగోలు చేయడానికి రూ. 3.25 లక్షల కోట్ల ప్రతిపాదనకు రక్షణ మంత్రిత్వ శాఖ ఈ వారంలో ఆమోదం తెలిపే అవకాశం ఉందని, రక్షణ వర్గాలు ఒక జాతీయ ఛానెల్‌కు వెల్లడించాయి. ఫ్రెంచి అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మక్రాన్ న్యూఢిల్లీ పర్యటనకు కొద్ది రోజుల ముందు ఈ ఆమోదం లభించనుంది. ఆమోదం పొందితే, ఈ ఒప్పందం భారతదేశంలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద ఆయుధ సేకరణ డీల్ కానుంది.

**సాంకేతికత బదిలీతో మేక్ ఇన్ ఇండియా కు ప్రోత్సాహం**

ప్రతిపాదిత ఒప్పందంలో 114 ఫైటర్ జెట్‌లలో దాదాపు 100 విమానాలను భారతదేశంలో తయారు చేయడానికి నిబంధనలు ఉన్నాయి. ఇందులో అధునాతన ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ టెక్నాలజీ బదిలీ, రక్షణ రంగంలో ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా' చొరవను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన వ్యూహాత్మక పారిశ్రామిక భాగస్వామ్యం ఉంటుంది. ఈ ఒప్పందం వైమానిక ఆధిపత్యం, ఖచ్చితమైన దాడి మిషన్‌ల కోసం రూపొందించిన జంటఇంజిన్, బహుళ పాత్ర పోరాట విమానం అయిన రఫేల్ అతిపెద్ద ఫ్రెంచ్ యేతర ఆపరేటర్లలో ఒకటిగా భారత్ స్థానాన్ని బలోపేతం చేస్తుంది.

**భారతదేశ ప్రస్తుత రఫేల్ ఫ్లీట్**

భారత వైమానిక దళం ప్రస్తుతం 36 రఫేల్ ఫైటర్ జెట్‌లను నిర్వహిస్తోంది. తుది 'సి' వేరియంట్ బట్వాడా డిసెంబర్ 2024లో పూర్తయింది. ఈ విమానాలను అంబాలాలోని నంబర్ 17 స్క్వాడ్రన్, గోల్డెన్ ఆరోస్, పశ్చిమ బెంగాల్‌లోని హసిమారాలోని నంబర్ 101 స్క్వాడ్రన్, ఫాల్కన్స్‌తో మోహరించారు. భారతదేశం రూ. 63,000 కోట్ల విలువైన ప్రత్యేక ఒప్పందంలో 26 నావల్ రాఫెల్ 'ఎం' వేరియంట్‌ల కోసం ఆర్డర్ చేసింది. ఇందులో నాలుగు ట్విన్‌సీట్ ట్రైనర్ విమానాలు, నిర్వహణ, మరమ్మత్తు, ఓవర్‌హాల్ (MRO) అమరిక కింద నిర్వహణ, లాజిస్టిక్స్ మద్దతు, సిబ్బంది శిక్షణ ఉన్నాయి. 2030 నాటికి వీటి బట్వాడాలు జరుగుతాయని గత సంవత్సరం ఏప్రిల్‌లో ఒక జాతీయ ఛానెల్ వివరించింది. విమాన వాహక నౌకలు ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్య నుండి రాఫెల్ 'ఎం' జెట్‌లు పనిచేస్తాయి.

**రఫేల్ పోరాట అనుభవం**

భారత సేవలో ఉన్న రఫేల్ యుద్ధ విమానాలు ఇప్పటికే కార్యాచరణ విస్తరణను చూశాయి. గత సంవత్సరం మేలో పహల్గామ్ ఉగ్రవాద దాడికి భారతదేశ సైనిక ప్రతిస్పందన అయిన ఆపరేషన్ సిందూర్ సమయంలో, లడఖ్‌లోని కార్యకలాపాలలో వీటిని ఉపయోగించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మోహరించిన విమానాలు స్కాల్ప్ ఎయిర్‌లాంచ్డ్ క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించాయని భావిస్తున్నారు. ఇవి 250 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న భారీ లక్ష్యాలను అధిక ఖచ్చితత్వంతో ఛేదించగలవు. ఇరాక్ , లిబియాతో సహా అనేక అంతర్జాతీయ సంఘర్షణలలో కూడా రఫేల్ మోహరించారు.

**ఉత్పత్తి బదిలీ, స్థానిక తయారీ ప్రణాళికలు**

గత సంవత్సరం జూన్‌లో, భారత్, ఫ్రాన్స్ దస్సాల్ట్ ఏవియేషన్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ మధ్య నాలుగు ప్రధాన ఉత్పత్తి బదిలీ ఒప్పందాలను ప్రకటించాయి. ఈ ఏర్పాట్లు భారత సాయుధ దళాలకు రఫేల్ విమానాల డెలివరీని వేగవంతం చేస్తాయని భావిస్తున్నారు. ఒప్పందం ప్రకారం, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ హైదరాబాద్‌లో అత్యాధునిక తయారీ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తుంది, ఇది రఫేల్ కీలక నిర్మాణ విభాగాలను ఉత్పత్తి చేస్తుంది, వీటిలో వెనుక ఫ్యూజ్‌లేజ్ పార్శ్వ షెల్‌లు, పూర్తి వెనుక విభాగం, సెంట్రల్ ఫ్యూజ్‌లేజ్, ముందు విభాగం ఉన్నాయి. మొదటి ఫ్యూజ్‌లేజ్ భాగాలు 2028లో ఉత్పత్తి లైన్ నుండి బయటకు రావడానికి షెడ్యూల్ చేశారు, నెలకు రెండు పూర్తి ఫ్యూజ్‌లేజ్‌ల లక్ష్యంతో. బోర్డియక్స్ సమీపంలోని మెరిగ్నాక్‌లోని దస్సాల్ట్ సౌకర్యంలో విమానం తుది అసెంబ్లీ కొనసాగుతుంది.

**నావికాదళ భవిష్యత్తు యుద్ధ విమాన ప్రణాళికలు**

రఫేల్ ప్రవేశంతో పాటు, భారత నావికాదళం డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ) అభివృద్ధి చేస్తున్న స్వదేశీ ఐదవ తరం యుద్ధ విమానాలను కూడా ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ ట్విన్ఇంజన్, డెక్ఆధారిత యుద్ధ విమానాలు భారత వైమానిక దళం కోసం అనుసరిస్తున్న అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎఎంసిఎ) కార్యక్రమానికి ఇవి నావికాదళ సమాంతరంగా పనిచేస్తాయి.

## కాంగ్రెస్ నేతలపై అస్సాం సీఎం ఫైర్



**రూ.500 కోట్ల పరువునష్టం దావా**

**ఉదయం, డెస్క్:** అస్సాం అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, ఆయన కుటుంబ సభ్యులు దాదాపు 1200 బిఘాల (భూమిని కొలిచే పరిమాణం) భూమిని ఆక్రమించారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సీఎం.. తన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నేతలపై రూ.500 కోట్లకు పరువు నష్టం దావా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు సీఎం హిమంత బిశ్వ శర్మ మీడియాతో మాట్లాడుతూ..' కాంగ్రెస్ నేతలు నాపై తప్పుడు, దురుద్దేశపూర్వకంగా పరువుకు నష్టం కలిగించే ఆరోపణలు చేశారు. జితేంద్ర సింగ్, భూపేంద్ర సింగ్ బఘేల్, గౌరవ్ గొగొయ్‌ల నుంచి రూ.500 కోట్ల నష్ట పరిహారం కోరుతూ దావా వేశాను' అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. అంతకముందు సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నేత గొగొయ్ మాట్లాడుతూ.. ఓ వర్గంపై ముఖ్యమంత్రి విద్వేష వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.



ప్రియమైన మహారాష్ట్ర కాంగ్రెస్ కు చెందిన గౌరవనీయులైన దేశభక్తులారా, మీ పూర్వీకులు చేసిన విషాదకరమైన విభజనకు ఎవరైనా మిమ్మల్ని నిందిస్తే అది మీకు న్యాయం కాదు, ఎందుకంటే వారి పనులకు మీరు బాధ్యత వహించలేరు. ఏదేమైనా, ఈ రోజు మీరు పాకిస్తాన్‌ను చట్టబద్ధమైన దేశంగా అంగీకరిస్తున్నారు. ఇది ఒకప్పుడు భారతదేశం...ఇప్పుడు పాకిస్తాన్ . కాబట్టి మతమార్పిడి చట్టబద్ధంగా, విధానం ప్రకారం జరిగిన తర్వాత, మీరు దానిని అంగీకరించి ముందుకు సాగుతారు... ఏదైనా సందేహం ఉందా?.. అదేవిధంగా, దయచేసి ముందుకు సాగండి. నేను రాజకీయ నాయకుడిని కాదు, పాటల ద్వారా ప్రేమను పంచే సంగీతకారుడిని. అందువల్ల నాకు ప్రేమను ఇచ్చే ప్రతి ఒక్కరినీ ప్రేమిస్తాను – నేను కూడా మీ అందరినీ ప్రేమిస్తున్నాను... తదుపరిసారి ప్రేమను ప్రయత్నించండి... అంతే!

- ప్రముఖ గాయకుడు అద్నాన్ సమీ

## వే'మన'పద్యం

గాజుకుప్పెలోన కదలక దీపంబ
దెట్టులుండు జ్ఞాన మట్టులుండు
దెలిసినట్టి వారి దేహంబులందున
విశ్వదాభిరామ! వినురవేమ



## సంపాదకీయం

# ఈ ఇతివృత్తం బీజేపీకి మేలు చేస్తుందా?

అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ దూకుడుతో బీజేపీకి ఎంత మేలు జరుగుతోందో, అంత కీడు కూడా జరిగే అవకాశమున్నట్టు స్పష్టంగా కనిపిస్తోంది. తన రెచ్చగొట్టే వ్యాఖ్యలతో నిత్యం వార్తల్లో ఉండే శర్మ, ఈసారి ప్రజాగ్రహానికి తలొగ్గక తప్పలేదు. అస్సాం బీజేపీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ పోస్ట్ చేసిన పాయింట్ బ్లాంక్ షాట్ వీడియోను చివరకు తొలగించవలసి వచ్చింది. తర్వాతి పరిణామాల గురించి ఆలోచించకుండా రూపొందించి, పోస్ట్ చేసిన ఈ వీడియో ఒక విషయాన్ని స్పష్టం చేసింది. రాజకీయ సందేశాలు ఆ రాష్ట్రంలో ప్రమాదకరమైన రేఖను దాటిపోతున్నాయని. గత ఏడాది సెప్టెంబర్‌లో అస్సాం బీజేపీ సోషల్ మీడియా హ్యాండిల్ బీజేపీ లేకుండా అస్సాం అన్న శీర్షికతో ఏఐ ఆధారిత వీడియోను విడుదల చేసింది. దానిలోని విషయాంశం మతతత్వంతో, తప్పుదోవ పట్టించేదిగా ఉండటంతో తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. అది ఎట్టకేలకు సుప్రీం కోర్టు దృష్టిని ఆకర్షించడం, కాసిని అక్షింతలు పడటంతో ఇప్పటిలాగే దానిని తొలగించవలసి వచ్చింది.

గత ఏడాది జరిగిన ఘటన వారికి ఒక హెచ్చరికగా ఉండి ఉండవలసింది. కానీ అలా జరగలేదు. అది ఒకే అంశం పదే పదే పునరావృత్తం కావడాన్ని, ఒక నమూనాను సూచిస్తోంది. దీనిని ఒక ప్రమాదకరమైన పరిణామంగా కాక ఒక చట్టబద్ధమైన రాజకీయ పరికరంగా భావించడం వల్లనే సమస్య వస్తోంది. తన రాజకీయ ప్రత్యర్థి, కాంగ్రెస్ నాయకుడు గౌరవ్ గొగోయ్‌పై చేస్తున్న రాజకీయ ఆరోపణలు, ముఖ్యంగా నమ్మకద్రోహం లేదా "విదేశీ సంబంధాల" వంటి తీవ్రమైన ఆరోపణలను, ముడి దృశ్యాలు లేదా ప్రతీకవాదానికి తగ్గించలేం. అలాగే, పూర్తిగా వ్యూహాత్మక దృక్కోణం నుంచి కూడా ఈ వీడియో రాజకీయ సందేశాన్ని సరిగ్గా తెలియచేయలేదు. అక్రమ వలసలను లక్ష్యంగా చేసుకోవడానికి దీనిని ఉద్దేశించారా? లేదా రాజకీయ ప్రత్యర్థిని లక్ష్యంగా చేసుకున్నారా? కాదంటే, ఇది విస్తృత సైద్ధాంతిక ప్రకటనా? ఈ వీడియో ఇవన్నీ ఒకేసారి చేయడానికి ప్రయత్నించినట్టు కనిపిస్తోంది. చివరికి దానిలో ఏదీ పొందికగా చేయకపోవడంతో ఎదురుదెబ్బ తగిలింది.

ఆ వీడియో తన వ్యక్తిగత అకౌంట్ నుంచి రాలేదని సూచిస్తూ, ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తప్పించుకునే ప్రయత్నం చేశారు. కానీ, ఈ వీడియో అధికారిక పార్టీ వేదిక నుంచి వచ్చిందే తప్ప ఏదో ట్రోల్ ఎకౌంట్ నుంచి పోస్ట్ కాలేదన్న వాస్తవాన్ని విస్మరించలేరు. త్వరలో ఎన్నికలు జరుగనున్న రాష్ట్రంలో ఇటువంటి చర్యల వల్ల బీజేపీకి ఒరిగేది ఏమీ ఉండకపోవచ్చు. ఎందుకంటే, నేటి యువత రాజకీయ చైతన్యంతో ఉంటున్నారు. ముఖ్యంగా, డిజిటల్ అక్షరాస్యత కారణంగా ఎటువంటి ప్రచారాన్నైనా నమ్మేందుకు సిద్ధంగా లేరు. ఎందుకంటే, ఇతరత్రంగా బీజేపీ పాలనను, జాతీయవాదాన్ని, అభివృద్ధినీ సమర్థించినా, ఇంత బహిర్గతంగా మతతత్వవాదాన్ని సూచిస్తున్న వీడియోలతో ఇబ్బంది పడతారు.

ఇటువంటి పోకడల వల్ల దీర్ఘకాలిక ప్రమాదం కూడా ఉంది. పాలక పార్టీలు తీవ్రమైన ఇతివృత్తాలను, వీడియోలను సాధారణీకరించినప్పుడు, అవి ఆమోదయోగ్యమైన రాజకీయ సంభాషణకు పరిమితిని కుదిస్తాయి. నేడు అది ప్రతిపక్ష నాయకుడు, మైనారిటీ సమాజం కావచ్చు; రేపు అది తమకు నచ్చని ఎవరైనా కావచ్చు. ప్రజాస్వామ్యాలు రాత్రికి రాత్రే క్షీణించవు, అవి క్రమంగా క్షీణిస్తాయి. కేవలం రాజకీయాలు అన్న పేరుతో పదే పదే ఒకే తరహా పనిని చేస్తుంటే, ప్రజాస్వామిక విలువలు వెలిసిపోతాయి. అస్సాం బీజేపీ వీడియోవల్ల వాళ్లకు ఏమీ ఒరగకపోగా, ప్రత్యర్థులకు మంచి ఆయుధం పిలిచి ఇచ్చినట్టు అయింది. యువతలో తన విశ్వసనీయతను నిలుపుకోవాలని బీజేపీ నిజంగా అనుకుంటే, ఇటువంటి ఘటనలను ఈ స్వయంగా చేసుకున్న గాయంగా గుర్తించి, పునరావృత్తం కాకుండా చూసుకోవాలి. ఎందుకంటే, రాజకీయ అధికారం పాటే జాగ్రత్తగా, వాస్తవాలతో, మానవీయంగా సంభాషించే బాధ్యతను కూడా వెంట తెచ్చుకుంటుంది. ఈ విషయాన్ని అస్సాం బీజేపీ ఎంత త్వరగా గుర్తిస్తే, అంత తొందరగా తన తప్పును సరిదిద్దుకోగలదు, విశ్వసనీయతను పొందగలదు.

### రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాటలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad – 500020

## మున్సిపల్ సమరం

మున్సిపల్ ఎన్నికలు స్థానిక ప్రజాస్వామ్యానికి అద్దం పట్టే కీలక ప్రక్రియ. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీలు ఎంత ముఖ్యమో, పట్టణ జీవన విధానాన్ని తీర్చిదిద్దడంలో మున్సిపాలిటీలు అంతకన్నా కీలక పాత్ర పోషిస్తాయి. నీటి సరఫరా నుంచి మురుగు పారుదల వరకు, రోడ్ల నుంచి వీధి దీపాల వరకు, పట్టణ ప్రణాళిక నుంచి ప్రజా ఆరోగ్యం వరకు—ప్రతి అంశం మున్సిపల్ పాలనతో ముడిపడి ఉంటుంది. అందుకే మున్సిపల్ ఎన్నికలు కేవలం స్థానిక ప్రతినిధుల ఎంపిక మాత్రమే కాదు; రాష్ట్ర స్థాయి రాజకీయ సమీకరణాలకు, ప్రజాభిప్రాయ ధోరణులకు సూచికలుగా కూడా పరిగణించ బడతాయి. ఈ నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీల అవకాశాలు, ఫలితాల సాధ్యాసాధ్యాలు, వాటిపై ప్రభావం చూపే కారకాలు విశ్లేషణకు వస్తాయి. పూర్వాపరాలను పరిశీలిస్తే, మున్సిపల్ ఎన్నికలు సాధారణంగా రాష్ట్ర రాజకీయ వాతావరణాన్ని ప్రతిబింబించే స్వభావం కలిగి ఉంటాయి. గత రెండు దశాబ్దాల ఎన్నికల ధోరణులను పరిశీలించినప్పుడు ఒక స్పష్టమైన లక్షణం కనిపిస్తుంది: అధికారంలో ఉన్న పార్టీకి పట్టణాల్లో మిశ్రమ ఫలితాలు రావడం. కొన్ని సందర్భాల్లో అధికార పార్టీ తన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఆధారంగా పట్టణ ఓటర్లను ఆకర్షిస్తే, మరికొన్ని సందర్భాల్లో స్థానిక సమస్యలు, అభివృద్ధి లోపాలు ప్రతిపక్షానికి అవకాశాన్ని కల్పిస్తాయి. సాధారణంగా పట్టణ ఓటర్లు అభివృద్ధి, పారదర్శకత, సేవల నాణ్యత వంటి అంశాలపై





ఎక్కువ దృష్టి పెడతారని ఎన్నికల విశ్లేషకులు చెబుతుంటారు. గణాంక పరంగా చూస్తే, మున్సిపల్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం సాధారణంగా 55 నుంచి 75 శాతం మధ్య ఊగిస లాడుతుంది. పెద్ద నగరాల్లో ఓటింగ్ కొంత తక్కువగా ఉండగా, చిన్న పట్టణాల్లో ఎక్కువగా నమోదవుతుంది. ఇది పట్టణ ప్రజల రాజకీయ చైతన్యం, స్థానిక సమస్యల తీవ్రత, పార్టీ స్థాయి నిర్వహణ వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. గత ఎన్నికల్లో అనేక పట్టణాల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఫలితాలు మారిన ఉదాహరణలు ఉన్నాయి. ఇది మున్సిపల్ ఎన్నికల్లో బూత్ స్థాయి నిర్వహణ, అభ్యర్థుల వ్యక్తిగత ప్రభావం ఎంత కీలకమో చూపిస్తుంది. ప్రధాన పార్టీల అవకాశాలను విశ్లేషించినప్పుడు మొదట అధికార పార్టీ స్థితిని పరిశీలించాలి. అధికార పార్టీకి పరిపాలనా అనుభవం, వనరుల సమీకరణ, సంక్షేమ పథకాల ప్రచారం వంటి ప్రయోజనాలు ఉంటాయి. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారి నిర్మాణం, డ్రైనేజీ, స్మార్ట్ సిటీ తరహా ప్రాజెక్టులు అమలు చేసినట్లయితే అవి ఎన్నికలలో ప్రచార ఆయుధాలుగా మారుతాయి. అయితే అదే సమయంలో పట్టణాల్లో ఎదురయ్యే ట్రాఫిక్ సమస్యలు, మురుగు పారుదల లోపాలు, ఆస్తి పన్నుల పెంపు, నీటి సరఫరా లోపాలు వంటి అంశాలు ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. అందువల్ల అధికార పార్టీ అవకాశాలు అభివృద్ధి–అసంతృప్తి మధ్య సమతుల్యతపై ఆధారపడి ఉంటాయి. ప్రధాన ప్రతిపక్ష పార్టీకి మున్సిపల్ ఎన్నికలు ఒక అవకాశ వేదిక. పట్టణ సమస్యలను ఎత్తి చూపడం, స్థానిక అసంతృప్తిని సమీకరించడం, ప్రత్యామ్నాయ పరిపాలనా దృష్టికోణాన్ని ప్రజల ముందుంచడం ద్వారా ప్రతిపక్షం తన బలాన్ని చాటుకోవచ్చు. ముఖ్యంగా యువ ఓటర్లు, మధ్యతరగతి వర్గాలు, చిన్న వ్యాపారులు వంటి వర్గాల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుంటే ప్రతిపక్షానికి ఊతం లభిస్తుంది. గత ఎన్నికల అనుభవం చెబుతున్నది ఏమిటంటే—పట్టణాల్లో ప్రతిపక్షం సాధారణంగా వార్డు స్థాయిలో బలమైన అభ్యర్థులను నిలబెట్టగలిగితే ఫలితాల్లో గణనీయమైన మెరుగుదల సాధ్యమవుతుంది. మూడో శక్తులు, ప్రాంతీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు కూడా మున్సిపల్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తారు. అనేక పట్టణాల్లో వ్యక్తిగత ప్రభావం, స్థానిక సామాజిక సమీకరణాలు, వృత్తి సంఘాల మద్దతు వంటి అంశాల ఆధారంగా స్వతంత్రులు విజయం సాధించిన సందర్భాలు ఉన్నాయి.

సంగనబట్ల
9440595494

# కాషాయదళానికి వాత పెట్టిన విజయన్

ధాన్య ఉత్పత్తి పెరిగితే దేశానికి భారంగా మారుతుందా ? నేరుగా రైతులకే ఎగుమతి అవకాశాలు కల్పిస్తామంటూ కబుర్లు చెప్పిన నరేంద్రమోడీ సర్కార్ అదే చెబుతోంది, రాష్ట్రాలకు లేఖలు రాస్తోంది. అవర్ వరల్డ్ డాటా ప్రకారం మన పక్కనే ఉన్న చైనాలో 2022లో రోజుకు ప్రతి వ్యక్తికి సగటున 3,454 కాలరీల శక్తి నిచ్చే ఆహారాన్ని అందిస్తుండగా నెలకు ఐదు కిలోల ఆహార ధాన్యాలను ఉచితంగా అందిస్తున్న నరేంద్రమోడీ ఏలుబడిలో 2,574 కాలరీలు ఉంది. అయినప్పటికీ ధాన్యం పండించే రైతులకు బోనస్ ఇస్తే ఉత్పత్తి పెరుగుతుందని, అది దేశానికి భారంగా మారుతుందని కేంద్ర ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారు.కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కేంద్ర వైఖరిని ఆదివారం నాడు ఒక ప్రకటనలో విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వరి మద్దతు ధరకంటే అదనంగా క్వింటాలుకు కేరళ ప్రభుత్వం రు.631 అందిస్తున్నది. కేంద్రం ప్రకటించిన మద్దతు ధరల కంటే ఎక్కువగా ఇవ్వటాన్ని నిలిపివేయాలని కేంద్ర ఆర్థికశాఖలో ఖర్చుల విభాగ కార్యదర్శి కేరళ ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇలా ఇస్తున్న కారణంగా ధాన్య సేకరణ ఖర్చు పెరిగి ప్రభుత్వ ఖజానా మీద వత్తిడిని పెంచుతున్నదని కేరళ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాసిన అధికారిక లేఖలో పేర్కొన్నారు. తెలంగాణాలో సన్న రకాలు పండించే వారికి బోనస్ ఇస్తున్న సంగతి తెలిసిందే. కేంద్ర లేఖ ఒక్క కేరళకేనా, అన్ని రాష్ట్రాలు పంపిందా అన్నది తెలియదు. ఎలాంటి శషభిషలు లేకుండా కార్పొరేట్ కంపెనీలకు వేలాది కోట్ల రూపాయల రుణాలను రద్దు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల ఇలా ఎందుకు వ్యవహరిస్తున్నదని, రైతులకు ఇచ్చే బోనస్‌ను ప్రధాన ఆర్థిక భారంగా ఎందుకు భావిస్తున్నదని పినరయి విజయన్ ప్రశ్నించారు. ఈ లేఖలో వెల్లడించిన అభిప్రాయం వెనుక మనదేశ మార్కెట్‌ను అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు తెరవాలన్న ఆలోచన ఉందా అని కూడా ప్రశ్నించారు.వరి రైతులకు చెల్లించాల్సిన సాయాన్ని సకాలంలో విడుదల చేయటంలో కేంద్రం విఫలమైందని విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం ఈ లేఖను వెంటనే వెనక్కు తీసుకోవాలని ఎల్‌డిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ టిపి రామకృష్ణన్ డిమాండ్ చేశారు. కేంద్ర వైఖరి ఆహార భద్రత, స్వయం సమృద్ధిని దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. జనవరి తొమ్మిదవ తేదీన కేంద్ర ప్రభుత్వం రాసిన ఈ లేఖలో గోధుమ,వరి పంటలకు అదనపు ప్రోత్సాహాన్ని నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పప్పు ధాన్యాలు, చమురు గింజలు,చిరుధాన్యాలకు ప్రోత్సాహకాలను అందించాలని పేర్కొన్నారు. కేంద్ర సూచనను తిరస్కరిస్తున్నామని, వరి సాగు విషయంలో రాజీపడేది లేదని వ్యవసాయ శాఖ మంత్రి పి ప్రసాద్ కేంద్రానికి లేఖ రాశారు. చిరుధాన్యాలు, పప్పుధాన్యాల సాగు ప్రోతాహకాలను తాము వ్యతిరేకించటం లేదని, వరిని ఫణంగా పెట్టి ఆ పని చేయలేమని, వాటి ఉత్పత్తికి కూడా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు. కేరళ అవసరాలలో కేవలం 21శాతం మాత్రమే స్థానికంగా బియ్యం ఉత్పత్తి ఉంది, దాన్ని 30శాతానికి పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ప్రోత్సాహం అందిస్తున్నది.

కొసమెరుపు ఏమంటే కేంద్ర చర్యతో రైతాంగంలో వెలువడిన వ్యతిరేకతతో రాష్ట్ర బిజెపి బెంబేలెత్తింది. వెంటనే ఆ లేఖను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాసినట్లు సోమవారం నాడు వార్త వచ్చింది. అంతవరకైతే అదో దారి, రాష్ట్ర ప్రభుత్వం ధాన్య రైతాంగాన్ని పట్టించుకోవటం లేదని, ముఖ్యంగా ఉత్పాదక ఖర్చు, సేకరణ యంత్రాంగం, మార్కెటింగ్ మద్దతు ఇవ్వటం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా బోనస్ ప్రకటించలేదని కూడా చెప్పారు. కేంద్రం పంపిన లేఖలో పేర్కొన్నట్లు కేరళలో అదనపు ఉత్పత్తిలేదని, కేంద్ర నిల్వలు కూడా

> ప్రకటిస్తున్న కనీస మద్దతు ధరలకు చట్టబద్దత కల్పించటం గురించి పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం 2022 జులైలో వేసిన కమిటీ ఇంతవరకు ఎలాంటి నివేదిక సమర్పించలేదు, ఏం చేస్తున్నారని కేంద్రం అడగనూ లేదు. రైతుల పట్ల మోడీ ప్రభుత్వ శ్రద్ధకు ఇది చక్కటి తార్కాణం. అమెరికా ఉత్పత్తులకు ఒక్కసారే పూర్తి స్థాయిలో మార్కెట్‌ను తెరిస్తే రైతాంగం నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందన్న భయంతో దశలవారీ చర్యలకు పూనుకున్నట్లు కనిపిస్తోంది.

అదనంగా లేవని, భూగర్భ లాలు తగ్గిపోతున్నాయని చెప్పిన అంశాలు కేరళకు వర్తించవని బిజెపి నేత వాపోయారు. ధాన్య సాగు విస్తీర్ణం తగ్గుతున్నదని, ఇక్కడ ఉన్న ప్రత్యేకతలు, ఆహార భద్రతను పరిగణనలోకి తీసుకోవాలని కూడా పేర్కొన్నారు. ఈ కారణంగానే కేంద్రం ఆర్థికంగా కేరళను ఎన్ని ఇబ్బందులు పెడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం వరి సాగును పెంచేందుకు అదనంగా బోనస్ ఇస్తున్నది. దీన్ని సాకుగా చూపి మరిన్ని ఇబ్బందులు పెట్టేందుకే ఆర్థిక శాఖ రాసిన లేఖ అన్నది స్పష్టం. త్వరలో ఎన్నికలు జరగనుండగా ఇలాంటి పనులు చేస్తే వచ్చే ఇబ్బందులను ఊహించి బిజెపి నేత నిర్మలా సీతారామన్‌కు మొరపెట్టుకున్నారు.దీంతో కేంద్ర ప్రభుత్వం, బిజెపి కూడా ఇరుకునపడింది.ఇప్పుడు లేఖను వెనక్కు తీసుకున్నా, లేకున్నా బిజెపికే నష్టం.అదొక అసెంబ్లీ ఎన్నికల అస్త్రంగా మారుతుంది.

ప్రకటిస్తున్న కనీస మద్దతు ధరలకు చట్టబద్దత కల్పించటం గురించి పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం 2022 జూలైలో వేసిన కమిటీ ఇంతవరకు ఎలాంటి నివేదిక సమర్పించలేదు, ఏం చేస్తున్నారని కేంద్రం అడగనూ లేదు. రైతుల పట్ల మోడీ ప్రభుత్వ శ్రద్ధకు ఇది చక్కటి తార్కాణం.అమెరికా ఉత్పత్తులకు ఒక్కసారే పూర్తి స్థాయిలో మార్కెట్‌ను తెరిస్తే రైతాంగం నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందన్న భయంతో దశలవారీ చర్యలకు పూనుకున్నట్లు కనిపిస్తోంది. ఎవరినైనా హత్య చేయదలచుకుంటే మెల్లగా పనిచేసే విషం ఇవ్వటం తెలిసిందే. అలా ఒక్కొక్కటిగా వెల్లడిస్తే ఈలోగా జనం అలవాటు పడిపోతారన్నది భావన కావచ్చు. మంత్రి పియూష్ గోయల్ స్వయంగా చెప్పినట్లు ఇప్పుడు కుదిరింది ఒక స్వరూప అవగాహన మాత్రమే. ఉదాహరణకు ఇల్లు కట్టేటపుడు ఒక ప్లాన్ గీస్తారు. తరువాత పిల్లర్లు, గోడలు, స్లాబ్ వేస్తారు. ఇంట్లో ఏమేమి ఉండేది తరువాత మాత్రమే బయటివారికి తెలుస్తుంది. అలాంటిదే అమెరికాతో కుదిరిన అవగాహన. తాత్కాలిక ఒప్పందం పేరుతో పశుదాణా అవసరాలకు ఎర్ర జొన్నలు, పలురకాల ధాన్యాలతో చేస్తున్న ఇథనాల్ తయారీలో ఉప ఉత్పత్తిగా తయారయ్యే చెక్కను కూడా కూడా దిగుమతి చేసుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి దిగుమతి పన్నులేకుండా అనుమతించింది.



ఇప్పటికే పత్తి దిగుమతి పన్ను తగ్గింపుతో క్వింటాలకు వెయ్యి నుంచి రెండువేల వరకు రైతాంగం నష్టపోయింది.ఈ పశుదాణా పేరుతో దిగుమతులు, అందుకోసం మనదేశంలో సాగు చేస్తున్న మొక్కజొన్న, జొన్న, ఇతర పంటల ధరల పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. సోయా ఆయిల్ దిగుమతి ఆ పంట పండించే రైతాంగంతో పాటు పామాయిల్, నూనె గింజల సాగుమీద ఎలాంటి ప్రతికూల ప్రభావం పడనుందో అధ్యయనం చేయాల్సి ఉంది. యాపిల్ పండ్ల దిగుమతులు కాశ్మీర్,హిమచల్ ప్రదేశ్ ఇతర ప్రాంతాల్లోని రైతాంగానికి గొడ్డలి పెట్టని యాపిల్ సాగుదార్ల అఖిల భారత సంఘ అధ్యక్షుడు, సిపిఐ(ఎం) నేత మహమ్మద్ యూసుఫ్ తారిగామి పేర్కొన్నారు.

అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం గనుక ఆందోళన చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా, దాన్నుంచి విడిపోయిన వారితో సహా అనేక రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. దేశ వ్యవసాయ రంగాన్ని అమెరికన్ కార్పొరేట్లకు పూర్తిగా అప్పగించేశారని పేర్కొన్నాయి.వాణిజ్యశాఖ మంత్రి పియూష్ గోయల్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై ఎలాంటి పన్నులు ఉండవని, మనం ఎగుమతి చేసే వాటిపై 18శాతం పన్ను విధిస్తామని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా, ఐరోపా యూనియన్ దేశాల ఆర్థిక వ్యవస్థలు గిడసబారిన స్థితిలో ఉన్నందున చేసుకొనే ఒప్పందాలు వాటికి ఉపయోగం తప్ప భారత్‌కు మేలు చేయవని అనేక మంది చేస్తున్న ఆందోళనను కేంద్రం పట్టించుకోవటం లేదు. ఈనెల పన్నెండున లేబర్ కోడ్‌లు, ఇతర కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాపిత సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే, వారికి మద్దతుగా, రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా ఆ రోజున రైతాంగం కూడా పాల్గొనాలని రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. ఆ రోజున ట్రంప్, మోడీ దిష్టి బొమ్మలను దగ్గం చేయాలని కోరాయి. సంయుక్త కిసాన్ మోర్చా(రాజకీయేతర) ఒక ప్రకటన చేస్తూ త్వరలో సమావేశం జరిపి, అమెరికాతో ఒప్పందానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలకు పిలుపునిస్తామని పేర్కొన్నది. ప్రతిపక్షాలు, రైతు సంఘాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, వ్యవసాయానికి ఎలాంటి ముప్పు ఉండదని పియూష్ గోయల్ చెప్పుకున్నారు.

వాణిజ్య ఒప్పందం గురించి 2025 ఫిబ్రవరి 13న డోనాల్డ్ ట్రంప్ – నరేంద్రమోడీ చర్చలకు శ్రీకారం చుట్టారు.రెండు దేశాల మధ్య కుదిరిన తాత్కాలిక ఒప్పందంలోని అంశాలు ఇలా ఉన్నాయి. అమెరికా పారిశ్రామిక వస్తువులు మరియు పలు ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై పన్నులను భారత్ పూర్తిగా ఎత్తివేయటం లేదా తగ్గించటం చేస్తుంది.వాటిలో పశుదాణా అవసరాల కోసం డ్రైడ్ డిస్టిలర్స్ గ్రెయిన్స్(పైన చెప్పుకున్న ఇథనాల్ ఉప ఉత్పత్తులు), ఎర్ర జొన్నలు,ట్రీ నట్స్, తాజా మరియు ప్రోసెస్ చేసిన పండ్లు, సోయాబీన్ నూనె, వైన్, ఆల్కహాల్ మరియు అదనపు ఉత్పత్తులు.దీనికి ప్రతిగా ఏప్రిల్ రెండవ తేదీన జారీ చేసిన ఆదేశాల ప్రకారం భారత ఉత్పత్తులపై 18శాతం పన్నులు విధిస్తారు. వాటిలో వస్త్రాలు, దుస్తులు, తోలు వస్తువులు, చెప్పులు, ప్లాస్టిక్ మరియు రబ్బరు, ఆర్గానిక్ రసాయనాలు,గృహ అలంకరణ వస్తువులు, కళా ఉత్పత్తులు మరియు కొన్ని యంత్రాలు ఉన్నాయి.జనరిక్ ఔషధాలు, వజ్ర వైఢూర్యాలు, విమానాల విడిభాగాల మీ పన్నులను రద్దు చేస్తారు.అమెరికా జాతీయ భద్రతకు ముప్పుగా భావించి గతంలో పన్నులు విధించిన భారత విమానాల విడిభాగాలు,అల్యూమినియం, ఉక్కు, రాగి, వాహన ఉత్పత్తులపై రాయితీలు, కోటాలను అమలు చేస్తారు. రానున్న ఐదు సంవత్సరాల్లో అమెరికా నుంచి ఇంధన ఉత్పత్తులు, విమానాలు, విమానవిడి భాగాలు, వంట బొగ్గు, విలువైన లోహాలు, సాంకేతిక ఉత్పతులను 500 బిలియన్ డాలర్ల మేర కొనుగోలు చేయాలనుందని భారత్ చెప్పింది. ఈ ఒప్పందంలో భారత్ నుంచి అమెరికా ఏ వస్తువులను, ఎంత మొత్తంలో కొనుగోలు చేసేందుకు అంగీకరించిందీ లేదా వాంఛిస్తున్నదీ వివరాలు లేవు.ఈ కారణంగానే దీన్ని ఖరారు చేసే నాటికి వాటిలో ఎన్ని చేరుస్తారో ఏమిటో జనాలకు అంతుబట్టటం లేదు గనుకనే అనేక అనుమానాలు తలెత్తాయి. ఇది అమెరికాకు అనుకూలంగా ఉందనే అభిప్రాయం రావటానికి అనేక అంశాలు దోహదం చేస్తున్నాయి. మరిన్ని వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది, ఒప్పందంపై సంతకాల తరువాత అవి వెల్లడౌతాయి !



ఎం కోటేశ్వరరావు
8331013288

# శాస్త్ర సాంకేతిక రంగాల్లో 'ఆమె' ఎక్కడ?

నేటి అత్యాధునిక డిజిటల్–ఏఐ యుగంలో యువత అవకాశాలకు హద్దులు లేకుండా పోతున్నాయి. సైన్స్, టెక్నాలజీ రంగాలు కొత్తపుంతలు తొక్కుతూ భూమిని కుగ్రామంగా మార్చి వేశాయి. నేటి విద్యావంతులు, వృత్తిపరమైన నిపుణులు,



టెక్నోక్రాట్లు దినదినం నూతన ఆవిష్కరణలు, విలక్షణ ఆలోచనలతో సరి కొత్త ప్రపంచాన్ని రుచి చూపిస్తున్నారు. సైన్స్–టెక్నాలజీ రంగాల్లో పురుషులు, కళాశాల యువకులు మాత్రమే అధికంగా ఉండడం, మహిళలు/బాలికల సంఖ్య అతి తక్కువగా ఉండడంతో శాస్త్రసాంకేతిక రంగాల్లో జరగవలసిన ప్రగతి నమోదు కావడం లేదు. ప్రకృతిలో సగం అయిన మహిళాశక్తియుక్తులను కూడా ఈ రంగంలో వినియోగిస్తే సత్వర సత్ఫలితాలు వస్తాయని గమనించాలి. నేడు విద్యాలయాల్లో సైన్స్–టెక్నాలజీ విద్యను అభ్యసించే బాలికలు, యువతుల సంఖ్య చాలా తక్కువగా ఉంటున్నది. ఈ మధ్య కాలంలో సైన్స్ చదివే బాలికలు, యువతుల సంఖ్య కొంత వరకు పెరిగినా సాధించాల్సింది చాలా ఉందని గమనిస్తూ వారిని ఆయా రంగాల్లో ప్రోత్సహించడం అవసరం అని తెలుసుకోవాలి.

### సైన్స్-టెక్నాలజీలో 33 - 35 శాతం మాత్రమే మహిళలు:

ప్రపంచ తొలి మహిళా నోబెల్ పురస్కార గ్రహీత మేడమ్ క్యూరీ, రసాయనశాస్త్రంలో తొలి డాక్టరేట్ పొంది భారతీయ పరిశోధకురాలు అసిమా చటర్జీ లాంటి కొందరు మహిళలు సైన్స్ లోతులను చూసి తమ వంతు పరిశోధన ఫలితాలను ప్రపంచానికి అందించడం చూసాం. మేడమ్ క్యూరీ రెండు నోబెల్ బహుమతులను పొందిన ఏకైక మహిళగా చరిత్ర సృష్టించారు. సైన్స్ రంగంలో వెలుగొందిన మహిళలను ఆదర్శంగా తీసుకొని నేటి ప్రపంచ వనితలు సైన్స్ రంగాన్ని ఎంచుకొని మహోన్నత శిఖరాలను తాకే విధంగా తమ వైజ్ఞానిక పరిణతిని ప్రదర్శించాలనే సందేశం ఇవ్వడానికి, నేటి బాలికలు/యువతులను సైన్స్ వైపు ఆకర్శించడానికి ఐరాస–యూనిసెఫ్ చొరవతో 2015 నుంచి ప్రతి ఏట "సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినోత్సవాన్ని" పాటించడం కొనసాగుతున్నది. పాఠశాలలో బాలికలు, ఉపాధ్యాయులు, విద్యాలయ యాజమాన్యాలు, తల్లితండ్రులు, పౌర సమాజం, శాస్త్ర సాంకేతిక శాస్త్రజ్ఞుల సంఘాలు, ప్రభుత్వాలు, సంబంధిత వర్గాలు ఐక్యతతో నడుంబించి బాలికలు/యువతుల దృష్టిని "స్టెమ్– ఎస్‌టిఈఎం"– సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ అండ్ మ్యాథమాటిక్స్ రంగాల వైపు మరల్చే ప్రయత్నాలు చురుకుగా చేయడం ద్వారా మరింత వేగంగా వైజ్ఞానిక పరిశోధన ప్రగతి నమోదు అవుతుందని ప్రచారం చేయడం జరగాలి. నేడు 33 శాస్త్రం మహిళా శాస్త్రజ్ఞులు, 35 శాతం బాలికలు/యువతులు స్టెమ్ రంగంలో కొనసాగుతున్నారని, దీనిని 50 శాతానికి పెంచాల్సిన అవసరం ఉందని పురుషాధిక్య సమాజం బేషరతుగా ఒప్పుకోవాలి.

### సైన్స్-టెక్నాలజీ రంగంలో 'ఆమె' నైపుణ్య గళం విందాం

సైన్స్–టెక్నాలజీ (స్టెమ్) రంగంలో లింగ సమానత్వ సాధన సాకారం కావడానికి కావలసిన ప్రచారం, తగు ప్రోత్సాహం ఇవ్వడానికి ప్రతి ఏట11 ఫిబ్రవరిన "సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినం" నిర్వహిస్తున్నారు. 2026 నిర్వహిస్తున్న 'సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినం' ఇతివృత్తంగా "సైన్స్–టెక్నాలజీ రంగా తలుపులు తెరిచి "ప్రణాళికలు ప్రభావం చూపడం : స్టెమ్ విద్యలో లింగ అసమానతల తగ్గింపు" అనే అంశాన్ని తీసుకొని పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నారు. 1901 నుంచి 2024 వరకు 1,012 మంది శాస్త్రజ్ఞులు నోబెల్ బహుమతులను పొందగా, అందులో 64 మంది మాత్రమే మహిళా శాస్త్రవేత్తలు ఉండడం విచారకరం. ఇప్పటి వరకు సైన్స్ రంగాల్లో 976 (28 సంస్థలు అదనం) మంది సైంటిస్టులు నోబెల్ బహుమతులు పొందగా, అందులో 25 మంది మాత్రమే మహిళలు ఉండడం గమనార్హం. మెడిసిన్ రంగ నోబెల్ బహుమతుల్లో 5.6 శాతం, రసాయన శాస్త్రంలో 4.1 శాతం భౌతికశాస్త్రంలో 1.8 శాతం మహిళలు మాత్రమే ఉండడం సోచనీయం. ఈ గణాంకాలు మన ప్రస్తుత పురుష సమాజ కర్తవ్యాన్ని వేలెత్తి చూపుతున్నాయి.

నేటి పౌర సమాజం, ముఖ్యంగా పురుష పుంగవులు తగిన చొరవను చూపుతూ బాలికలను, యువతులను స్టెమ్ రంగాల వైపు ఆకర్షించడం జరగాలి. 'మహిళలకు సైన్స్ అవసరం' కన్న 'సైన్స్‌కు మహిళలు అవసరం' అనే నినాదాన్ని నిజం చేయాలి. సైన్స్–టెక్నాలజీ రంగం మహిళలకు తగినది కాదనే దురభిప్రాయాన్ని చెరిపేసి, చిన్న ప్రయోగశాల నుంచి అనంత అంతరిక్షం వరకు మహిళలు ఎదగడం చూద్దాం. సైన్స్–టెక్నాలజీ రంగాలకు బాలికలు, యువతులను ఆకర్షిస్తూ, తగు స్కాలర్‌షిప్స్ అందిస్తూ, మహిళా వైజ్ఞానిక శాస్త్రవేత్తల ప్రగతిని గుర్తిస్తూ ముందుకు సాగుదాం. సైన్స్–టెక్నాలజీ రంగాల్లో 'ఆమె' మేధో సంపత్తిని పెట్టుబడిగా పెడదాం.

*(11 ఫిబ్రవరి, సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా)*



మధుసూదన్ రెడ్డి
9949700037

# ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని రాయలసీమ ఎకానమీ పవర్ హబ్‌గా అభివృద్ధి

- ప్రొద్దుటూరు నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, జేసీ నిధి మీనాజ్ ఏఎస్పీ విభూకృష్ణ హాజరు
- ప్రొద్దుటూరు డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 10, (వుదయం ప్రతినిధి)** వాణిజ్య పరంగా అత్యంత ప్రసిద్ధిగాంచిన ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని రాయలసీమలో ఒక ప్రత్యేక ఎకానమీ పవర్ హబ్ అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. మంగళవారం సాయంత్రం ప్రొద్దుటూరు మున్సిపల్ సమావేశ మందిరంలో.. ఏర్పాటు చేసిన ప్రొద్దుటూరు నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వాణిజ్యపరంగా పేరున్న ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో ఎప్పటినుండో అపరిష్కృతంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పూర్తి స్థాయిలో పునరుద్ధరించి, అధునాతన, సాంకేతిక పద్ధతితో భూగర్భ డ్రెయినేజీని చేపడుతామన్నారు. అందుకోసం పట్టణములోని అన్ని ప్రధాన డ్రైనేజీ కాలువలు ఆనుకుని ఉన్న నివాసాలు, అక్రమ కట్టడాలను తొలగించి, కాలువలను విస్తరించేందుకు ప్రణాళికలు చేపట్టాలన్నారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధి నుండి గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించి ఉన్న మదూరు కాలువ సమస్యను కూడా శాస్వితంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ప్రత్యేకమైన పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అవసరమైతే అదనంగా పారిశుద్ధ్య కార్మికులను కూడా నియమించుకొనే చర్యలను చేపట్టాలన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి.. ఇప్పటివరకు అపరిష్కృతంగా ఉందన్న పారిశుధ్య సమస్యకు సంపూర్తిగా పరిష్కారం చూపాలన్నారు. స్వచ్ఛఆంధ్రప్రదేశ్ లక్ష్యం సాధనలో భాగంగా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ వంద శాతం స్వచ్ఛతను సాధించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను ఈ ఆర్థిక సంవత్సరంలోగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే పనులు మొదలు పెట్టి పురోగతిలో ఉన్న వాటిని మార్చి 15 లోపు పూర్తి చేయాలన్నారు. ఇంకా మొదలు పెట్టాల్సిన పనులను కూడా.. నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయగలిగితేనే మొదలు పెట్టాలన్నారు. త్వరితగతిన చేయగలిగిన గోకులం షెడ్స్, సిసి రోడ్లు, బిటి రోడ్లు, డబ్ల్యు ఎం రోడ్లు, కాంపౌండ్ వాల్ మొదలైన పనులను ఎంపిక చేసుకుని 100% పూర్తి చేసేలా మొదలు పెట్టాలన్నారు.

ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో పుష్కలమైన సాగునీటి సదుపాయాలు ఉండడంతో వ్యవసాయ పంటల సాగు విస్తీర్ణం అధికంగానే సాగు తొందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, ఉద్యాన పంటలతో పాటు పశుసంపదను, పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలన్నారు. అందుకోసం డిఆర్డీఏ, మెప్మా, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఏపీసీఎన్ఎఫ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రసాయనాలు లేని, ఆరోగ్యకరమైన ప్రకృతి వ్యవసాయాన్ని ప్రత్యేకంగా ప్రేరేపిస్తోందన్నారు. ఆ దిశగా జిల్లాలో 38 వేల ఎకరాలలో సహజ పద్ధతిలో వ్యవసాయం ద్వారా 48 వేల మంది రైతులు ముఖ్యంగా మహిళలు.. ఆరోగ్యకరమైన పంటలను పండిస్తున్నారన్నారు. సుస్థిర మార్కెటింగ్ అభివృద్ధికో ఫ్రీ ట్రస్ట్ మార్కెటింగ్ విధానం ద్వారా.. స్వేచ్ఛా పారదర్శక విక్రయాలు చేపట్టడం జరుగుతుంది. అత్యధిక మార్కెటింగ్ నిర్వహణ సౌలభ్యం ఉన్న ప్రొద్దుటూరులో ఫ్రీ ట్రస్ట్ మార్కెట్ ను త్వరలో నిర్వహణలోకి తీసుకురావడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఉద్యాన పంటలను విస్తారంగా పండించి రైతులకు సుస్థిర ఆదాయ వనరులనుసమకూర్చే లక్ష్యంతో.. ఉద్యాన శాఖ, డ్వామా, మైక్రోఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లాలో సంప్రదాయ వ్యవసాయ పంటలు కాకుండా భవిష్యత్తులో దీర్ఘకాలిక ఆదాయాన్ని ఇచ్చే ఉద్యాన పంటలను పండించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉద్యాన పంటలు సాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం Aమేర సబ్సిడీ పథకాలను అమలులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఇలాంటి అవకాశాలతో రైతులు అపదాయకంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ప్రొద్దుటూరు పట్టణంలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ద్వారా చుట్టు పక్కల ప్రాంతాల గ్రామాలకు వైద్యసేవలు అందుతున్నాయి. వైద్య విధాన పరిషత్ పరిధిలో అధునాతన భవన నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయని.. ప్రతిరోజు వందలాది మంది ఓపిలు నమోదు కావడంతో పాటు, దీర్ఘ కాలిక వ్యాధులకు చికిత్సలు, ఐపి బ్లాకులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రత్యేకించి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లతో పాటు, సుఖ ప్రసవాలను చేయడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లాలోని అన్ని ఆరోగ్యకేంద్రాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించడం జరుగుతోందని, స్క్రబ్ టైఫాస్ పట్ల అవగాహన పెంచడంతో పాటు ముందస్తు జాగ్రత్తలు కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు.

ప్రొద్దుటూరు పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో రోడ్ల విస్తరణకు ప్రణాళికల రూపొందించాలన్నారు. ముందుగా ఎన్క్రోచ్మెంట్ కు సంబంధించిన అన్ని కార్యక్రమాలను ఒక్క నెలలోపు పూర్తి చేయలన్నారు. ఎన్క్రోచ్మెంట్ నిర్వాసితులకు ప్రత్యామ్నాయ నివాస సదుపాయాలను హౌసింగ్ పథకం ద్వారా, లేదా ఖాళీగా ఉన్న ప్రభుత్వ హౌసింగ్ సముదాయాల్లో కల్పించే ఈ అవసరమైతే.. భూసేకరణ చేపట్టి వారికి పునరావాసం కల్పించేలా చర్యలు చేప డుతున్నామ న్నారు. ముఖ్యంగా ప్రొద్దుటూరులో అభివృద్ధి తోపాటు ఆదాయాన్ని కూడా పెంచే మార్గాలను పెంచాలన్నారు. పట్టణ పరిధిలోని అన్ని నివాస ప్రాంతాల్లో టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ప్రతి కట్టడానికి బిల్డింగ్ పర్మిషన్ తీసుకునేలా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఈ ప్రక్రియను ప్రజలకు మరింత సులభతరం చేస్తూ... ప్రజలను మధ్యవర్తుల వద్దకు వెళ్లకుండా మున్సిపల్ అధికారులే ప్రత్యేక మేళా ద్వారా.. ప్రతి ఒక్కరూ టౌన్ ప్లానింగ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ.. విలువలతో కూడిన నాయకత్వం, పారదర్శకత తో కూడిన విధి నిర్వహణ అధికారులను కానీ, నాయకులను కానీ అత్యున్నత స్థాయికి తీసుకువెళుతాయని తెలిపారు. అనంతరం డ్వామా, డిఆర్డీఏ, మెడికల్, ఐసిడిఎస్, విద్యాశాఖ, వ్యవసాయ మార్కెటింగ్, విద్యుత్ శాఖ, పరిశుద్ధ్యం, రవాణా, ట్రాఫిక్, పరిశ్రమలు, వాణిజ్యం తదితర అంశాలపై... సంబందిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు సమీక్షించి పలు సలహాలు, సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, జెడ్పి సీఈవో ఓబులమ్మ, ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, స్థానిక నాయకులు, పట్టణాధ్యక్షులు, అడ్వకేట్ సుధాకర్ రెడ్డి, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, అన్ని శాఖల జిల్లాస్థాయి, డివిజనల్, నియోజకవర్గ స్థాయి అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




జాతీయ స్థాయి పెయింటింగ్ వర్క్ షాపునకు

## యోగి వేమన లలిత కళా విభాగం విద్యార్థులు



**కడప, ఫిబ్రవరి 10, (వుదయం ప్రతినిధి)** బెంగళూరులోని చాణక్య యూనివర్సిటీలో 13 నుంచి 28 వరకు జరగనున్న జాతీయ స్థాయి సంప్రదాయ చిత్రకళ వర్క్ షాప్ కి యోగి వేమన విశ్వవిద్యాలయం,లలిత కళా విభాగం బి. ఎఫ్ ఏ విద్యార్థులు ఏ. లావణ్య, బి. గీతాంజలి, ఈ. వెంకట కార్తీక్, పారే ధనంజయలను ఎంపిక చేశారని విభాగం అధిపతి డాక్టర్ కోట మృత్యుంజయ రావు తెలిపారు. ఇండియన్ నాలెడ్జ్ సిస్టం , భారత ప్రభుత్వ విద్యాశాఖ, ఆర్ట్ మేటర్ యువక సంఘం సంయుక్తంగా , చాణక్య యూనివర్సిటీ , బెంగళూరు లో ఈ వర్క్ షాప్ జరగనున్నదని, విద్యార్థులు ప్రసిద్ధి చెందిన సాంప్రదాయ చిత్రాల రంగంలోని ప్రసిద్ధుల నేతృత్వం లో మధుభని, గోండు చిత్రకళ , కేరళ కుడ్య చిత్రాల లో 15 రోజులపాటు మెళుకువలు నేర్చుకొంటారని , ఈ మేరకు వసతి , ప్రయాణ చార్జీలుతో పాటు రూ. 10,000 స్టైఫండ్ ని భారత ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ బెల్లంకొండ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పుత్తా పద్మ , ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ , ఫైన్ ఆర్ట్స్ విభాగం అధ్యాపకులు వెంకటేష్, చినరాయుడు, ఈరప్ప , వాసవి, చంటి సూరి విద్యార్థులను అభినందించారు.



## పాలకుల చేస్తున్న నిర్లక్ష్యంపై ప్రతిఘటించాలి

ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
ఎన్. రవిశంకర్ రెడ్డి

**కడప, ఫిబ్రవరి 10, (వుదయం ప్రతినిధి)** రాయలసీమ ప్రాంత అభివృద్ధికి కీలకమైన కడప ఉక్కు పరిశ్రమ, కడప బెంగళూరు రైల్వే లైన్ ల పై దశబ్దాలుగా పాలకుల చేస్తున్న నిర్లక్ష్యం పై ప్రతిఘటించేదుకు ప్రజలు సిద్ధం కావాలని రాయలసీమ కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. రవిశంకర్ రెడ్డి పిలుపిచ్చారు,ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ పిలుపునిచ్చారు. కడపలోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఫిబ్రవరి 11,12,13 న జరిగే బైక్ యాత్రపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బైక్ జాత కన్యాతీర్థం నుండి మొదలై పులివెందుల మెడికల్ కళాశాల, కడప బెంగళూరు రైల్వే లైన్ ఆగిన పెండ్లిమర్రి వరకు బైక్ యాత్ర ఉంటుందని, అనంతరం కడపలో బహిరంగసభ ఉంటుంది అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిలో కీలకమైన కడప ఉక్కు పరిశ్రమ, కడప బెంగళూరు రైల్వే లైన్, పులివెందుల మెడికల్ కళాశాల ప్రయివేట్ పరం చేయడం ఆపాలని వారు డిమాండ్ చేశారు. కడప ఉక్కు పరిశ్రమ ఈ ప్రాంతా ప్రజల అభివృద్ధికి కీలకమైనది, మొదటి శిలాఫకం వేసి ఇప్పటికి రెండు దశబ్దాలు అవుతుంది, ప్రభుత్వాలు మారుతున్న శిలాఫలాకాలు వేయడం, ఈ ప్రాంతా ప్రజలకు హామీలు ఇస్తూ నమ్మించి మోసం చేయడం తప్ప నిర్మాణం చేయాలేదు. ఇంజనీరింగ్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటిఐ చదువుకున్న యువత ఉద్యోగాలా కోసం బెంగళూరు, చెన్నై,హైదరాబాద్ కి గల్ఫ్ దేశాలకు వాళ్లసేల్లుతున్నారన్నారు. ఈ పరిశ్రమ పూర్తతే 10 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా, దీనికి అనుబంధంగా ఇంకా వేల మందికి ఉపాధి దొరుకుతుందని, కానీ ఈ ప్రాంత ప్రజలైన ప్రభుత్వాలా నిర్లక్ష్యం వలన పరిశ్రమ శిలాఫలాకానికే పరిమితం అయ్యిందన్నారు. అదే విధంగా కడప బెంగళూరు రైల్వే లైన్ కూడా 2700 కోట్ల రూ. బడ్జెట్ తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల సమ భాగస్వామ్యం తో నిర్మాణం పూర్తిచేయాలనీ 2008 లో ఐదు ఏళ్లకు పూర్తి చేయాలనీ శిలాఫకం వేశారు. ఇప్పటికి 358 కోట్లు రు. ఖర్చు చేసి పెండ్లిమర్రి వరకు 21 km వరకు రైల్వే లైన్ పూర్తి చేశారు.

రాయచోటి, మదనపల్లి ప్రాంతాలల్లో భూసేకరణ కూడా జరిగిన్ది. ఈ ప్రాజెక్ట్ పూర్తతే ఈ ప్రాంత ప్రజలకు బెంగళూరు కు రవాణా సులభతరం అయ్యి, ఉద్యోగ, వ్యాపారాలకు, విద్యార్థులకు, ఈ ప్రాంత వ్యవసాయ ఉత్పత్తులకు, వైద్యాకోసం ఎంతో ఉపయోగా పడుతుంది... ఇప్పటికే వందల కోట్లు ఖర్చు పెట్టిన ఈ రైల్వే లైన్ నిరూపయోగం గా ఉందని అన్నారు. అదేవిధంగా వైద్య పరంగా ఈ ప్రాంత ప్రజలకు మరొక వరం పులివెందుల మెడికల్ కళాశాల దీని వలన ఈ ప్రాంత విద్యార్థులకు తక్కువ ఖర్చుతో వైద్య విద్యను పూర్తి చేసుకోవచ్చు అని, అదేవిధంగా వైద్యం కూడా పేద మధ్యతరగతి ప్రజలకు దగ్గరవుతుందని అన్నారు. కానీ ప్రభుత్వం పిపిపి విధానం ద్వారా ప్రయివేట్ చేస్తే వైద్య విద్య, వైద్యం ప్రయివేట్ వ్యక్తుల చేతిలో వెళ్తుందని దాని వలన ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర నష్టం అన్నారు. వైద్య విద్యకు కోట్లు ఖర్చు పెట్టాలని అదేవిదంగా వైద్యం కూడా డబ్బున్న వాళ్లకే అనేవిధంగా తయారవుతుందన్నారు. వీటి పై ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11,12,13తేదీలల్లో జరిగే బైక్ జాతను జిల్లా యువత విద్యార్థులు మేధావులు, ప్రజలు జయప్రదం చేయాలనీ, మనకు జరిగిన అన్యాయన్ని ఈ బైక్ యాత్ర ద్వారా ప్రతిఘటన రూపంలో తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐఎమ్ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి ఓబయ్య, జనతా దళ్ పార్టీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, పీడీఎస్ యూ అంకన్న, ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు,యువ న్యాయ వాది సూర్య వంశీ యాదవ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సుమన్,గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు జగన్ నాయక్, ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంశీ, నాయకులు శివ కేశవ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలని..

### ఐటీడీఏ పీఓకి వినతి పత్రం అందజేసిన చింతకుంట గ్రామ గిరిజనులు



**బూర్గంపహాడ్ వుదయం ఫిబ్రవరి(10)** బూర్గంపాడు మండలం మోతే గ్రామపంచాయతీ చింతకుంట గ్రామంలో గత 35 సంవత్సరాలుగా జీవిస్తున్న గిరిజనులకు సరైన మౌలిక వసతులు లేని కారణంతో గత కొంతకాలంగా భద్రాచల పట్టణంలో ఉన్నటువంటి ఐటీడీఏ అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి గిరిజనులకు సౌకర్యాలు కలిగించకపోవడంతో ఆవేదనతో చింతకుంట గ్రామానికి చెందిన గిరిజనులు 9వ తేదీ ఫిబ్రవరి 2026 న మరోసారి వారికి కల్పించాల్సిన మౌలిక వసతుల కొరకు భద్రాచలం లో ఉన్న ఐటీడీఏ కార్యాలయానికి చేరుకొని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కి వారి యొక్క సమస్యలను వినతి పత్రంలో పొందుపరిచి ఐటీడీఏ కార్యాలయం అధికారికి అందజేశారు ముఖ్యంగా వారికి ఉన్నటువంటి కీలకమైన సమస్యలు, గిరిజన కుటుంబానికి చెందిన పిల్లలు చదువుకునేటందుకు అంగన్వాడి సెంటర్, నిర్మించినట్లయితే విద్యకు దూరం అవుతున్న చిన్నపిల్లలకు విద్యను అందించేలా అంగన్వాడి సెంటర్ ఉండడమే కాకుండా గర్భిణీ స్త్రీలు గర్భిణిగా ఉన్న సమయంలో వారు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియక అనారోగ్యానికి గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కావున తక్షణమే చింతకుంట గ్రామంలో అంగన్వాడి సెంటర్ నిర్మించినట్లయితే గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పౌష్టిక ఆహారం యొక్క వివరాలు వారికి తెలిసే అవకాశం ఉంటుందని ఐటీడీఏ అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా మోతె గ్రామం నుండి చింతకుంట గ్రామానికి వెళ్లాలంటే రెండు కిలోమీటర్లు ఉంటుందని ఆ రెండు కిలోమీటర్లు కూడా సరైన మార్గం లేక అనేక విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రోడ్డు సౌకర్యం కూడా కల్పించాలని అధికారులకు తెలియజేశారు న్యాయబద్ధంగా గిరిజనులకు అందించాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలని చింతకుంట గ్రామంలో నివసించే 37 కుటుంబాలకు చెందిన 148 మంది గిరిజనులు ఆవేదన చెందుతున్నారని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి వినతి పత్రం ద్వారా తెలియజేసిన చెంతకుంట గిరిజనులు.



## పశువైద్య కళాశాలలో రైతుల అభివృద్ధిపై రైతు శిక్షణ

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 10, (వుదయం ప్రతినిధి)** ప్రొద్దుటూరు పశువైద్య కళాశాల, పశుగణ ఉత్పత్తి యాజమాన్య ( ఎల్‌పీఎమ్) విభాగం ఆధ్వర్యంలో, జాతీయ మాంస పరిశోధన సంస్థ ( ఐసీఏఆర్–ఎన్ఎమ్ ఆర్ఐ), హైదరాబాద్ సహకారంతో 10, 11, 12 ఫిబ్రవరి 2026 తేదీలలో గొర్రెల పెంపక రంగంలో నికర ఆదాయం ద్వారా రైతుల అభివృద్ధిపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 25 మంది ఎస్సీ రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ గొర్రెల ఉత్పత్తుల విలువ వృద్ధి సాంకేతికాలపై సమగ్ర అవగాహన కలిగిస్తారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గొర్రెల మాంసం, పాలు, ఉన్ని తదితర ఉత్పత్తులను విలువ వృద్ధి ద్వారా మార్కెటింగ్ చేసి అధిక లాభాలు పొందే విధానాలను వివరించారు. డా. రమనారెడ్డి (ప్రొఫెసర్ & హెడ్ న్యూట్రిషన్ విభాగం) రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, గొర్రెలలో శరీర బరువు పెరుగుదల మెరుగుపరచడానికి సరైన పోషకాహారం, శాస్త్రీయ పెంపకం, వ్యాధి నివారణ చర్యలు మరియు నిర్వహణ పద్ధతులపై వివరించారు. శిక్షణ కార్యక్రమం సమన్వయకర్త డా. డి. ఇందిర మాట్లాడుతూ... గొర్రెల నుండి లభించే వివిధ ఉత్పత్తులు, వాటి విలువ వృద్ధి విధానాలు మరియు వాటి ద్వారా రైతులు ఆర్థికంగా ఎలా లాభపడగలరో స్పష్టంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డా. చరిత, డా. జాన్ సుధాకర్, డా. గాయత్రి, డా. వంశీ, డా. దిలీప్ గుప్తా, డా. వివేక్, డా. విజయ్ కుమార్ మరియు డా. శోభ పాల్గొని తమ సూచనలు, సలహాలు అందించారు. ఈ శిక్షణ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని, గొర్రెల పెంపకంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించడం ద్వారా ఆదాయం పెంచుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.

## మధిరలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**మధిర ఫిబ్రవరి 10, వుదయం ప్రతినిధి** మధిర కీర్తి ప్రతిష్టలను పెంచుతూ,మరో 50 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అద్భుతమైన పట్టణాన్ని నిర్మించే బాధ్యతను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీసుకున్నారు.మధిరలో అత్యున్నత వైద్య రక్షణ సదుపాయాలు కల్పిస్తూ రెప్పపాటు కూడా కరెంటు పోకుండా అండర్ గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థను,స్వచ్ఛమైన నగరం కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వేగవంతం చేస్తున్నారు. పట్టణ విస్తరణకు కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు పనుల కోసం ఇప్పటికే నిధులు జమ చేశారు.వర్షపు నీరు, మురుగు నీటి తరలింపునకు ప్రత్యేక మార్గాలు నిర్మిస్తూనే,వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారం కోసం రిటైనింగ్ వాల్ మరియు బ్రిడ్జిల నిర్మాణం చేపడుతున్నాం.డంపింగ్ యార్డ్ తొలగించి వైరా నది పరివాహక ప్రాంతాన్ని పార్కులు,వాకింగ్ ట్రాక్‌లతో సుందరంగా తీర్చిదిద్దుతాం. మధిరను అభివృద్ధి చేసే బాధ్యత మల్లు భట్టి విక్రమార్కది.ఈ కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు,తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్త, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్, కర్నాటి రామారావు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ సంప్రోక్షణ మహోత్సవాలు

**తిరుపతి :** ఫిబ్రవరి 13 నుండి 15వ తేదీ వరకు తరిగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభ సంప్రోక్షణ మహోత్సవాలు అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం, తరిగొండలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో నూతన ధ్వజస్తంభ సంప్రోక్షణ మహోత్సవాలు ఫిబ్రవరి 13 నుండి 15వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు వేద మంత్రోచ్చారణల నడుమ వైదిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఫిబ్రవరి 12న జ్యేష్ఠ నక్షత్రంలో సాయంత్రం అంకురార్పణతో నూతన ధ్వజ స్తంభ సంప్రోక్షణ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా అఖండ దీపారాధన, భగవత్ ప్రార్థన , అంకురార్పణ, ధాన్యాధివాసం కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఫిబ్రవరి 13వ తేదీన చతుస్థానార్చన, హోమం, జలాధివాసం, క్షీరాధివాసం తదితర వైదిక కార్యక్రమాలను చేపడుతారు. ఫిబ్రవరి 14న చతుస్థానార్చన, ఛాయాధివాసం, పంచశయాధివాసం, లఘు పూర్ణాహుతి జరగనుంది. ఫిబ్రవరి 15న త్రయోదశి, ఉత్తరాషాడ నక్షత్రయుక్త కుంభ లగ్నపుష్కరాంశయందు ఉదయం 08.16 గం.లకు ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవం చేపడుతారు. అనంతరం కుంభ ఉద్వాసనం, బింబ ఉద్వాసనం, మహా సంప్రోక్షణ, కుంభలగ్నం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తారు. మహా నివేదన, బలిహారణ, మంగళ శాసన, శాత్తుమొర తీర్థ ప్రసాద గోష్ఠి విద్వత్ సంభావనం చేపడుతారు.

## నేకనాం ఖాన్ కళాక్షత్రంను ప్రైవేటు పరం చేయొద్దు




**కడప, ఫిబ్రవరి 10, (వుదయం ప్రతినిధి)** నేకనాం ఖాన్ కళాక్షత్రంను ప్రైవేటుపరం చేయడం తగదని మైనార్టీ నాయకులు మైనార్టీ రైట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్స్ దస్తగిరి, జాకీర్ అలీ తెలిపారు.మంగళవారం ఈ సందర్భంగా కడప నగరం వైయస్సార్ ప్రెస్ క్లబ్లో వారు మీడియాతో మాట్లాడుతూ కడప నగరంలోని నేక్ నామ్ కళాక్షేత్రము కార్పొరేషన్ అధికారులు, మేయర్ కలిసి ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారన్నారు. వీటి విలువ ప్రస్తుతానికి చాలా ఎక్కువ ఉన్నప్పటికీ వాటిని దక్కించుకోవడానికి ప్రైవేట్ వారు పోటీపడుతున్నారు. కార్పొరేషన్ అధికారులు ప్రైవేటుపరం చేయడానికి ఉత్సాహ పడుతున్నట్లు తెలుస్తోంది ఈ స్థలాని పేద ప్రజలకు చాలా ఉపయోగపడుతున్నాయి. ముఖ్యంగా నేక్ నామ్ కళాక్షేత్రం చేనేత వర్గాలు, అన్ని రకాల కళాకారులకు ఉపయోగపడుతుంది. వీటన్నిటిని పేద, దళిత వర్గాలను దూరం చేయడానికి ధనాపేక్షతో అధికారులు ప్రైవేట్ పరం చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ పరాని విరమించుకోవాలని లేదంటే అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమానికి సిద్ధపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఫీ ఖాన్, అస్రఫ్ అలీ ఖాన్, అబ్దుల్ కరీం, సత్తార్, దళిత నాయకులు జేవి రమణ, అయ్యవారయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

**కడప, ఫిబ్రవరి 10, (వుదయం ప్రతినిధి)** స్థానిక సి ఎస్ ఎస్ ఆర్ అండ్ ఎస్ ఆర్ ఆర్ ఎం డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రత్యేక శిబిరంలో భాగంగా బీడీ కాలనీలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన మరియు రెడ్డి కాలనీలో" ఆరోగ్య అవగాహనపై ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు". ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా ఐదవ రోజు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. ప్రదీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ" ఆరోగ్యమే మహాభాగ్యం"," శుభ్రత పాటిద్దాం – రోగాలను తరిమేద్దాం" "వ్యాయామం చేయండి ఆరోగ్యంగా ఉండండి" అని తెలిపారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ టు ప్రోగ్రాం ఆఫీసర్ వై. నాగశిల్పాదేవి మాట్లాడుతూ ప్రత్యేక శిబిరంలో భాగంగా నాల్గవ రోజు "ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు". ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫైర్ స్టేషన్ సిబ్బంది, తహసిల్దార్ సిబ్బంది , వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.




## రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

- 20న తాడేపల్లి లో జరిగే మహా ధర్నాలో పెద్ద ఎత్తున రజక కులబాంధవులు పాల్గొనాలి
- ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 10, (వుదయం ప్రతినిధి)** ప్రభుత్వాలు వెంటనే స్పందించి రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ప్రొద్దుటూరు లో రజక వృత్తిదారుల సమస్యలు తెలుసుకునేందుకు విచ్చేసిన సందర్భంగా ఎన్నికల ప్రణాళిక హామీ అమలుకై ఈనెల 20వ తేదీ శుక్రవారం తాడేపల్లిలో సంఘం ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాలతో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామన్న కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రజకులకు సామాజిక రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయాలని, రజక కార్పొరేషన్ కు ప్రతి సంవత్సర రాష్ట్ర బడ్జెట్లో కనీసం 1000 కోట్ల రూపాయలు కేటాయించి ఆ నిధులను 90 శాతం సబ్సిడీతో ప్రతి రజక కుటుంబానికి 3 లక్షల రూపాయల చొప్పున బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని రజక లాండ్రీ వృత్తిదారులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు సబ్సిడీపై మంజూరు చేయాలని, సామాజిక సేవా వృత్తి నిర్వహిస్తున్న రజకుల శ్రమను గుర్తించి 50 సంవత్సరాలు వయసు పూర్తయిన రజకులకి వృద్ధాప్య (చేనేత, గౌడ, మత్స్యకారులు మాదిరిగా) వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 27 ప్రకారం వివిధ ప్రభుత్వ డిపార్ట్మెంట్లో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులు రజక యువతీ యువకులకు భర్తీ చేస్తూ ఉపాధి కల్పించాలని, వృత్తిచెరువులు, ధోబి ఘాట్ స్థలాలపై రజకులకే పూర్తి హక్కు కల్పించాలని కోరారు. రజక యువతీ యువకులకు ప్రతి జిల్లాలో ఆధునాతనమైన యంత్రాల వినియోగంపై స్కిల్ ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణ ఇచ్చి ఆదరణ పథకం అమలుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని, ఎన్నికల ప్రణాళిక హామీలు అమలు జరిగేందుకు జరుగుచున్న ఈ మహాధర్నాలో రజక ఉద్యోగ కార్మిక, వృత్తిదారులు, మహిళలు, యువతీ యువకులందరూ ఫిబ్రవరి 20వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు తాడేపల్లి మెయిన్ రోడ్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరుగుతున్న "మహాధర్నా" నందు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీను, సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా చేనేత సంఘం అధ్యక్షుడు ఓబులేసు, రజక వృత్తిదారు సంఘం పట్టణ అధ్యక్షుడు బాలసుబ్బయ్య కార్యదర్శి నాగేంద్ర, సభ్యులు జయనరసింహులు, షేక్షావలీ, కొండయ్య, రాజ, బాలాజీ, వెంకట సుబ్బయ్య, శ్రీను, నాగార్జున, సుజాత, పద్మ, లక్ష్మీ, యశోద పాల్గొన్నారు.



## ఎన్నికలకు వాహనాల సౌకర్యం

- ఎంవిఐ జేఎన్ శ్రీనివాసరావు

సత్తుపల్లి ఫిబ్రవరి 10 (వుదయం ప్రతినిధి):

సత్తుపల్లి మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల అధికారులకు ఎన్నికల, సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే ఎన్ శ్రీనివాసరావు. సత్తుపల్లిలో వాహనాల యాజమాన్యాల సహకారంతో బస్సులను ఏర్పాటు చేశారని తెలిపారు.ఎన్నికల సామాగ్రిని తరలించడానికి అంతా సిద్ధం చేశారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ బడే సాహెబ్ భాను ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన లారీ యజమానులు



దమ్మపేట, ఫిబ్రవరి 10 (వుదయం ప్రతినిధి ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో మంగళవారం రోజు సత్తుపల్లి లారీ టిప్పర్ల యజమానులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిశారు సత్తుపల్లిలో లారీ టిప్పర్లు రెన్యుషన్ విషయంలో ఎదురవుతున్న పలు సమస్యలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత సామాన్యత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని లారీ యజమానులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు మంత్రి తుమ్మలను కలిసిన వారిలో రావి నాగేశ్వరరావు, కొండపల్లి రమేష్ రెడ్డి,తదితరులు ఉన్నారు

## ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్, ఫిబ్రవరి 10 (వుదయం ప్రతినిధి) :

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా స్థానిక టీటీడీసీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం పరిశీలించారు. ఎన్నికల విధులకు హాజరైన ప్రిసైడింగ్ అధికారులు (పీవోలు), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీఓలు)కు పలు సూచనలు చేస్తూ, సామగ్రి పంపిణీ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, పేపర్ సీల్స్, స్టేషనరీ కిట్‌లను స్వీకరించే సమయంలోనే సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, లోపాలు గమనించినట్లయితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది కేటాయించిన వాహనాల్లో సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం డైరీలు, రిజిస్టర్లు, సీల్ చేసిన బ్యాలెట్ బాక్సులను నిబంధనల ప్రకారం స్వీకరించేందుకు రిసెప్షన్ కౌంటర్లను పకడ్బందీగా సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల అమలులో ఎలాంటి అజాగ్రత్త వహించినా లేదా విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది తమ బాధ్యతలను నిష్పక్షపాతంగా, నిబంధనలకు లోబడి నిర్వర్తించాలని సూచించారు. ప్రతి దశలో చెక్‌లిస్టులను అనుసరిస్తూ సామగ్రి స్వీకరణ, పోలింగ్ నిర్వహణ, రిసెప్షన్ ప్రక్రియలను క్రమబద్ధంగా పూర్తి చేయాలని ఆదేశించారు. శాంతియుత, స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు హనుమంతు నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజేశ్వర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, మున్సిపల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్ర



- ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి
- స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ స్టేషన్లను పరిశీలన

జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 10 (వుదయం జిల్లా ప్రతినిధి):

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలు, పోలింగ్ స్టేషన్లను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మితో కలిసి మంగళవారం పర్యవేక్షించారు. ఫిబ్రవరి 11న జరగనున్న భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఎస్పీ భూపాలపల్లి పట్టణంలోని బాంబులగడ్డ ప్రాంతంలోని సీఆర్ నగర్ పోలింగ్ స్టేషన్, సుభాష్‌కాలనీ పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించారు. అనంతరం సింగరేణి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ఎన్నికలు ముగిసిన తర్వాత వివిధ పోలింగ్ కేంద్రాల నుంచి వచ్చే బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కౌంటింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ జరుగుతోంది..
బాధ్యులపై ఉక్కుపాదం తప్పదు!- ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారో ఆరా తీస్తున్నాం: మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు
పుర పోరులో కాంగ్రెస్ ప్రభంజనం.. 80 శాతం పైగా స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయం



ఖమ్మం ,ఫిబ్రవరి 10(వుదయం):

రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలోనే కాకుండా ప్రస్తుతం కూడా రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతోందని, దీనిపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని వెల్లడించారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ట్యాపింగ్ కోసం ఎక్కడెక్కడ ఎక్విప్‌మెంట్ (పరికరాలు) అమర్చారో ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీస్తోందని, విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజాస్వామ్య స్వేచ్ఛకు భంగం కలిగిస్తే వదిలిపెట్టం"ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, జరుగుతోందని అనేక మంది గగ్గోలు పెడుతున్నారు.. ఇది అక్షరాలా నిజం. ఇప్పుడు కూడా కొందరు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తోంది. ఎవరు సూత్రధారులు? ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారు? అనేది బయటకు తీస్తాం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులను ఓట్లు అడగడంలో తప్పేముందని, తన పార్టీ తరపున తాను అడిగానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో 80 శాతం పైగా సీట్లు కాంగ్రెస్ వేరేపు (బుధవారం) జరగనున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించబోతోందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. "గడిచిన రెండేళ్లలో మేం చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుని ప్రజలకు చేరువయ్యాం. అందుకే ఈ పుర ఎన్నికల్లో 80 శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతోంది. ఇది జీర్ణించుకోలేకే ప్రతిపక్ష నాయకులు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విసిరిన సవాళ్లను ప్రజలు తిప్పికొట్టారు.. అదే ఫలితం రేపు పునరావృతం కాబోతుంది" అని అన్నారు.

**అభివృద్ధికి పెద్ద పీట...**

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ధనిక తెలంగాణను రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. నెలకు రూ. 6,300 కోట్లు కేవలం అప్పులకే కడుతూ కూడా సంక్షేమాన్ని ఆపలేదు. గత దొరల పాలనలో పేదలను విస్మరించారు. 62 వేల డబుల్ బెడ్ రూంలను మొండిగోడలుగా మిగిల్చారు. కానీ మేం 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 'వరి వేస్తే ఉరి' అన్న కాలం పోయి, ఇప్పుడు వడ్లకు బోనస్ ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం" అని వివరించారు. మాజీ మంత్రుల అసభ్య పదజాలానికి ప్రజలు ఓటు ద్వారానే తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు.



## ప్రజలు సహకరించాలి

- కట్టుదిట్టమైన భద్రత
- చట్టవ్యతిరేక చర్యలపై కఠిన చర్యలు
- ఎసిపి వసుంధర యాదవ్

సత్తుపల్లి, ఫిబ్రవరి10 (వుదయం ప్రతినిధి) :

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్, సత్తుపల్లి ఎస్‌హెచ్‌వో తుమ్మలపల్లి శ్రీహరి ఎన్నికల విధులకు హాజరైన పోలీసు సిబ్బందికి డ్యూటీలో పాటించాల్సిన విధులపై మంగళవారం బ్రీఫింగ్ నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ బందోబస్తులో ముగ్గురు ఏసీపీలు, ముగ్గురు సీఐలు, 12 మంది ఎస్ఐలు, అలాగే సుమారు 200 మంది పోలీసు సిబ్బంది పాల్గొంటున్నారని వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో పాటు జిల్లాలో 163/బీఎన్ఎస్ఎస్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులుగా చేరినా, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణలో పోలీసు సిబ్బందికి ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని సత్తుపల్లి పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

## తెలంగాణ రాజకీయాల్లో మాటల యుద్ధం

మంత్రి పొంగులేటి వర్సెస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర




ఖమ్మం, ఫిబ్రవరి 10(వుదయం):

రాష్ట్రంలో ధర్మానికి, అధర్మానికి మధ్య పోరు జరుగుతున్నదని, అంతిమంగా ధర్మమే గెలుస్తుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం తెలంగాణ భవన్ లో మంగళవారం ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, చంద్రావతి తదితర ప్రముఖులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసిన మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు,ఈ 26 నెలల రేవంత్ రెడ్డి పాలన మధ్య ఉన్న తేడాను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు. కేసీఆర్ సుపరిపాలనను, రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ ప్రజలకు బాగా అర్థమైందని ఎంపీ రవిచంద్ర వివరించారు.ఎన్నికలకు ముందు ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, తిరుగుబాటు, యుద్ధం మొదలైందని ఎంపీ రవిచంద్ర చెప్పారు. బీఆర్ఎస్ పట్ల ప్రజలలో రోజురోజుకూ ఆదరణ మరింత పెరుగుతున్నదని ఆయన వివరించారు.ఈ ఎన్నికల్లో పోటీ పడుతున్న అభ్యర్థుల గుణగణాలను అంచనా వేసుకుని సేవాభావం ఉన్న మంచి వారిని ఎన్నుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర ప్రజలను కోరారు.కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ఇంఛార్జిగా ఉన్న తనకు సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ తదితర నాయకులు, ప్రముఖులు,కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషుల ఎంపీ వద్దిరాజు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## సమన్వయంతో పనిచేయాలి



- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల పరిశీలన

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 10 (వుదయం ప్రతినిధి) :

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి పాఠశాల ఆవరణలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సామగ్రి పంపిణీ స్వీకరణ ప్రక్రియలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రి క్రమబద్ధంగా అందేలా చూడాలని ఆదేశించారు. ప్రతి బ్యాలెట్ బండిల్‌పై సీల్, అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లు, ఎన్నికల సామగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే పోలింగ్ సామగ్రి ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను తరలించే సమయంలో సాయుధ పోలీసు బందోబస్తు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన సందర్భంలో వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో సంబంధిత ఎన్నికల అధికారులు రెవెన్యూ పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వైద్య సేవలో ల్యాబ్ టెక్నీషియన్ లు కీలకం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్

మహబూబాబాద్, ఫిబ్రవరి 10 (వుదయం ప్రతినిధి) :

నూతనంగా రిక్రూట్ అయిన ల్యాబ్ టెక్నీషియన్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ల్యాబ్ సేవల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యలయంలో నూతనంగా నియమితులైన ల్యాబ్ టెక్నీషియన్ల తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ విధులను బాధ్యతతో నిర్వహిస్తూ, పరీక్షల ఖచ్చితత్వం, సమయపాలన, రోగులతో సానుకూలంగా వ్యవహరించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని ల్యాబ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు, పరికరాల సంరక్షణ, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదని ఆదేశించారు. ప్రజారోగ్య కార్యక్రమాల విజయానికి ల్యాబ్ సిబ్బంది సహకారం అత్యంత అవసరమని తెలిపారు. సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్లు సారంగం, సుధీర్‌రెడ్డి, నాగేశ్వర్ రావు, లక్ష్మీనారాయణ, శ్రవణ్, విజయ్, ప్రత్యూష, జిల్లా ఉప మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కేవి రాజు, పురుషోత్తమ్, స్వామి, అనిల్, ఎన్హెచ్ఎండిపిఓ నీలోహన సీనియర్ ల్యాబ్ సిబ్బంది నూతనంగా నియమితులైన ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 10(వుదయం):

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల గురుకుల బాలికల పాఠశాల,కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే ఆర్వో, స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తేవాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్ళను సైతం పరిశీలించిన కలెక్టర్, సీసీ టీవీలు ఏర్పాటు చేయాలని, ఒక్క సెకను కూడా విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, సకాలంలో ఓట్ల లెక్కింపు పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ర్యాంపులు, వీల్ చైర్లు అందుబాటులో ఉండాలన్నారు. సదుపాయాల కల్పన విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని అన్నారు. అనవసర తప్పిదాలకు తావిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎంతో అప్రమత్తతో ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రామచందర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, మాస్టర్ ట్రైనర్, ఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్ సిక్తా పట్నాయక్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ సందర్శన




## ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రక్రియను ప్రారంభించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హైమావతి
- పోలింగ్ సామగ్రి పంపిణీ పరిశీలన

సిద్దిపేట, ఫిబ్రవరి 10 (వుదయం ప్రతినిధి) :

దుబ్బాక మున్సిపల్ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా లచ్చపేటలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హైమావతి సందర్శించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు అయేషా మాస్రత్ ఖానం గారితో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు: పోలింగ్ సిబ్బంది తమకు అప్పగించిన బ్యాలెట్ పేపర్లు, ఇతర సామగ్రిని క్షుణ్ణంగా లెక్కించుకోవాలి. బ్యాలెట్ బాక్సులను లాక్ చేయడం, అన్‌లాక్ చేయడం వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలి. ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలి. పోలింగ్ స్టేషన్లలో లైటింగ్, ఫర్నిచర్, బూత్ ఏర్పాటు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఉండాలి. పోలింగ్ సిబ్బందికి నేటి రాత్రి భోజనం, రేపు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం మరియు టీ, స్నాక్స్ సక్రమంగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రేపు ఉదయం నిర్ణీత సమయానికి మాక్ పోల్ పూర్తి చేసి, ఉదయం 7 గంటలకే అసలు పోలింగ్ ప్రక్రియను ప్రారంభించాలి. బి.ఎల్.ఓ కి మిగిలిన ఓటర్ స్లిప్పులను పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల అవతల మాత్రమే పంపిణీ చేయాలి. వారిని కేంద్రం లోపలికి అనుమతించకూడదు. ఏవైనా సమస్యలు ఎదురైతే సిబ్బందికి ఇచ్చిన కరదీపిక ఆధారంగా పరిష్కరించుకోవాలి. అనంతరం, మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ మరియు స్ట్రాంగ్ రూమ్‌ను కలెక్టర్ పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కర శర్మ, తహసిల్దార్ సంజీవ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.






## మున్సిపల్ పోలింగ్‌కు సర్వం సిద్ధం

- ఆర్డీవో సూర్యనారాయణ

కోదాడ,ఫిబ్రవరి 10(వుదయం):

కోదాడ మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్డీవో సూర్యనారాయణ తెలిపారు. పట్టణంలోని సీసీఆర్ విద్యానిలయం పంపిణీ కేంద్రం నుంచి మంగళవారం ఎన్నికల అధికారులు పోలింగ్ సామాగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 491 మంది సిబ్బంది పీఓ, ఏపీఓ, ఓపీఓలుగా విధుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు సహా అవసరమైన అన్ని సామగ్రితో సిబ్బంది తమకు కేటాయించిన బూతులకు చేరుకున్నట్లు పేర్కొన్నారు.పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా పట్టణంలో సుమారు 200 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణమంతా పోలీసుల పహారాలో ఉందని స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీవో సూర్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎమ్మార్వో వాజిద్ అలీ, కోదాడ టౌన్ సిఐ శివశంకర్, చిలుకూరు ఎస్ఐ హనుమాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన

మౌలిక వసతులు పక్కాగా కల్పించాలి
కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, ఫిబ్రవరి 9:

కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని సీసీ రెడ్డి కాన్వెంట్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం పరిశీలించారు.నేడు జరగనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి లైటింగ్, టాయిలెట్స్, త్రాగునీరు, భోజనం వంటి మౌలిక సదుపాయాలు పూర్తిగా కల్పించాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లను పోలింగ్ కేంద్రాలకు ఎస్కార్ట్ వాహనాలతో తరలించాలని, బ్యాలెట్ బాక్సులు సరిగా ఉన్నాయా లేదా పూర్తిగా తనిఖీ చేసిన అనంతరమే సిబ్బందికి అప్పగించాలని తెలిపారు. అనంతరం తమ్మర బండ పాలెం జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్‌ను కలెక్టర్ సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, త్వరలో జరగనున్న పరీక్షలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ముఖ్యంగా సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లీష్ అంశాల్లో అధిక మార్కులు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసీల్దార్ వజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతోనే రైతులకు భరోసా

మంత్రి తుమ్మల
గండుగులపల్లి ఆయిల్ ఫెడ్-2026 క్యాలెండర్ ఆవిష్కరణ



దమ్మపేట, ఫిబ్రవరి 10 (వుదయం ప్రతినిధి ):

రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును ఉధృతం చేసి, తెలంగాణను దేశానికే ఆయిల్ హబ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం, గండుగులపల్లి లోని మంత్రి నివాసంలో ఆయిల్ ఫెడ్ అధికారులతో కలిసి ఆయిల్ ఫెడ్2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేసే పలు కీలక అంశాలను వెల్లడించారు.ఇతర సంప్రదాయ పంటల కంటే ఆయిల్ పామ్ సాగు అత్యంత లాభదాయకమని, రైతులు ఎకరాకు రూ. లక్ష వరకు నికర ఆదాయం పొందే వీలుందని మంత్రి వివరించారు.సిద్దిపేట జిల్లా నర్మెటలో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలో దీనిని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అలాగే నిజామాబాద్ జిల్లాలోని కేశపూర్ కొత్త యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో ఆయిల్ పామ్ దిగుమతి సుంకాన్ని ఆశించిన రీతిలో పెంచకపోవడం దురదృష్టకరమని, దీనివల్ల స్వదేశీ రైతులకు నష్టం వాటిల్లుతుందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు, సాగు ఖర్చును తగ్గించేందుకు వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని 2026 నుంచి మరింత బలోపేతం చేస్తామని, డ్రిప్ ఇరిగేషన్ కోసం సబ్సిడీలను సక్రమంగా అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ అధికారులు నాగబాబు, కార్తీక్, రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంఘం అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, పైడి వెంకటేశ్వరరావు, కాసాని నాగప్రసాద్, కె.వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల /ఫిబ్రవరి 10, (ఉదయం ప్రతినిధి) :**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల మాత శిశు ఆసుపత్రిని ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యాధికారులతో కలిసి సందర్శించి వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, గర్భిణులు, బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, గర్భిణులు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించడంతో పాటు పోషక ఆహారం, మందులు అందించాలని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, శిశువులకు సమయానుసారంగా అందించవలసిన టీకాలను తప్పనిసరిగా వేయాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, ఇతర సదుపాయాలకు సంబంధించి ప్రతిపాదనలు అందించాలని, అవసరం మేర సమకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**భూ బాధితులకు పరిహారం చెక్కు అందజేత..**

జిల్లాలోని క్యాతనపల్లి మీదుగా చేపట్టిన జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన బాధితులకు పరిహారం అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య తో చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్యాతనపల్లి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన 19 మందికి చెందిన 1 కోటి 32 లక్షలు 70 వేల 382 రూపాయల చెక్కును వెంకటస్వామి, రజిత లకు అందించామని తెలిపారు.



# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- **పరిశీలించిన అదనపు కలెక్టర్, వ్యయ పరిశీలకులు**
- **మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం**
- **పోలింగ్ సామగ్రి పంపిణీ**

**ధర్మపురి, ఫిబ్రవరి 10 (ఉదయం ప్రతినిధి):**

జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపాలిటీలో రెండో సాధారణ ఎన్ని కల నిర్వహణకు అధికార యం త్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.మంగళవారం స్థానిక పంపిణీ కేంద్రంలో పోలింగ్ సామా గ్రి పంపిణీ ప్రక్రియను ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బం ది సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల కు తరలించే సామగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా చిన్న పాటి పొరపాట్లకు తావివ్వకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆదేశించారు. ముఖ్యం గా ఎన్నికల వ్యయ నియంత్రణపై అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలని, నిబంధ నలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవా లని స్పష్టం చేశారు. పోలింగ్ రోజున ఎటు వంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావ రణంలో ఓటు వేసేలా ఏర్పాట్లు ఉండాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివా సరావు,తహసీల్దార్ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నా రు.

# వంద శాతం ఓటింగ్ నమోదే లక్ష్యం



**మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి**

**కలెక్టర్ హనుమంత రావు**

**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 10 (ఉదయం జిల్లా ప్రతినిధి) :**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం (ఈ నెల 11న) జరగనున్న పోలింగ్ ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన చౌటుప్పల్, పోచంపల్లి మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలను సందర్శించి, ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. పంపిణీ కేంద్రాల్లో సిబ్బందికి కేటాయించిన మెటీరియల్, భోజన వసతులు, ఇతర మౌలిక సదుపాయాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు పోలింగ్ సిబ్బందికి ఇచ్చే బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర సామగ్రిని సరిచూసి ఇవ్వాలని, సిబ్బంది కూడా పంపిణీ కేంద్రం వద్దే వాటిని క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులను పోలింగ్ కేంద్రాలకు తరలించే సమయంలో ఖచ్చితంగా ఎస్కార్ట్ వాహనాలను ఉపయోగించాలని స్పష్టం చేశారు. సిబ్బంది కోసం లైటింగ్, తాగునీరు, లంచ్, డిన్నర్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలోని 6 మున్సిపాలిటీల్లో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కావాలని, ఇందుకోసం మంగళవారం రాత్రికే పోలింగ్ కేంద్రాల్లో అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్లు ఉదయమే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో 100 శాతం ఓటింగ్ నమోదు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలింగ్ తీరును నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు మరియు ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

- **పోలింగ్ శాతం నివేదికలను సమయానుసారంగా అందించాలి**
- **నేటి పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి**
- **జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్**
- **పోలింగ్ కేంద్రాలకు తరలుతున్న ఎన్నికల సామగ్రి పరిశీలన**





**కామారెడ్డి, ఫిబ్రవరి 10 (ఉదయం):**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో బుధవారం జరగనున్న పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం లోని ఏఎంసీ గోడౌన్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు. కామారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద, ఎల్లారెడ్డి మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాట్లు సజావుగా సాగుతున్నాయని తెలిపారు.పోలింగ్ ప్రక్రియ నిరంతరాయంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల అధికారులు ఎన్నికల సామగ్రిని సకాలంలో, సురక్షితంగా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది సమన్వయంతో పని చేసి ఎన్నికలను విజయవంతం చేయాలని సూచించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన మౌలిక వసతులు అన్ని పోలింగ్ కేంద్రాల్లో కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు నిర్వహించేందుకు యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పోలింగ్‌కు సంబంధించి సిబ్బందితో పాటు ఎన్నికల సామగ్రిని బస్సుల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే తక్షణమే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ సామగ్రిని చెక్‌లిస్ట్ ఆధారంగా పరిశీలించుకోవాలని, పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అనంతరం అవసరమైన అన్ని వస్తువులు తమ వద్ద ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని ఆదేశించారు. రిజర్వ్ కౌంటర్, స్పెషల్ కౌంటర్లలో పోలింగ్‌కు సంబంధించిన బ్యాలెట్ పేపర్లు, ఫారాలు, కవర్లు తదితర సామగ్రిని సరిచూసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ అనంతరం జోనల్ అధికారులు రూట్ వారీగా పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు పంపించడంలో సహకరిస్తారని తెలిపారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, పోలింగ్ ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటుందని, పోలింగ్‌కు ముందు మాక్ పోలింగ్ నిర్వహించాలని సూచించారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు తమ కేంద్రాలకు తరలివెళ్లే సమయం నుంచి కౌంటింగ్ పూర్తి చేసి రిసెప్షన్ కేంద్రానికి చేరుకునే వరకు అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.పోలింగ్ సిబ్బందికి అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజన వసతులు, బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్దన్, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో 49 వార్డులు, 152 పోలింగ్ కేంద్రాలు
పురుషులు 48389
స్రీలు 50907
టీజీ 17
మొత్తం 99,313

ఎల్లారెడ్డిలో 12 వార్డులు, పోలింగ్ కేంద్రాలు 24,
పురుషులు 6321
స్రీలు 6943
టీజీ 1
మొత్తం 13,265

బాన్సువాడలో 19 వార్డులు, 39 పోలింగ్ కేంద్రాలు
పురుషులు 11578
స్రీలు 12599
టీజీ 11
మొత్తం 24,188

బిచ్కుందలో 12 వార్డులు, పోలింగ్ కేంద్రాలు 24
పురుషులు 6201
స్త్రీలు 6556
టీజీ 2
మొత్తం 12,759

మొత్తం 92 వార్డులు, 239 పోలింగ్ కేంద్రాలు.
పురుషులు 72489
స్త్రీలు 77005
ఇతరులు 31
మొత్తం 1,49,525.

# బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

- **ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వర్ధన్నపేట/నర్సంపేట, ఫిబ్రవరి 10 (ఉదయం ప్రతినిధి) :**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం రోజున పరిశీలించారు. వర్ధన్నపేట ఎన్నికలకు సంబంధించి వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో, నర్సంపేట మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలు సజావుగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రి క్రమబద్ధంగా అందేలా చూడాలని ఆదేశించారు. ప్రతి బ్యాలెట్ బండిల్ పై సీల్, అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లు, ఎన్నికల సామగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక సదుపాయాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా, ఎన్నికల సంఘం నిబంధనలను తూచ తప్పకుండా పాటిస్తూ, చెక్లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సామగ్రి అందిందా లేదా జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. సిబ్బంది నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులకు అప్పగించారు. అలాగే, పోలింగ్ సామగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను తరలించే సమయంలో సాయుధ పోలీసు బందోబస్తు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన సందర్భంలో వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ క్షేత్ర స్థాయిలో వర్ధన్నపేట, నర్సంపేట లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హరిత పోలింగ్, వ్యర్థాలను రియూజ్ చేస్తూ ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలకు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం జిల్లాలో జరగనున్న వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువైందని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు విలువైన తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు. నర్సంపేటలో 60, వర్ధన్నపేటలో 20 మొత్తం 80 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్ధన్నపేటలో సుమారు 10 వేల మంది, నర్సంపేటలో సుమారు 40 వేల మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. పోలింగ్ శాతాన్ని పెంచే లక్ష్యంతో నర్సంపేటలో 2, వర్ధన్నపేటలో 2 ప్రత్యేక పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో ఒకటి గ్రీన్ పోలింగ్ బూత్ కాగా, మరొకటి మున్సిపాలిటీ పరిధిలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, శానిటేషన్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ విధానంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ బూత్ ఏర్పాటు.చేసినట్లు చెప్పారు.అదేవిధంగా ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ పోలింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. ఎన్నికల్లో విధులు నిర్వహించడానికి ఆర్వో, ఏఆర్ఓ, పిఓ, ఏపీఓల తో పాటు పోలీసు సిబ్బంది సుమారు 550 మంది సిబ్బందిని నియమించామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కెమెరాలు 80 వరకు ఏర్పాటు చేశామని, పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ పత్రాలను భద్రపరచడానికి ప్రత్యేక గదులు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం పర్యవేక్షించేందుకు వాహనాలను సిద్ధం చేశామని, పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించడానికి ఓటర్లు, అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీఓ సుమా, డిబిసిడిఓ పుష్పలత, మునిసిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, తహసీల్దార్ విజయ్ సాగర్, ఎంపిడిఓ వెంకట రమణ, సంబంధిత ఎన్నికల అధికారులు, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం



**పరకాల టౌన్, ఫిబ్రవరి 10 (ఉదయం ప్రతినిధి) :**

పురపాలక ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. జిల్లాలోని పరకాల పురపాలక సంఘంలోని 22 వార్డులకు బుధవారం పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం పరకాల లోని గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ కోసం డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద పోలింగ్ మెటీరియల్ తీసుకొని సరి చూసుకుంటున్న ఎన్నికల సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి ఎంతమంది పిఓలు, ఏపీవోలు ఓపివోలు, మైక్రో అబ్జర్వర్లు హాజరు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమును పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపునకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ సంబంధించిన ఏర్పాట్లను గురించి జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ప్రొజెక్టర్ స్క్రీన్ పెట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీలోని 22 వార్డు స్థానాలకు 44 పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. పోలింగ్ సామగ్రితో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బస్సులలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో రవీందర్, టిపిఓ సుష్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**పోలింగ్ సామగ్రి పంపిణీని పరిశీలించిన సిపి..**

నేడు జరిగే మున్సిపల్ నేపథ్యంలో పరకాల మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పరకాల మండల కేంద్రం లోని ప్రవైయిట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ సామగ్రి పంపిణీ జరుగుతున్న తీరుపై పోలీస్ సంబంధిత అధికారులను వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఇదే కళాశాలలో ఏర్పాటు ఎన్నిక లెక్కింపు కేంద్రాలతో పాటు, బ్యాలేట్ బాక్స్‌లను భద్రపరిచే స్ట్రాంగ్ రూంలను పోలీస్ కమిషనర్ అడిషినల్ కలెక్టర్ రవితో కలసి పరిశీలించారు. ముఖ్యంగా ఓట్ల లెక్కింపు జరిగే కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్లపై పోలీస్ సంబంధిత రెవేన్యూ అధికారులకు పలు సూచనలు చేయగా, లెక్కింపు సజావుగా కోనసాగేందుకు తీసుకోవాల్సిన ముందస్తూ జాగ్రత్త చర్యలపై పోలీస్ కమిషనర్ పర్కాల ఏసిపి సతీస్ బాబుకు అదేశాలు జారీచేసారు. అదే విధంగా బ్యాలెట్ బాక్స్‌లను భద్రపర్చే స్ట్రాంగ్ రూంలను సైతం పోలీస్ కమిషనర్ పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. రేపు జరిగే ఎన్నికలను సజావుగా, ప్రశాంతవంతమైన వాతవరణం నిర్వహించేందుకుగా అధికారులందరు సన్నద్ధం కావాలని, ఎవరైన ఎన్నికల నియమాలను అత్రికమించకుండా జాగ్రత్త పడాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను అదేశించారు. పోలీస్ కమిషనర్ వెంట స్థానిక ఆర్డీఓ నారయణ, ఏసిపి నాగయ్య, ఇన్‌స్పెక్టర్లు క్రాంతి కుమార్, రంజిత్ కుమార్, ఎస్.ఐ అశోక్ కూమార్‌తో ఇతర పోలీస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్**

**పరకాలలో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలన**





# ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- **కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి**
- **మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**

**పెద్దపల్లి, ఫిబ్రవరి10 (ఉదయం ప్రతినిధి) :**

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ , మంథనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రామగుండం లోని సరస్వతి శిశు మందిర్, లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. అర్బన్ లోకల్ బాడీస్ కు రెండవ సాధారణ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరుగుతున్నాయని, మన జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు పోలింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సంబంధిత మున్సిపాలిటీలలో ఏర్పాటు చేశామని, ప్రతిచోట పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకొని పోలింగ్ సామాగ్రిని ప్రశాంతంగా తీసుకుంటున్నట్లు తెలిపారు. రామగుండంలో ఏకగ్రీవమైన ఒక డివిజన్ మినహాయించి జిల్లాలోని మిగిలిన 123 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయని, దాదాపు 470 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం నందు వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నామన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది అవసరమైన సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ, ఆర్డీవోలు గంగయ్య, సురేష్,మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, రమేష్, మనోహర్,సంబంధిత తదితరులు పాల్గొన్నారు.

# అధికారం అడ్డం పెట్టుకుని ఎవరినీ ఇబ్బంది పెట్టలేదు



- **ధర్మపురి అభివృద్ధే మా ధ్యేయం**
- **నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేసిన దొరలు**
- **ఓటమి భయంతోనే గులాబీ నేతల అసత్య ప్రచారం**
- **మున్సిపల్ ఎన్నికల తర్వాత సిరిసిల్ల లెక్క తేలుస్తా**
- **కేటీఆర్‌కు మంత్రి అడ్లూరి వార్నింగ్**

**ధర్మపురి, ఫిబ్రవరి 10 (ఉదయం ప్రతినిధి):**

రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధిగా,అంబేద్కర్ వారసు డిగా చట్టానికి లోబడే పనిచేస్తున్నాను.. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎవరినీ ఇబ్బంది పెట్టే సంస్కృతి నాది కాదు. కానీ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు, అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్ని నరకయాతన అనుభవించారో రాష్ట్రమంతా తెలుసు అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నిప్పులు చెరిగారు. సోషల్ మీడి యాలో పోస్ట్ పెట్టాలంటేనే ప్రజలు వణికిపోయేలా నియంతృత్వ పాలన సాగించారు.మరి నేడు అధికార దుర్వినియోగం గురించి ఆ నేతలు మాట్లాడటం హాస్యాస్పదం అని మండిపడ్డారు. ముఖ్య మంత్రి ముందు నోరు విప్పని కొప్పుల ధర్మపురి ఎమ్మెల్యేగా గెలిచిన కొప్పుల ఈశ్వర్ మంత్రిగా ఉండి కూడా నియోజకవ ర్గానికి చేసిందేమీ లేదని అడ్లూరి ధ్వజమెత్తారు కానీ,నేను గెలిచిన కొద్ది కాలంలోనే సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి నైట్ కాలేజీని పునఃప్రారంభిం చాను.ఐటీఐ, డిగ్రీ కాలేజీ,రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కు అడుగులు వేశాను అని స్పష్టం చేశారు.కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల తర్వాత సిరిసిల్లకు వస్తా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. ముఖ్య మంత్రిపై ఇష్టానుసారం మాట్లాడ టం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం. గతంలో సిద్దిపేట వస్తానన్నాను, వచ్చాను.ఇప్పుడు చెబుతున్నా మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత తప్పకుండా సిరిసిల్లకు వస్తా. అక్కడ జరిగిన అక్రమాల చిట్టా విప్పుతా. భార్యా భర్తల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన చరిత్ర ఉన్న కేటీఆర్, ఇవాళ నీతులు మాట్లాడటం విడ్డూరంగా ఉంది అని ఎద్దేవా చేశారు. సంక్షేమంలో కాంగ్రెస్ ముద్రబీఆర్ఎస్ పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, తాము రాగానే 700 కుటుంబాలకు కార్డులు ఇచ్చామని మంత్రి వివరించారు.రుణమాఫీ 542 కుటుంబాలకు రూ. 4కోట్ల ప్రయోజనం.ఉచిత విద్యుత్ 2,783 కుటుంబాలకు 200 యూనిట్ల లోపు బిల్లుల మాఫీ.అభివృద్ధి రూ.24 కోట్లతో గోదా వరి నీటి శుద్ధి పనులు, కమ్యూ నిటీ హాళ్ల నిర్మాణం. సాగునీరు ఎండిపోతున్న పంటలను కాపా డటా నికి సీఎంను బ్రతిమలాడి సాగునీరు తెచ్చాను.చేతి గుర్తుకే ఓటు వేయండి.మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయం తోనే బీఆర్ఎస్ తనపై తప్పుడు వీడి యోలతో బురద జల్లుతోందని మంత్రి అన్నారు. ధర్మపురి సంపూ ర్ణ అభివృద్ధి చెందాలంటే మున్సి పాలిటీ లోని 15 వార్డుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్యాంకు ఖాతాదారులకు ఈకేవైసీపై అవగాహన

**జన్నారం, వుదయం**



జన్నారం మండలం రోటి గూడ గ్రామంలో కేవైసీ పై ఆర్బీఐ కౌన్సిలర్ వేల్పుల రవీందర్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారుల భద్రత కోసం సైబర్ మోసాల బారిన పడకుండా ఆర్బీఐ పలువిధాలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ప్రతి బ్యాంక్ ఖాతాదారుడు కేవైసీ పూర్తిగా అలాగే సరైన సమయంలో అప్డేట్ చేసుకోవడం తప్పనిసరి అని తెలిపారు. బ్యాంకు ఖాతా నిజమైన వ్యక్తిదేనా అనే విషయాన్ని నిర్ధారించేందుకు చేసే ప్రక్రియని కేవైసీ అంటారని వివరించారు. ఇందులో ఆధార్, పాన్, ఫోటో, చిరునామా, మొబైల్ నెంబర్ వంటి వివరాలు ఉంటాయని తెలిపారు. బ్యాంకు ఖాతా తెరిచేటప్పుడు ప్రతి బ్యాంక్ వేరువేరుగా వెరిఫికేషన్ చేయడం తప్పనిసరని ఒకసారి కేవైసీ చేస్తే సరిపోతుందని అన్నారు. ఈ కేవైసీలో సెంట్రల్ కేవైసీ ఒకసారి చేస్తే 14 అంకెల సీకేవైసీ నెంబర్ వస్తుందని ఇది ఏ బ్యాంకులో అయినా ఉపయోగపడుతుంద ని వివరించారు. ఒకవేళ చిరునామా కాని మొబైల్ నెంబర్ మారినప్పుడు గాని కొన్ని సంవత్సరాల తర్వాత గాని ఆర్.బి.ఐ నిబంధనల ప్రకారం రీ కేవైసీ తప్పనిసరని సూచించారు. కేవైసీ చేయించడం వల్ల బ్యాంకు ఖాతా సురక్షితంగా ఉంటుందని అలాగే మొబైల్ బ్యాంకింగ్ సేవలు, పెన్షన్, సబ్సిడీ, ప్రభుత్వ పథకాల డబ్బులు సకాలంలో ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. దీనివల్ల సైబర్ మోసాలు, నకిలీ ఖాతాలు తగ్గి మీ డబ్బుకు పూర్తి భద్రత లభిస్తుందని వివరించారు. ఒకవేళ కేవైసీ పూర్తిగా లేకపోతే ఏటీఎం సేవలు, యూపీఐ సేవలు నిలిచిపోతాయని అలాగే ప్రభుత్వ డబ్బులు ఖాతాలోకి రాకపోవచ్చు అని బ్యాంకు ఖాతా కూడా తాత్కాలికంగా ఫ్రీజ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. సైబర్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే మీ ఏటీఎం, పాస్ బుక్, చెక్ బుక్ అలాగే ఓటిపి ఎవరికి ఇవ్వకూడదని, మీ ఖాతాలో డబ్బులు వేసి తీసుకుని ఇస్తే మీకు కమిషన్ ఇస్తామని అన్న మాటలు నమ్మకండి అని, అపరిచితుల కోసం మీ ఖాతా ఉపయోగించవద్దని సూచించారు. అలాగే కేవైసీ పేరుతో వచ్చే ఫోన్ కాల్స్ అసలు నమ్మకూడదు అని బ్యాంక్ ఎప్పుడు ఫోన్ ద్వారా కేవైసీ చేయదని తెలిపారు. మీ డబ్బులు మీ చేతుల్లో ఉండాలంటే కేవైసీ ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని తెలిపారు.

# దేవునిపల్లి శివాలయంలో స్వాములకు బిక్ష ఏర్పాటు

**కామారెడ్డి, వుదయం:**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామ శివాలయంలో మంగళవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ అర్చకులు శశికాంత్ శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. ఈ సందర్భంగా శివునికి ప్రత్యేకంగా అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. పూజల అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. అనంతరం శివ స్వాములకు పార్శి పద్మ శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో బిక్షను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివభక్త కమిటీ అధ్యక్షులు గూడెల్లి వెంకటరమణ, ఉపాధ్యక్షులు చిన్నోల్ల గోపాల్ రావు, నీలం రాజలింగం, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించాలి.. డిఎంహెచ్వో ఎస్ అనిత

**జన్నారం, వుదయం**



జన్నారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అలాగే ఉప కేంద్రంలోని వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత అన్నారు. మంగళవారం నాడు జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా సందర్శించి వైద్యులు వైద్య సిబ్బందితో వైద్య ఆరోగ్య కార్యక్రమాల పైన సమీక్ష నిర్వహించారు .ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు మరియు వ్యాక్సినేషన్ కార్యక్రమము వ్యాక్సిన్ నిలువలను ప్రతి బుధవారము శనివారము వ్యాక్సినేషన్ కార్యక్రమాలను వందశాతం పూర్తి చేయాలని, సరైన సమయంలో టీకాలు అందించాలని ఆదేశించారు. అదేవిధంగా వైద్య ఆరోగ్య కార్యక్రమాల టార్గెట్లపై వైద్య సిబ్బందితో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఉప కేంద్రం పరిధిలో వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని వారికి కేటాయించిన గ్రామాలలో సందర్శనలు చేయాలని ఇంటింటికి తిరిగినప్పుడు తల్లులు గర్భవతులు వృద్ధులు, చిన్న పిల్లలతో మాట్లాడడం వారికి వైద్య ఆరోగ్య కార్యక్రమాల గురించి తెలియజేయాలని, అలాగే ముఖ్యంగా వాతావరణ మార్పులతో వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని కీటక జనిత వ్యాధులైన దోమలు కుట్టడం ద్వారా వచ్చే మలేరియా డెంగ్యూ చికెన్ గునియా లాంటివి ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, గ్రామపంచాయతీ సర్పంచుల సహకారంతో ముందస్తు చర్యల్లో భాగంగా పరిసరాల పరిశుభ్రత పైడే పాటించడము చేయాలని, అదేవిధంగా అసంక్రమణ వ్యాధుల్లో భాగంగా జీవనశైలిలో మార్పుల ద్వారా వచ్చే వ్యాధులు 30 సంవత్సరముల పైబడిన వారందరికీ పరీక్షలు చేయాలని డయాబెటిస్ రక్తపోటు బిపి క్యాన్సర్ లాంటివి తొందరగా గుర్తించడము చికిత్సలు అందించడం అవగాహన కలిగించడం చేయాలని అదే విధంగా క్షయ నియంత్రణలో భాగంగా మారుమూల ప్రాంతాలలో మొబైల్ ఎక్స్రే ద్వారా పరీక్షలు చేస్తున్నట్లు తెలియజేశారు ముఖ్యంగా ఆరోగ్య అవగాహన శిబిరాలను పెట్టాలని సూచించారు.మారుమూల ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయా లని ఆదేశించారు. వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉమశ్రీ, వైద్య సిబ్బంది సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు, డిపిఓ ప్రశాంతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మైనారిటీ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన నోడల్ ఆఫీసర్

**కామారెడ్డి, వుదయం:**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల మైనారిటీ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల కేంద్రాన్ని మంగళవారం కామారెడ్డి జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం సందర్శించారు. పరీక్షలు జరుగుతున్న తీరును సీసీ కెమెరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇంతియాజ్ అలీ, సిబ్బందిని ప్రశంసించారు.

# మహబూబ్ నగర్ లో రైతు పొలంబడి

**రాయపర్తి వుదయం:**




మహబూబ్ నగర్ గ్రామంలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, హైదరాబాద్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హొన్నప్పగౌడ ఆధ్వర్యంలో రైతు పొలంబడి కార్యక్రమం మహబూబ్నగర్ గ్రామంలో నిర్వహించారు. రైతులకు లింగాకర్షక బుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ శంకర్ గారు మాట్లాడుతూ వ్యవసాయం లో సమగ్ర సస్య రక్షణ పద్ధతులైన లోతు దుక్కులు, ఎర పంటలు, లింగకర్షక బుట్టల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శ హొన్నప్ప గౌడ మొక్కజొన్న పంట ను ఆశించు పురుగులు తెగుళ్ల గురించి చెప్పి వాటిని ఎలా నివారించాలి అనే విషయాన్ని కూడా చెప్పారు. గ్రామ సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ కోసం నిర్వహించబడే ఈ పొలం బడి కార్యక్రమాన్ని ఉపయోగించుకొని సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్ రెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసమే ఆయుధం:

## మీపై మీరు నమ్మకం ఉంచితే, ఏ లక్ష్యమైనా సాధించవచ్చు..




వెంకట్ రెడ్డి దీక్ష కళాశాలలో నిర్వహించిన వీడ్కోలు సంబరాలు అంబరాన్నే అంటింది ఇందులో భాగంగా దీక్షా కళాశాలలో రెండు సంవత్సరాలు చదువు పూర్తిచేసుకుని మొదటి సంవత్సరం విద్యార్థుల నుండి ఘనంగా వీడ్కోలు పొందారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గారైన సిహెచ్.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు రెండు సంవత్సరాలలో మన కళాశాలలో నేర్చుకున్న క్రమశిక్షణను చదువును తమ యొక్క లక్ష్యాన్నికి వాడుకోవాలని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో దీక్షా కళాశాల డైరెక్టర్ ప్రమోదరావు, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని సంబరాన్ని విజయవంతం చేశారు.

# పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన సిపి

**హనుమకొండ, వుదయం:**



నేడు జరిగే మున్సిపల్ నేపథ్యంలో పరకాల మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పరకాల మండల కేంద్రంలోని ప్రైవైట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ సామగ్రి పంపిణీ జరుగుతున్న తీరుపై పోలీస్ సంబంధిత అధికారులను వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఇదే కళాశాలలో ఏర్పాటు ఎన్నిక లెక్కింపు కేంద్రాలతో పాటు, బ్యాలెట్ బాక్స్లను భద్రపరిచే స్ట్రాంగ్ రూంలను పోలీస్ కమిషనర్ అడిషినల్ కలెక్టర్ రవితో కలసి పరిశీలించారు. ముఖ్యంగా ఓట్ల లెక్కింపు జరిగే కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్లపై పోలీస్ సంబంధిత రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేయగా, లెక్కింపు సజావుగా కొనసాగేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై పోలీస్ కమిషనర్ పర్కాల ఏసిపి సతీస్ బాబుకు అదేశాలు జారీచేసారు. అదే విధంగా బ్యాలెట్ బాక్స్లను భద్రపర్చే స్ట్రాంగ్ రూంలను సైతం పోలీస్ కమిషనర్ పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. రేపు జరిగే ఎన్నికలను సజావుగా, ప్రశాంతవంతమైన వాతవరణం నిర్వహించేందుకుగా అధికారు లందరు సన్నద్దం కావాలని, ఎవరైన ఎన్నికల నియమాలను అతిక్రమించకుండా జాగ్రత్త పడాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను అదేశించారు. పోలీస్ కమిషనర్ వెంట స్థానిక ఆర్డీఓ నారయణ, ఏసిపి నాగయ్య, ఇన్స్పెక్టర్లు క్రాంతి కుమార్, రంజిత్ కుమార్, ఎస్.ఐ అశోక్ కూమార్తో ఇతర పోలీస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

# ఖమ్మం తెలంగాణ భవన్ లో

## బి ఆర్ ఎస్ మీడియా సమావేశం

**ఖమ్మం, వుదయం**



అభివృద్ధి చేసిన బి.ఆర్.ఎస్ ఒకవైపు.. వంచన చేస్తున్న కాంగ్రెస్ మరోవైపు: మంత్రుల అరాచకాలను ఎండగట్టిన బి.ఆర్.ఎస్ నేతలు మ ఖమ్మం గడ్డపై కాంగ్రెస్ 'రాక్షస' రాజకీయం.. అభివృద్ధి శూన్యం – అరాచకం అపారం: బి.ఆర్.ఎస్ నిప్పులు!కేసీఆర్ గారి పదేళ్ల అభివృద్ధికి, కాంగ్రెస్ ఇరువై ఐదు నెలల వంచనకు మధ్య తేడాను ప్రజలు గమనించాలి.– జిల్లా అభివృద్ధిపై చెప్పుకోవడానికి ఏమీ లేకనే మంత్రులు అక్రమాలకు, బెదిరింపులకు తెరలేపారు."ఓటు వేయకపోతే బొక్కలో వేస్తాం" అని మంత్రి స్థాయి వ్యక్తి ఓటర్లను బెదిరించడం అత్యంత దారుణం– గతంలో కెసిఆర్ నాయకత్వంలోనీ బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో కందాల ఉపేందర్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులకు రిబ్బన్లు కట్ చేయడం తప్ప, ప్రస్తుత రెవెన్యూ మంత్రి కొత్తగా చేసింది ఏమీ లేదు– పోలీస్, రెవెన్యూ వ్యవస్థలను అడ్డం పెట్టుకుని బి.ఆర్.ఎస్ కార్యకర్తలను, నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు– కాంగ్రెస్ ఏజెంట్లుగా మారుతున్న అధికారులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నాం; వారిని తక్షణమే విధులనుంచి తప్పించాలి. ఓటమి భయంతోనే రాత్రికి రాత్రే ప్రలోభాలు పెట్టి పార్టీలో చేర్చుకుంటున్నారు. సి.పి.ఎం మద్దతుతో బి.ఆర్.ఎస్ ఘనవిజయం ఖాయంమీడియా సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, "గత పది నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న వంచనను, అధికార పార్టీ నేతల అక్రమాలను ఎండగడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు నేడు ఘాటుగా స్పందించారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అద్భుతమైన అభివృద్ధికి, ప్రస్తుత కాంగ్రెస్ అరాచక పాలనకు మధ్య ఉన్న తేడాను గమనించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ జిల్లాలో ముగ్గురు మంత్రులు తాము చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక నిస్సహాయ స్థితిలో ఉన్నారని బి.ఆర్.ఎస్ నేతలు విమర్శించారు. ఓటమి భయంతో పోలీసు మరియు రెవెన్యూ యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని బి.ఆర్.ఎస్ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. రాత్రికి రాత్రే ప్రలోభాలకు గురిచేస్తూ నాయకులను పార్టీలో చేర్చుకోవడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ఒక మంత్రి, "ఓటు వేయకపోతే బొక్కలో వేస్తాం" అంటూ ఓటర్లను, ప్రతిపక్ష నేతలను బహిరంగంగా బెదిరించడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని విమర్శించారు. "ఇదేనా మీరు నేర్చుకున్న సంస్కృతి?" అని మంత్రులను నిలదీశారు.గతంలో కేసీఆర్ గారి కేబినెట్‌లో పనిచేసిన మంత్రులు నేడు వ్యవస్థలు ధ్వంసమయ్యాయని మాట్లాడటం హాస్యాస్పదమని పేర్కొన్నారు. "అనాడు భక్త రామదాసు ప్రాజెక్టు కట్టింది మీరు కాదా? అప్పుడు వ్యవస్థలు పని చేయలేదా?" అని ప్రశ్నించారు. పాలేరులో మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి తెచ్చిన జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజ్, నర్సింగ్ కాలేజీలకు ఇప్పుడు రిబ్బన్లు కట్ చేయడం తప్ప, ఈ మంత్రులు జిల్లాకు కొత్తగా తెచ్చింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో ప్రజలను మభ్యపెడుతూ మధిర పట్టణాన్ని 'మినీ సింగపూర్' చేస్తామన్న మాటలు కోటలు దాటుతున్నాయి కానీ, క్షేత్రస్థాయిలో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి. అసమర్థ పాలనను కప్పిపుచ్చుకోవడానికి అబద్ధపు హామీలతో కాలం వెళ్లదీస్తున్నారు.రెవెన్యూ మంత్రి స్వయంగా ఉద్యోగ సంఘాల నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, వార్డుల వారీగా ఓట్ల సమీక్ష చేయడంపై బి.ఆర్.ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ కాంగ్రెస్ ఏజెంట్లుగా మారుతున్న అధికారులపై జిల్లా కలెక్టర్ కు మరియు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్నట్లు ప్రకటించారు. అటువంటి అధికారులను వెంటనే ఎన్నికల విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ప్రజాబలం ముందు పోలీసు బలగం పనిచేయదు. డబ్బుతో కొనుగోలు చేసి గెలవాలని చూస్తున్న కాంగ్రెస్ కు ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో తదితరులు పాల్గొన్నారు.

# బస్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**హనుమకొండ టౌన్, వుదయం:**




పర్వతగిరి ప్రాంతంలో జరిగిన పాఠశాల బస్సు ప్రమాదం నేపథ్యంలో సీపీ ఆదేశాల మేరకు హన్మకొండ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ ఆధ్వర్యంలో మంగళవారం స్కూల్ బస్ డ్రైవర్ల కు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం సేవించి వాహనము నడిపితే కఠినం వ్యవహరిస్తామని ఇన్స్ స్పెక్టర్ పేర్కొన్నారు.

# అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి రంగా రూప

**మధిర, వుదయం**



21 వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న రంగా రూప ప్రజల మన్ననలు పొందుతున్నారు.సామాన్య ప్రజలతో మమేకమై,ప్రతి ఇంటిని కలుస్తూ సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తున్న రంగా రూపకి వార్డు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ప్రచారంలో భాగంగా ప్రజల ఆశీర్వాదం కోరుతూ, నన్ను ఆశీర్వదించండి.గెలిపిస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాను అని హామీ ఇస్తూ ప్రజల హృదయాలను గెలుచుకుంటున్నారు.వార్డు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, మహిళలు, యువతకు అవకాశాలు, పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ వంటి అ ంశాల కు ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేయడంతో రంగా రూప ప్రచారానికి భారీ స్పందన లభిస్తోంది. ఒకసారి అవకాశం ఇస్తే మున్సిపాలిటీని అభివృద్ధి చేసి నమ్మకం నిలబెట్టుకుంటాను అన్నారు.ప్రజల నమ్మకం,విస్తృత మద్దతుతో రంగా రూప గెలుపే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు.

# సాయిస్ఫూర్తి విద్యార్థుల ప్రతిభ

## బీటెక్ మూడో సంవత్సరం ఫలితాల్లో అగ్రస్థానం

**సత్తుపల్లి, వుదయం**



జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్ తాజాగా ప్రకటించిన బీటెక్ మూడో సంవత్సరం తుది పరీక్షా ఫలితాల్లో బి గంగారం సాయిస్ఫూర్తి స్వయం ప్రతిపత్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచారు. వివిధ ఇంజనీరింగ్ విభాగాల్లో విద్యార్థినీ–విద్యార్థులు అధిక మార్కులు సాధించి కళాశాల ప్రతిష్ఠను మరోసారి చాటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి తెలిపారు. ఈఈఈ : విభాగంలో తాటి విశాల్ హర్షవర్ధన్ రావు 71 శాతం, సురోజు శ్రీకర్ 70 శాతం, కందుకూరి పద్మభూషణ్ 70 శాతం మార్కులు సాధించారు. ఈసీఈ: విభాగంలో వేముల రమ్య 85 శాతం, ఎర్ర ధన్యశ్రీ 82.5 శాతం, గోదా పూజిత 81 శాతం మార్కులతో ప్రతిభ చూపారు. సీఎస్ఈ విభాగంలో అచ్చే దుర్గాదీక్షిత 90.5 శాతం మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబర్చగా, షేక్ ఇసుబ్ అలియా 87.5 శాతం, ఉప్పల శరణ్య, మల్లెల్లి రేణుక, రెడ్డి కావ్యాంజలి చెరో 87 శాతం మార్కులు సాధించారు. సీఎస్ఈ – ఏఐ & ఎంఎల్ విభాగంలో మహమ్మద్ రజియా 80.5 శాతం, కాందూరి లక్ష్మి ప్రియ 80 శాతం, గుంట్రు రవీంద్ర, జంగాల హిమజ చెరో 79.5 శాతం మార్కులు సాధించారు. ఏఐ & డీఎస్ విభాగంలో అమరవరపు మాధురి 84 శాతం, కారుమూరి ప్రణయ్ వెంకటసాయి, ముచ్చర్ల హేమంత్ సాయి సుబ్రహ్మణ్యం చెరో 83 శాతం, మల్కాపురం నవీన్ కుమార్ 81.5 శాతం మార్కులు సాధించారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్, ప్రముఖ పారిశ్రామికవేత్త, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, విపాసన విద్యా ట్రస్టీ బండి అన్విద వర్చువల్‌గా మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రుల సమిష్టి కృషే ఈ విజయానికి కారణమని పేర్కొంటూ అభినందించారు.కళాశాల కార్యదర్శి మరియు ప్రతినిధి దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విద్యలో పరీక్షలు విజయానికి ఒక దశ మాత్రమేనని, నిరంతర కృషి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ పాముల శేఖర్ బాబు, ఉప ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ యాకూబ్, వివిధ విభాగాధిపతులు విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు

# 12,13 తేదీలలో కంప్యూటర్ సైన్స్ జాతీయ సదస్సు!




**కాజీపేట, వుదయం:**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (ఆటోనమస్), హనుమకొండలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12, 13 తేదీలలో రెండు రోజుల నేషనల్ సెమినార్ నిర్వహించనున్నామని కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి అన్నారు. సెమినార్ కన్వీనర్ డా. డి. సురేష్ బాబు మాట్లాడుతూ"సెక్యూరింగ్ ది డిజిటల్ ఫ్యూచర్: సైబర్ సెక్యూరిటీ అండ్ డేటా ప్రైవసీ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్" అంశంపై జరగనున్న ఈ సెమినార్ డిజిటల్ యుగంలో ఉన్నత విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న సైబర్ ముప్పులు, డేటా గోప్యత సమస్యలు, సమాచారం భద్రత మరియు నైతిక బాధ్యతలపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలుస్తుందనీ, ఈ జాతీయ సదస్సులో విద్యార్థులు, అధ్యాపకులు, కంప్యూటర్ సైన్స్ పరిశోధకులు, ఔత్సాహికులు డిజిటల్ వేదికలను సురక్షితంగా వినియోగించేందుకు అవసరమైన నైపుణ్యాలు, ఉత్తమ ఆచరణలను తెలుసుకునే అవకాశం ఈ సెమినార్ ద్వారా లభించనుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కంప్యూటర్సైన్స్ విభాగ అధ్యాపకులు బి. స్వర్ణలత, డా. పి. ప్రతిభ, టి. అరుణ, పి. భారతి, ఎం. శ్రీదేవి, కె. సరిత, డి.దివ్య మొదలగు వారు పాల్గొన్నారు. వీరు నేషనల్ సెమినార్ నిర్వహణ బాధ్యతలు చేపట్టనున్నారని నిర్వాహకులు తెలియజేశారు.

# మొండికుంట టూ అశ్వాపురంలో ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న 7 కేజీల గంజాయి పట్టివేత

**పినపాక, వుదయం**



ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్, ఈఎస్ కె.తిరుపతి ఆదేశాల మేరకు ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై సిహెచ్.శ్రీహరి మరియు సిబ్బంది కలిసి మొండికుంట నుంచి అశ్వాపురం వెళ్ళే దారిలో కేవీర్ ఫంక్షన్ హాల్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న ఒక ద్విచక్ర వాహనం ను ఆపి తనిఖీ చేయగా దానిలో 7 కేజీ ల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయి ని ఏ1) బడేటి వెంకటేష్ సన్నాఫ్ క్రిష్ణ ర్/ఓ తెల్లబెల్లి (సూర్యాపేట జిల్లా),ఏ 2) మోరుబోయిన గోపయ్య ఎస్/ఓ నాగరాజు ర్/ఓ వెంగనాయకుని పాలెం(కృష్ణా జిల్లా) ఏపీ లు ఒడిశా రాష్ట్రం లోని మల్కాన్ గిరి నుండి హైదరాబాద్ కు తరలిస్తూ పట్టుబడినారు. తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయిని,1 ద్విచక్ర వాహనం 1 సెల్ ఫోన్ మరియు ఇద్దరు ముద్దాయిలను (వీటి మొత్తం విలువ రూ.4,60,000) మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించడమైనది. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ యంఏ కరీం కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, వీరబాబు లు పాల్గొన్నారు. ఏదైనా గంజాయి కి సంబంధించిన సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు సమాచారం అందించగలరని, మీ వివరాలు గోప్యం గా ఉంచబడతాయి అని ఎస్సై తెలియజేశారు.

# వారపు సంత ప్రచారాన్ని ప్రారంభించిన సర్పంచ్

**కరక గూడెం, వుదయం**



కరకగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మరియు సంబంధిత అధికారుల ఆదేశాల మేరకుపాలక వర్గంలో తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోసర్పంచ్ పోలెబోయిన సుజాత ఉప సర్పంచ్ బుడగం రాము మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ జెండా ఊపి ప్రారంభించారు కార్యక్రమంలో మండల నాయకులు ఎర్ర సురేష్ ,జలగం కృష్ణ , ముంజాల సాయిబాబా వార్డు మెంబర్లు రామకృష్ణ రెడ్డి, మేడి నాగమణి, సారా సాంబయ్య గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# కేబుల్ ఛానళ్లకు మద్దతుగా జేఏసీ ముట్టడి

## పాల్గొన్న టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్ 2843) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య

**హైదరాబాద్ వుదయం:**



తెలంగాణ రాష్ట్రంలో కేబుల్ ఛానళ్లపై జరుగుతున్న కక్షపూరిత, వివక్షపూరిత చర్యలకు నిరసనగా కేబుల్ ఛానల్ జేఏసీ పిలుపు మేరకు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని ఐ&పీఆర్ కార్యాలయం వద్ద భారీ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనలో రాష్ట్రంలోని పలు జర్నలిస్టు సంఘాల నాయకులు, కేబుల్ ఛానల్ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నిరసనలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ మూలస్తంభమని పేర్కొన్నారు. కేబుల్ ఛానళ్లపై ఒత్తిళ్లు, పరిమితులు విధించడం ద్వారా ప్రజల గొంతును నొక్కే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తూ, తక్షణమే ఇలాంటి చర్యలను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడి సోమయ్య, టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్–2843) రాష్ట్ర కన్వీనర్ పాల్గొని కేబుల్ ఛానళ్లకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మీడియాపై కక్ష సాధింపు చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారతాయని, జర్నలిస్టు సంఘాలు ఎట్టి పరిస్థితుల్లోనూ మౌనంగా ఉండవని ఆయన స్పష్టం చేశారు. కేబుల్ ఛానళ్లకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని, అవసరమైతే రాష్ట్వ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరిస్తామని జేఏసీ నేతలు ప్రకటించారు. ఈ ముట్టడి కార్యక్రమం మీడియా హక్కుల పరిరక్షణకు ఒక బలమైన సంకేతంగా నిలిచిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగంగా జరగాలని ఎమ్మెల్యే పాయం ప్రత్యేక అర్చనలు

**పినపాక, వుదయం**



సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. పాయం స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, శాంతి భద్రతలు మరియు నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగంగా జరగాలని ప్రార్థించారు. భక్తులతో కలిసిమెలిసి ఆలయ పరిసరాల్లో సందడి చేస్తూ, సంప్రదాయ పద్ధతిలో స్వామివారి ఆశీస్సులు పొందారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ,కొమురవెల్లి మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని, ప్రజల ఆశయాలను నెరవేర్చేలా సేవ చేయడానికి దేవుడి శక్తి, ధైర్యం ఇవ్వాలని ప్రార్థించానని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, బండారి సాంబశివరావు కుర్రం రవి స్థానిక ఆలయ అర్చకులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే అభిమానంతో అభినందించారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు భద్రతా ఏర్పాట్లు పూర్తి

### అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**



భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికలను శాంతియుతంగా స్వేచ్ఛాయుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ అన్నారు జిల్లా ఎస్పీ సంకీర్త్ ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో పోలీసు అధికారులు, సిబ్బందితో బ్రీఫింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల ప్రాముఖ్యత, విధుల నిర్వహణలో పాటించాల్సిన నియమాలు, సిబ్బంది చేయవలసిన మరియు చేయకూడని అంశాలపై సమగ్రంగా వివరించడం జరిగిందని అన్నారు.భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం 86 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. ఇందులో 26 లోకేషన్స్ ఉన్నాయి. ఎన్నికల భద్రత కోసం 450 మంది పోలీసు సిబ్బందిని నియమించడం జరిగింది. పోలింగ్ సామగ్రిని పటిష్ట ఎస్కార్ట్‌తో తరలించేందుకు 8 రూట్లలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి రెండు రూట్లకు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి తో పాటు స్ట్రైకింగ్ ఫోర్స్, ప్రతి నాలుగు రూట్లకు డీఎస్పీ స్థాయి అధికారి తో పాటు స్ట్రైకింగ్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. అదనంగా స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, సీఐల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, ఎస్ఐల ఆధ్వర్యంలో పెట్రోలింగ్ టీమ్స్, రూట్ మొబైల్ మరియు బ్లూ కోర్ట్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో ఒక అడిషనల్ ఎస్పీ, ముగ్గురు డీఎస్పీలు, పది మంది సీఐలు, 30 మంది ఎస్సైలు, మిగతా పోలీస్ సిబ్బంది ఉన్నారు.ఎన్నికల సందర్భంగా పోలీసుల విధి విధానాలపై స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చినట్లు తెలిపారు. పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా, ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సెల్ ఫోన్లు, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్య నారాయణ, సిఐలు ఆర్ఐ, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భూ అక్రమాలు అక్రమ నిర్మాణాలపై అధికారుల చర్యలు

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**



మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలో భూ అక్రమాలు అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకునే విధంగా అనుమతి పత్రాలతో పాటు భూ పత్రాలను పరిశీలన చేస్తున్నారు దానిలో భాగంగా మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో అనుమతులులేకుండా నిర్మాణ పనులు కొనసాగిస్తున్న భూమిలో అధికారులు పరిశీలించారు మండలకేంద్రంలోని జాతీయ రహదారికి ఆను కొని ఉన్న భూమిలో అక్రమ నిర్మాణం చేపడుతున్నారనే సమాచారం మేరకు అధికారులు పరిశీలించి భూమిలో నుండి చిన్న కాళేశ్వరం పైప్లైన్,పై నుండి హై టెన్షన్ విద్యుత్ తీగలు వెళ్తున్న క్రమంలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని నిర్ధారించి పంచాయతీ కార్యదర్శిని అనుమతులేలా ఇచ్చారంటూ ప్రశ్నించడంతో అనుమతి లేదంటూ సమాధానం ఇవ్వడం తెలిసింది దీంతో పూర్తిస్థాయిలో పరిశీలన జరిపాలని ఆదేశించామని తహసీల్దార్ రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ యూసుఫ్, గ్రామపంచాయతీ కార్యదర్శి కల్పనతో పాటు పలు శాఖల అధికారులు ఉన్నారు. ఇలా ఉంటే అనుమతులు లేకుండా నిర్మాణ పనులు చేపట్టడం ఏంటి అని ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

## పెద్దంపేట గ్రామపంచాయతీ రిజిస్టర్ల తనిఖీ

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**



మహాదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామపంచాయతీ కార్యాలయ రిజిస్టర్ లను ఎంపీఓ భవాని మంగళవారం తనిఖీ నిర్వహించారు గ్రామ పంచాయతీ పరిధిలో గల పల్లె ప్రకృతి వనం వైకుంఠధామం నర్సరీ యొక్క కార్యక్రమాలు సగ్రిగేషన్ షెడ్డు వద్ద నిర్వహించే కార్యక్రమాలు తనిఖీ నిర్వహించరు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్, ఉప సర్పంచ్ గడ్డం రాజు గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి బల్ల సృజన్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తుకు బానిసలైతే భవిష్యత్తు శూన్యం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాధవి లత

**యాదాద్రి భువనగిరి / వుదయం:**




యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, తమ భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత పిలుపునిచ్చారు. మంగళవారం యాదగిరిగుట్టలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా ఎక్సైజ్ శాఖ, యాదాద్రి బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్య నిషేధ చట్టాలు చెడు ప్రభావాలు అనే అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి లత మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నిషేధ చట్టం దేశంలో చాలా పగడ్బందీగా అమలు అవుతోందని, ఇందులో ప్రతి నేరం తీవ్రమైనదిగా పరిగణించబడుతుందని తెలిపారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని, సమాజంలో ప్రతి ఒక్కరూ మత్తు పానీయాల నిషేధంలో బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణుమూర్తి మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వాడకం సమాజంలో చాప కింద నీరులా విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టం కింద నేరం రుజువైతే భారీ జరిమానాలతో పాటు కఠిన శిక్షలు ఉంటాయని, బెయిల్ దొరకడం కూడా చాలా కష్టమని విద్యార్థులకు ఉదాహరణలతో వివరించారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బొమ్మ వెంకటేష్ మాట్లాడుతూ.. అర్హులైన బాధితులకు తమ సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 15100 ను సంప్రదించాలని సూచించారు. అనంతరం న్యాయవాది సాయి శ్రీనివాస్ పీపీటీ ద్వారా చట్టంలోని సెక్షన్లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపులో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామంటూ న్యాయమూర్తి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ కోసం ఇలాంటి సదస్సులు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీహరి, పెంట రమేష్, మీడియేషన్ న్యాయవాది రాజిరెడ్డి, ఎక్సైజ్ సీఐలు రాధా కృష్ణ, దీపికా,వేణుకుమార్, ఎన్ఎస్ఎస్ ఇన్చార్జ్ ఉపేందర్, లెక్చరర్లు మరియు విద్యార్థులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి మృతి దురదృష్టకరం

### బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్

**మక్తల్, వుదయం**



మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు బిజెపి అభ్యర్థి మహదేవప్ప ఆకాల మృతి దురదృష్టకరమని నారాయణపేట జిల్లా బిజెపి అధ్య క్షుడు సత్య యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గెలుస్తానన్న ధీమాతో ఉన్న మహదేవప్ప ఆత్మహత్యకు పాల్పడడం దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. పోలింగ్ కు ఒక్క రోజు ముందు చనిపోవడం బీజేపీకి తీరనిలోటని, ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగంతో బెదిరింపులకు గురై భయంతో మనస్థాపం చెంది ఆత్మ హత్య చేసుకున్నారని అన్నారు. మహదేవప్ప మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు.ఆయన కుటుంబానికి భగవంతుడు ఆత్మస్థైర్యం ఇవ్వాలని ఆకుటుంబానికి బిజెపి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

# ఘంటసాలకు ఘన నివాళి

**నారాయణపేట టౌన్, వుదయం**

నేటి గాయని గాయకులకు స్ఫూర్తి దాయకం ఘంటసాల వెంకటేశ్వర్ రావు అని భగవద్గీతలోని శ్లోకాలను సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యే విదంగా తన సుమధుర కంఠంతో ఆలాపించి భగవద్గీత సారంశాన్ని నలు దిశల చాటిన మహోన్నత గాయకుడు ఘంటసాల అని టివి రేడియో గాయకుడు సంగ నర్సింహులు అన్నారు. మంగళవారం బాలకేంద్రంలో సంగ నర్సింహులు ఆధ్వర్యంలో ఘంటసాల 52వ వర్ధంతి సందర్బంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళర్పించి 2నిమిషాలు అయన ఆత్మ శాంతికి మౌనం పాటించి ఘంటసాల ఆలాపించిన గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి, అథ్లెటిక్స్ కోచ్ హారిక, రామకృష్ణ కళ్యాణి, వసంత్ తదితరులు పాల్గొన్నారు.



## 'మెగా హెల్త్ క్యాంప్' విజయవంతం రోబోటిక్ టెక్నాలజీతో వైద్య సేవలు

**సికింద్రాబాద్, వుదయం:**



న్యాయవాదులు, సిబ్బంది, కక్షిదారుల కోసం సికింద్రాబాద్ సిటీ సివిల్, క్రిమినల్ కోర్టు కాంప్లెక్స్‌లో మంగళవారం నిర్వహించిన 'మెగా హెల్త్ క్యాంప్' విజయవంతం ముగిసింది. సికింద్రాబాద్ బార్ అసోసియేషన్ (ఎస్బీఏ) ఎగ్జిక్యూటివ్ కమిటీ సమన్వయంతో ప్రముఖ జర్మంటెన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో చేపట్టిన వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని 12వ అదనపు ప్రధాన న్యాయమూర్తి షౌకత్ జహాన్ సిద్ధిక్, 6వ అదనపు సెషన్స్ న్యాయమూర్తి జి.వేణు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. హాస్పిటల్ జనరల్ మేనేజర్ రోషన్ అలీ ఆధ్వర్యంలో వైద్య బృందం రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా జర్మంటెన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మీర్ జవాద్ జర్ ఖాన్ మాట్లాడుతూ.. తెలంగాణలోనే మొదటిసారిగా కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలలో జర్మన్ ప్రెసిషన్ రోబోటిక్ టెక్నాలజీని ప్రవేశపెట్టిన ఘనత తమ హాస్పిటల్‌కే దక్కుతుందన్నారు. జర్మన్ డాక్టర్ల మార్గదర్శకత్వంలో హైటెక్ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలను హైదరాబాద్‌లో అందిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్బీఏ అధ్యక్షుడు జి. రాజశేఖర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎన్.జనార్దన్‌రెడ్డి, క్యాంప్ కో-ఆర్డినేటర్ మాజిద్ హుస్సేన్ పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ప్లాంటేషన్

**సుబేదారి, వుదయం:**




వరంగల్‌ను శుభ్రమైనది, హరితమయమైన నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కాకతీయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో 8 తెలంగాణ గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ డి.వి. సంతోష్ మెహర్ నాయకత్వం వహించారు. వివిధ కళాశాలలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్. జగన్నాథ స్వామి, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి ముఖ్య అతిథులుగా హాజరై క్యాడెట్ల సేవాభావాన్ని ప్రశంసించారు.
మొక్కల నాటకం ప్రత్యేక కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కాకుండా రోజువారీ జీవితంలో భాగం గా మారాలని కమాండింగ్ ఆఫీసర్ విద్యార్థులకు సూచించారు. వివిధ కళాశాలలకు చెందిన అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్లు, కేర్‌టేకర్ ఆఫీసర్లు, కళాశాల సీటీఓ శ్రీమతి నహీదా పర్వీన్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం సమాజ శ్రేయస్సు కోసం ఎన్‌సీసీ చేస్తున్న నిరంతర కృషిని ప్రతిబింబించింది.

# పోలీసు అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో నిబద్ధత తో ఎన్నికల విధులు నిర్వర్తించాలి

### జిల్లా ఎస్పీ నితిక పంత్

**అసిపాబాద్, వుదయం**

మున్సిపల్ ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పూర్తి అప్రమత్తతతో, నిబద్ధతతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశించారు. రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం రోజు కాగజ్‌నగర్ పట్టణంలోని లారీ చౌక్ సమీపంలో ఉన్న బి.ఎం.ఎస్ కార్యాలయం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ నితిక పంత్ పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల విధులపై సమగ్ర బ్రీఫింగ్ (దిశా నిర్దేశం) చేశారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలు, ప్రజా శాంతిభద్రతల పరిరక్షణ, చట్టబద్ధమైన విధుల నిర్వహణపై స్పష్టమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ అధికారులను, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అనుచిత కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.గుంపులుగా తిరగడం, ప్రలోభాలకు గురిచేయడం లేదా ఓటర్లను బెదిరించే చర్యలకు తావు లేకుండా నిరంతర పహారా నిర్వహించాలని ఆదేశించారు.అధిక ప్రాధాన్యత గల మరియు సున్నిత పోలింగ్ కేంద్రాలలో అదనపు బలగాలను నియమించిన నేపథ్యంలో మరింత అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉన్నందున, నలుగురికి మించి వ్యక్తులు గుమికూడకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజలు భయభ్రాంతులు లేకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.



డ్యూటీ ముగిసే వరకు ఎవరూ తమ విధి స్థలాన్ని విడిచిపెట్టకూడదని, పోలింగ్ అనంతరం బ్యాలెట్ యూనిట్లు / ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించే సమయంలో, అలాగే స్ట్రాంగ్ రూమ్ వద్ద పూర్తిస్థాయి భద్రత కల్పించాలని ఆదేశించారు.
అదేవిధంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని, సమన్వయంతో విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.

# ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

**గద్వాల, వుదయం**

జిల్లాలో గద్వాల్, అయిజ, వడ్డేపల్లి, అలంపూర్ పట్టణ పురపాలక సంస్థల ఎన్నికల సందర్భంగా గోనుపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన గద్వాల్ పట్టణ పురపాలక సంస్థ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బందికి సమగ్రంగా బ్రీఫింగ్ ఇచ్చారు. ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ పాత్ర అత్యంత కీలకమని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద సమస్యలకు దారి తీయవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలింగ్ ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు, అలాగే పోలింగ్ సామగ్రి తరలింపు సమయంలో పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం, సెక్టార్, రూట్, పట్రోలింగ్ బృందాల బాధ్యతలు స్పష్టంగా ఉండాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించాలని, అలాగే పై అదికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ సిబ్బంది, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకారం అందించాలని, ఓటర్లు భయపడకుండా స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీస్ శాఖదేనని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో చట్టాన్ని అతిక్రమించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని తెలిపారు. ఎన్నికల సందర్భంగా 163బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో గుంపులుగా గుమికూడరాదని చెప్పారు. 09-02-2026 సాయంత్రం 5.00 గంటల నుండి పోలింగ్ పూర్తయ్యే వరకు సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందని, ఈ సమయంలో సభలు, సమావేశాలు, ప్రచారం, ర్యాలీలు, లౌడ్‌స్పీకర్లు పూర్తిగా నిషేధమని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో ప్రచార బూత్‌లకు అనుమతి లేదని, ఒక్క టేబుల్ మాత్రమే ఏర్పాటు చేయాలని తెలిపారు. చీటీలపై అభ్యర్థి పేరు, గుర్తు లేదా పార్టీ పేరు ఉండకూడదని, కేవలం వార్డు నెంబర్, ఓటరు క్రమ సంఖ్య మాత్రమే ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రం మరియు పరిసరాల్లో మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధమన్నారు. ఎన్నికల భద్రత దృష్ట్యా 09-02-2026 సాయంత్రం 5.00 గంటల



నుండి 12-02-2026 ఉదయం వరకు మద్యం దుకాణాలు పూర్తిగా మూసివేయబడతాయని, అక్రమ మద్యం కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు గుర్తింపు కార్డు మాత్రమే తీసుకురావాలని, ఇతర వస్తువులు తీసుకురాకూడదని, ఓటు వేసిన వెంటనే గుమిగూడకుండా తమ నివాసాలకు వెళ్లాలని ఆదేశించారు. నాలుగు మున్సిపాలిటీలో మొత్తం 77 వార్డులలో 189 పోలింగ్ కేంద్రలలో మున్సిపాలిటీ ఎన్నికలు జరగనుండగా, వాటిలో 105 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను ఉండగా దీనికి గాను 15 రూట్ మొబైల్ పార్టీలు, 4 స్ట్రైకింగ్ ఫోర్స్, 4 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లు, 7 క్యూ ఆర్.టి.లు, 15 రూట్ ఇంచార్జ్ లు గా మున్సిపాలిటీ ఎన్నికలకు 375 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి.ఎమ్. సంతోష్ పాటు జిల్లా ఎస్పీ గోనుపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్, స్ట్రాంగ్ రూములను తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ స్ట్రాంగ్ రూముల భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తుపై అధికారులకు దిశానిర్దేశం చేస్తూ, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**భూపాలపల్లి, వుదయం**



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేయనున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ కోరారు. భూపాలపల్లి పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను ఏప్రిల్ 1 నుండి అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నందున, ఇందుకు వ్యతిరేకంగా పోరాట ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఈ కార్మిక వ్యతిరేక విధానాల వలన దేశంలోని సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఇతర రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా సాధించుకున్న హక్కులను హరించి వేయడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కొత్త సంస్కరణలకు దారితీసిందని, ఈ విధానాలు కార్మిక కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఎందుకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న అఖిల భారత సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగిందని, ఈ సమ్మెను దేశంలోని కార్మిక వర్గం విజయవంతం చేయాలని చంద్రగిరి శంకర్ కోరారు.

## జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ప్రక్రియకు సజావుగా ఏర్పాట్లు పూర్తి..

### జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్, వుదయం**



జిల్లా వ్యాప్తంగా బుధవారం జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ తెలిపారు. మంగళవారం జిల్లా ఎన్ని కల అధికారి మాట్లాడుతూ, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపాలిటీల్లో ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ప్రణాళికతో జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉందన్నారు. మూడు మున్సిపాలిటీల్లోని 65 వార్డులకు గాను మొత్తం 243, మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలి పారు. ఎన్నికల నిర్వహణ కోసం 629 మంది పీఓలు, ఓపీఓలతో పాటు వివిధ బాధ్యతలతో 2 వేల మందికి పైగా ఎన్నికల సిబ్బందిని నియమించినట్లు చెప్పారు.

### మున్సిపాలిటీలు పోలింగ్ మండలాల వారీగా ఓటర్ల వివరాలు

1)నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులు, 49 పోలింగ్ కేంద్రాలు,పురుష ఓటర్లు 17,460, మహిళా ఓటర్లు 17,918, మొత్తం.... 35,378,2)కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 22, వార్డులు,44 పోలింగ్ కేంద్రాలు,పురుష ఓటర్లు 12,981, మహిళా ఓటర్లు 13,053, మొత్తం.. 26,034,3)కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 19 వార్డులు,38 పోలింగ్ కేంద్రాలు, పురుష ఓటర్లు 9663, మహిళా ఓటర్లు 9807, మొత్తం... 19470, నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని మూడు మున్సిపాలిటీల్లో బుధవారం జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 80,882 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ తెలిపారు. వీరిలో 40,104 మంది పురుష ఓటర్లు, 40,778 మంది మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత కోసం 35 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించి, ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ క్యాస్టింగ్ ప్రక్రియను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై పోటీ చేస్తున్న అభ్యర్థులతో ఇప్పటికే ప్రత్యేక సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు.జిల్లాలోని 131 పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియలను జిల్లా కలెక్టరేట్ తో పాటు రాష్ట్రఎన్నికల కమిషన్ కార్యాలయం నుంచి నేరుగా వీక్షించేలా కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 11వ తేదీన ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి ఓటరు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకొని 100శాతంపోలింగ్ సాధించేందుకు సహకరించాలని కోరారు.

# ఆరోగ్య సిబ్బంది నిబద్ధతతో పని చేయాలి

### ప్రజలకు అందుబాటులో ఉండాలి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి రవీంద్ర నాయక్

**నాగర్ కర్నూల్, వుదయం**

ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి రవీంద్ర నాయక్ నాగర్ కర్నూల్ జిల్లా వైద్యాధికారులకు మరి యు ఇతర సిబ్బందికి సూచించారు. మంగళవారం నాడు జిల్లా లోని బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య




కేంద్రాన్ని ఆరోగ్య మరి కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బిజినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న సేవలను, రికార్డులను తనిఖీ చేసి, సమీక్ష నిర్వహించారు. తదనంతరం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులకు, డివిజన్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లకు, ఇతర సహాయ సిబ్బందికి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతము జిల్లాలో అమలుపరుస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైనా మాతా శిశు సంరక్షణ, టీకాకరణ, సాంక్రమింక, అసాంక్రమిక వ్యాధుల, క్షయ, కుష్టు తదితర కార్యక్రమాల కి పర్ఫామెన్స్ ఇండికేటర్స్ ని సమీక్షించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పర్యవేక్షణ సిబ్బంది, వైద్య వైద్యాధికారులు ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని తెలియజేశారు. తదనంతరం భ్రూణహత్యలను ఆపండి- ఆడపిల్లను సంరక్షించండి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి. అమరేందర్ గారు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓలు డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, డాక్టర్ తారా సింగ్, డాక్టర్ భీమా నాయక్ ,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ సురేష్ కుమార్, డాక్టర్ ప్రదీప్, ఉప జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, డిపిఓ రేనయ్య, ఎపిడమియాలజిస్ట్ ప్రవల్లిక, డిపి ఎం ఓ లు సుకుమార్ రెడ్డి, మధుమోహన డి డి ఎం లు సందీప్, నవీన, అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారులు విజయ్ కుమార్, కొట్ర నిరంజన్, విజయ్, మల్లేష్, శివ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

# నానబెట్టిన శనగలు తింటే.. శరీరంలో జరిగేది ఇదే..!



శనగలు ఆరోగ్యానికి చాలా మంచివి. ఈ విషయం చాలా మందికి తెలియదు. అందుకే వీటిని కేవలం గుడిలో ప్రసాదం, ఉడికించి తినే గుగ్గిలుగా చూసేవారు చాలా మంది ఉంటారు. కానీ, శనగలను ఒకరోజంతా నీళ్లలో నానబెట్టి తినడం వల్ల లెక్కలేనన్నీ ఎక్కువ లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నానబెట్టిన నల్ల శనగల్లో యాంటీఆక్సిడెంట్లు, ఫైటోన్యూట్రియెంట్లు పుష్కలంగా ఉంటాయి. రక్తం గడ్డకట్టకుండా నిరోధించే ముఖ్యమైన ఖనిజాలు కూడా వాటిలో ఉంటాయి. శనగల్లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి మిమ్మల్ని ఎక్కువ కాలం కడుపు నిండి ఉంచుతాయి, అనారోగ్యకరమైన చిరుతిళ్లను నివారించడంలో కు సహాయపడతాయి. నానబెట్టిన నల్ల శనగల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అవి జీర్ణవ్యవస్థకు కూడా సహాయపడతాయి. అవి శరీరం నుండి హానికరమైన టాక్సిన్స్ ని తొలగించి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. నానబెట్టిన నల్ల శనగ పప్పు తినడం వల్ల ఏవైనా చర్మ సమస్యలు రాకుండా ఉంటాయి. ఇది చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది. నానబెట్టిన నల్ల శనగల్లో యాంటీఆక్సిడెంట్లు, ఫైటోన్యూట్రియెంట్లు పుష్కలంగా ఉంటాయి. రక్తం గడ్డకట్టకుండా నిరోధించే ముఖ్యమైన ఖనిజాలు కూడా వాటిలో ఉంటాయి. శనగల్లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి మిమ్మల్ని ఎక్కువ కాలం కడుపు నిండి ఉంచుతాయి, అనారోగ్యకరమైన చిరుతిళ్లను నివారించడంలో కు సహాయపడతాయి. నల్ల శనగల్లో కరిగే ఫైబర్ ఉంటుంది. ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల, అవి బరువు తగ్గడంలో, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. నల్ల శనగలు జుట్టు ఆరోగ్యానికి అవసరమయ్యే ముఖ్యమైన విటమిన్లు, పోషకాలు కలిగి ఉంటాయి. నానబెట్టిన నల్ల శనగలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల తెల్ల జుట్టు సమస్య రాకుండా ఉంటుంది. నల్ల శనగలు మన రక్తంలోకి చక్కెర శోషణను నియంత్రిస్తాయి. నల్ల శనగపప్పులోని కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించి ప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

# బాడీలో ఈ మార్పులు కనిపిస్తే వెంటనే మందు మానేయండి..



మద్యం సేవించడం అనేది ఈ రోజుల్లో ఒక సరదాగా మారిపోయింది. కానీ అది కాలేయంపై చూపే ప్రభావం మాత్రం అత్యంత భయంకరమైనది. అధికంగా మద్యం తాగడం వల్ల కాలేయంపై మచ్చలు ఏర్పడతాయి. ఇవి ఒక రకమైన గాయాల వంటివి, వీటినే వైద్య పరిభాషలో లివర్ సిర్రోసిస్ అంటారు. మీరు తక్కువ మొత్తంలో తాగినా, అప్పుడప్పుడు తాగినా అది కాలేయానికి హానికరమే. ముఖ్యంగా శరీరంలో ఈ మూడు మార్పులు కనిపిస్తే.. కాలేయం ప్రమాదంలో ఉందని అర్థం. రాత్రి కొంచెం మద్యం తాగినప్పటికీ, ఉదయం నిద్రలేవగానే తల విపరీతమైన బరువుగా అనిపించడం, ఒంట్లో అస్సలు శక్తి లేకపోవడం వంటివి జరిగితే అది హెచ్చరికగా భావించాలి. ఏ పని చేయాలని అనిపించకపోవడం, నిరంతరం శరీర నొప్పులు, వికారం లేదా వాంతులు వచ్చే సూచనలు కనిపిస్తాయి. ఇవి ప్రారంభ కాలేయ వైఫల్యం సంకేతాలు. కాలే యం విషతుల్యమైన ఆల్కహాల్‌ను క్లీన్ చేయడానికి చాలా కష్టపడుతోందని దీని అర్థం. మద్యం జీర్ణవ్యవస్థను పూర్తిగా దెబ్బతీస్తుంది. ఆహారం సరిగ్గా అరగకపోవడం వంటి సమస్యలు తరచుగా ఎదురవుతుంటే జాగ్రత్త పడాలి. కడుపు నొప్పి, కడుపులో గ్యాస్ పట్టేసినట్లు భారంగా అనిపించడం, తరచుగా త్రేన్పులు రావడం వంటి లక్షణాలు ఉంటాయి. జీర్ణవ్యవస్థ దెబ్బతినడం వల్ల కాలేయం తన పనితీరును నెమ్మదిస్తుంది. ఈ దశలోనూ మద్యం మానకపోతే పరిస్థితి విషమించవచ్చు. మద్యం సేవించడం వల్ల గాఢనిద్ర పడుతుందని చాలామంది భ్రమపడుతుంటారు. కానీ వాస్తవానికి అది నిద్రను నాశనం చేస్తుంది. రాత్రి పూట తరచుగా నిద్ర భంగం కలగడం, గాఢనిద్ర లేకపోవడం వల్ల ఉదయం నీరసంగా అనిపించడం. ఒకవేళ మీకు మద్యం తాగకుండా నిద్ర పట్టడం లేదంటే, మీరు ఆల్కహాల్‌కు బానిసయ్యారని అర్థం. ఇది కాలేయంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. మనం తాగే ప్రతి మద్యం చుక్కా లివర్‌పై గాయంలా మారుతుందని కు తెలుసా..? రాత్రి తాగిన మద్యం ప్రభావం ఉదయం పూట శరీరంలో కొన్ని ప్రత్యేక లక్షణాల రూపంలో కనిపిస్తుంది. ఆ సంకేతాలను నిర్లక్ష్యం చేస్తే, అది కాలేయ వైఫల్యానికి దారితీసే ప్రమాదం ఉంది.

# కివీ రోజుకు ఒక్కటి తింటే.. ఆసుపత్రిని మర్చిపోండి!

ప్రతిరోజూ పండ్లు, కూరగాయలు తినడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని వైద్యులు చెప్పడం రు తరచుగా వినే ఉంటారు. ఈ రకమైన ఆహారం తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. కొలెస్ట్రాల్ సమస్యలు మెరుగుపడతాయి. ఆరోగ్యకరమైన పండ్లలో కివీ కూడా ఒకటి. ఈ పండు రోజుకు ఒక్కటి తింటే చాలు.. డాక్టర్‌కి గుడ్ బై చెప్పొచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కివి పండు చాలా మందికి నచ్చకపోయినా, ఇది పోషకాలతో నిండి ఉంటుంది. చూసేందుకు చిన్నగా ఉన్నప్పటికీ, ఇందులో విటమిన్ సి, ఫైబర్, ఫోలేట్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ మన రోగనిరోధక శక్తిని పెంచుతాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. ఆకుపచ్చ కివి పండు పోషకాలతో నిండి ఉంటుంది. యూరోపియన్ కమిషన్ ఇటీవల ఆకుపచ్చ కివి పండుపై ప్రత్యేక వ్యాఖ్యలు చేసింది. జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించే లక్షణాల కారణంగా ఇది ప్రేగు కదలికలను సాధారణీకరించడంలో సహాయపడే మొదటి పండు. సరైన మొత్తంలో కివి తినడం వల్ల ప్రేగు కదలికలను సులభతరం చేస్తుందని చెప్పారు. యూరోపియన్ యూనియన్ నిబంధనల ప్రకారం, రోజుకు దాదాపు 200 గ్రాముల ఆకుపచ్చ కివి పండ్లను తీసుకోవడం మంచిది. అంటే రెండు పెద్ద కివి పండ్లు తింటే సరిపోతుంది. సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా కివి పండ్లను తీసుకోవడం వల్ల ప్రేగులు సజావుగా పనిచేయడానికి సహాయపడుతుంది. కివి పండులో కరిగే, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. కరగని ఫైబర్ మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఇది ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. అదనంగా, కివిలోని సహజ చక్కెరలు, నీటి శాతం పేగులను సున్నితంగా ప్రేరేపిస్తుంది. దీని ప్రత్యేకత ఏమిటంటే ఇది మందుల తీవ్రమైన దుష్ప్రభావాలు లేకుండా సహజంగా పనిచేస్తుంది. చాలా కాలంగా మలబద్ధకంతో బాధపడుతున్న వారికి కివి పండు ఒక గొప్ప ఔషధం.



# బియ్యప్పిండి... ఎవ్వరికైనా!

మెరిసే, ఆరోగ్యకరమైన చర్మం... ఏ అమ్మాయి కోరుకునేదైనా ఇదే! కాకపోతే సమస్యల్లా ఒకటే... అందుకు ఏం వాడాలి అనే. ఫలానా క్రీమ్ లేదా సీరమ్ బాగుంది అని ఎవరైనా అన్నారంటే అది మన చర్మానికి పడుతుందా అన్న సందేహం. పోనీ సహజ పదార్థాలు వాడితే అన్న ఆలోచన వచ్చిందా? అయితే బియ్యప్పిండి ఎంచుకోండి. ఇది ఏ చర్మం వాళ్లకైనా సరిపోతుంది... ఆధునిక అధ్యయనాలూ చెబుతున్న మాట ఇది. బియ్యప్పిండి సహజ ఎక్స్‌ఫోలియేట్‌గా పనిచేస్తుంది. చర్మంలోని తేమను తొలగించకుండానే మృతకణాలనూ, జిడ్డునీ తొలగిస్తుంది. నిగారింపుని ఇవ్వడంతోపాటు చర్మాన్ని ఆరోగ్యంగానూ ఉంచుతుంది అంటోంది అడ్వాన్సెస్ ఇన్ సోషల్ సైన్స్, ఎడ్యుకేషన్ అండ్ హ్యూమానిటీస్ రీసర్చ్ అధ్యయనం. ఇది జిడ్డుని తొలగించి, యాక్నేని దూరం చేస్తుంది. చర్మాన్నీ బిగుతుగా మారుస్తుంది. బియ్యప్పిండిలో సహజ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలుంటాయి. ఇది ఎరుపుదనం, దురద, దద్దుర్లను దూరం చేస్తుంది. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. తద్వారా వృద్ధాప్యఛాయల్నీ దరికి చేరనీయదు. స్పూను చొప్పున బియ్యప్పిండి, తేనె తీసుకుని బాగా కలపాలి. నీటితో కడిగిన ముఖానికి పట్టించి, మృదువుగా రుద్దండి. ఆపై పావుగంట వదిలేసి, చల్లని నీటితో కడిగితే సరి. మంచి స్క్రబ్‌లా పనిచేస్తుంది. సెన్సిటివ్ స్కిన్ ఉన్నవాళ్లు బియ్యప్పిండికి తగినంత పెరుగు కలిపి ముఖానికి పట్టించండి. పదినిమిషాలయ్యాక కడిగేస్తే చాలు. బియ్యప్పిండి, ముల్తానీ మట్టి సమపాళ్లలో తీసుకుని ఆపై రోజ్ వాటర్ కలపాలి. ఈ ప్యాక్ జిడ్డు చర్మం వాళ్లకి బాగా పనిచేస్తుంది. ఇన్‌స్టంట్ మెరుపు కావాలంటే... బియ్యప్పిండికి చిటికెడు పసుపు, పచ్చిపాలు కలిపి ముఖానికి పట్టించాలి. పావుగంటయ్యాక కడిగేస్తే సరి. పొడి చర్మం ఉన్నవాళ్లు తేనెతో కలిపి రాసుకోవాలి. చక్కగా వంటింట్లో దొరికేస్తుంది. రసాయనాల గోల లేకుండా ఆరోగ్యంగా మెరవొచ్చు. కాబట్టి, ఓసారి దీన్నీ ప్రయత్నించి చూడండి.



# నల్ల పసుపును ఎప్పుడైనా తిన్నారా?



ప్రతి వంటగదిలో ఉపయోగించే పసుపు ఆహారం రంగును మార్చడమే కాకుండా, శరీరానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. దీనిలో ఉన్న యాంటీమైక్రోబయల్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు చర్మం నుండి గుండె వరకు ప్రతిదీ ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. రు ఎప్పుడైనా నల్ల పసుపు గురించి విన్నారా? ప్రతి వంటగదిలో ఉపయోగించే పసుపు ఆహారం రంగును మార్చడమే కాకుండా, శరీరానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. దీనిలో ఉన్న యాంటీమైక్రోబయల్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు చర్మం నుండి గుండె వరకు ప్రతిదీ ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. నల్ల పసుపు, కుర్కుమా కాసియా లేదా నల్ల పసుపు అని కూడా పిలుస్తారు. ఇది ఔషధ గుణాలతో కూడిన మొక్క. దీని లోపలి రంగు ముదురు నీలం లేదా నలుపు. దీనిని సుగంధ ద్రవ్యంగా ఉపయోగించరు. కానీ, వివిధ వ్యాధుల ఉపశమనం కోసం ఉపయోగిస్తారు. దీని వాసన పసుపు పసుపు కంటే బలంగా ఉంటుంది. దాని రుచి కొద్దిగా చేదుగా ఉంటుంది. అందుకే దీనిని వంటలో ఉపయోగించరు. పసుపులో కర్కుమిన్ ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో సమృద్ధిగా ఉంటుంది. అయితే, నల్ల పసుపులో కర్కుమిన్ పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. కానీ ముఖ్యమైన నూనెలు, కర్పూరం, ఫినోలిక్ సమ్మేళనాలు వంటి అంశాలు ఇందులో కనిపిస్తాయి. ఇవి గృహ నివారణలలో చాలా సహాయకారిగా ఉంటాయి. యాంటీమైక్రోబయల్ లక్షణాలు: నల్ల పసుపులో ఉండే యాంటీ మైక్రోబయల్ లక్షణాలు శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, గాయాలను నయం చేయడానికి సహాయపడతాయి. వాపు నుండి ఉపశమనం: కీళ్ల నొప్పులు, కండరాల ఒత్తిడితో బాధపడేవారికి, దీని ఉపయోగం చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే దీనిలో ఉన్న అంశాలు మంటను తగ్గించడంలో సహాయపడతాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో నీలం పసుపు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

# ఆ పప్పులు ఎడా పెడా తినేస్తున్నారా?



వారంలో రెండు సార్లు అయినా పప్పును చేసుకుని తింటాము. అయితే, ఇది ఆరోగ్యానికి మంచిదో కాదో అని కొంచం కూడా ఆలోచించకుండా తినేస్తాము. ఇక కొందరైతే అదే పనిగా చేసుకుని తింటూనే ఉంటారు. మన ఆరోగ్యానికి కొన్ని రకాల పప్పులు మంచివి కావని అంటున్నారు. పప్పు దినుసులను మనం సరిగ్గా ఉండకపోతే జీర్ణం కాదు. ఆ తర్వాత జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే, గ్యాస్ సమస్యలు కూడా ఎక్కువతాయి. తిన్నది జీర్ణం కాక ఆ తర్వాత హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతుంటారు. మసూర్ పప్పు అంటే ఎర్ర పప్పు. చాలా మంది దీనిని టమాటలతో కలిపి వండుతారు. దీనిని తిన్నా కూడా ఎలాంటి గ్యాస్ సమస్యలు రావని నిపుణులు చెబుతున్నారు. ఇది మిగతా పప్పుల కంటే ఇది చాలా బెటర్.మనం తినే అన్ని పప్పుల్లో పెసర పప్పు చాలా మంచిది. దీనిలో మన శరీరానికి కావాల్సిన పోషకాలు ఉన్నాయి. అలాగే, వీటిని తిన్న వెంటనే అవి జీర్ణమవుతాయి. కాబట్టి, ఇదే మంచిదని నిపుణులు కూడా చెబుతున్నారు.మినప పప్పు కూడా మన జీర్ణవ్యవస్థను దెబ్బ తీస్తుంది. ఇది యాసిడ్ ఉత్పత్తి చేసి సరిగా జీర్ణం కానివ్వదు. ఆ తర్వాత అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, దీనిని అతిగా తినకండి. కంది పప్పును వారంలో నాలుగు సార్లు తినే వాళ్ళు కూడా ఉంటారు. అలాంటి వాళ్లు ఇక నుంచి తినే తప్పుడు జాగ్రత్త. ఎందుకంటే, ఇది గ్యాస్ సమస్యలను పెంచుతుంది. ఇంకా కడుపును కూడా ఇబ్బంది పెడుతుంది.

# ఆచితూచి తిన్నా బరువు పెరుగుతున్నారా?



ఆచితూచి తిన్నాసరే చాలా మంది బరువు మాత్రం ఏమాత్రం తగ్గరు. పైగా ఇంకా పెరుగుతూనే ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వ్యక్తులు సాధారణంగా వారి ఆహారంపై ఎక్కువ నియంత్రణ కలిగి ఉంటారు. కానీ వారి బరువు నియంత్రణలో ఉండదు. లావుగా అవుతామనే భయంతో తక్కువ తినే వారిని రు చూసే ఉంటారు. అంత ఆచితూచి తిన్నాసరే వారి బరువు మాత్రం ఏమాత్రం తగ్గదు. పైగా ఇంకా పెరుగుతూనే ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వ్యక్తులు సాధారణంగా వారి ఆహారంపై ఎక్కువ నియంత్రణ కలిగి ఉంటారు. కానీ వారి బరువు నియంత్రణలో ఉండదు. కూ ఇలాంటి సమస్య ఉంటే దానిని అంత తేలికగా తీసుకోకండి. ఇది శరీరంలోని కొన్ని వ్యాధుల లక్షణం కావచ్చు. అంతే కాదు ఇది జీవక్రియకు నేరుగా సంబంధించినది కావచ్చు. రాజీవ్ గాంధీ హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అజిత్ జైన్ ఏం చెబుతున్నారంటే.. తక్కువ ఆహారం తీసుకున్న తర్వాత కూడా బరువు పెరగడం చాలా మందిలో కనిపించే సాధారణ సమస్య. ఇది 40 ఏళ్ల తర్వాత ప్రత్యేకంగా కనిపిస్తుంది. దీనికి ప్రధాన కారణం జీవక్రియ నెమ్మదిగా జరగడం. దీంతో శరీరం కేలరీలు బర్న్ చేయడానికి పట్టే సమయం చాలా నెమ్మదిస్తుంది. అందుకే తక్కువ తిన్న తర్వాత కూడా శరీర బరువు పెరుగుతుంది. కాబట్టి ఏమి తిన్నా, శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. ఇది ఊబకాయం, బరువు పెరగడానికి దారితీస్తుంది. ఆహారం తీసుకోవడం తగ్గించినప్పటికీ బరువు పెరగడానికి మరో ప్రధాన కారణం హార్మోన్ల అసమతుల్యత. ఇటువంటి సమస్యలు మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయి. సాధారణంగా ఖఅ*, రుతువిరతి, గర్భం తర్వాత సంభవించే హార్మోన్ల మార్పుల వల్ల బరువు పెరగవచ్చు. 40 ఏళ్ల తర్వాత ఈ సమస్యలు సర్వసాధారణం అవుతాయి. వయస్సు పెరిగే కొద్దీ బరువు కూడా పెరుగుతుంది. సాధారణంగా కొంతమంది ఆహారం సరిగ్గా తీసుకోరు. అంటే వారు అవసరమైన దానికంటే తక్కువ తింటారు లేదా ఎక్కువసేపు ఆకలితో ఉంటారు. అలాంటి సందర్భాలలో శరీరం కొవ్వును కాల్చదు. దీంతో దానిని నిల్వ చేయడం ప్రారంభిస్తుంది. కాబట్టి ఈ రకమైన అలవాట్లు బరువు పెరగడానికి దారితీస్తాయి. అలాగే, స్టెరాయిడ్ మందులు తీసుకునే వారిలో ఈ రకమైన సమస్య కనిపిస్తుంది.

# ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్‌పై అమెజాన్‌లో ఆఫర్లు






ప్రేమికుల రోజు సమీపిస్తున్న వేళ, తమకు ఇష్టమైన వారికి ఎలాంటి బహుమతి ఇవ్వాలా అని చాలా మంది ఆలోచిస్తుంటారు. ఖరీదైన బహుమతులు ఇవ్వాలనే నియమమే లేకపోయినా, కొత్త ఫోన్ కొనాలని ప్లాన్ చేస్తున్న వారికి మాత్రం ఇది సరైన సమయం. ముఖ్యంగా ప్రీమియం సెగ్మెంట్‌లో ఎంతో క్రేజ్ ఉన్న ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్‌పై అమెజాన్‌లో ఆకర్షణీయమైన ఆఫర్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ ఆఫర్లను సరిగ్గా వినియోగించుకుంటే వేల రూపాయలు ఆదా చేసుకోవచ్చు.ప్రస్తుతం అమెజాన్‌లో ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ 256 మోడల్ ధర సుమారు రూ.1,49,900గా ఉంది. ఇది ప్రీమియం ఫోన్‌కు ఉండే సాధారణ ధరే అయినప్పటికీ, కొన్ని ఆఫర్లతో దీనిని తక్కువ ధరకు సొంతం చేసుకోవచ్చు. ప్రైమ్ మెంబర్లు అమెజాన్ పే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డు ఉపయోగించి కొనుగోలు చేస్తే, సుమారు రూ.7,495 వరకు క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. అయితే ఇది తక్షణ తగ్గింపు కాదు. ఈ మొత్తం అమెజాన్ పే బ్యాలెన్స్‌లో జమ అవుతుంది. ఈ ప్రయోజనం కార్డు వినియోగదారులను బట్టి మారుతుంది, చెక్‌అవుట్ సమయంలో తుది మొత్తం తెలుస్తుంది.దీంతో పాటు ఎక్స్ఛేంజ్ ఆఫర్ కూడా అందుబాటులో ఉంది. పాత స్మార్ట్‌ఫోన్‌ను ఎక్స్ఛేంజ్ చేయడం ద్వారా గరిష్ఠంగా రూ. 48,000 వరకు తగ్గింపు పొందవచ్చు. ఉదాహరణకు, మంచి కండిషన్‌లో ఉన్న ఐఫోన్ 15 మోడల్‌కు సుమారు రూ. 32,150 వరకు ఎక్స్ఛేంజ్ విలువ లభించే అవకాశం ఉంది.బ్యాంక్ క్యాష్‌బ్యాక్, ఎక్స్ఛేంజ్ విలువ, ఇతర చిన్న బోనస్‌లు అన్నీ కలిపితే కొనుగోలుదారులు సుమారు రూ. 39,645 వరకు ప్రయోజనం పొందవచ్చు. అయితే, పాత ఫోన్ కండిషన్‌ను బట్టి ఎక్స్ఛేంజ్ విలువ మారుతుందని గమనించాలి. డెలివరీ సమయంలో పాత ఫోన్‌ను పరిశీలించిన తర్వాతే తుది ఎక్స్ఛేంజ్ విలువను నిర్ధారిస్తారు. మొత్తం మీద, వాలెంన్స్ డే సందర్భంగా ప్రీమియం ఫోన్ కొనాలనుకునే వారికి ఇది ఒక మంచి అవకాశమనే చెప్పాలి.

# మళ్లీ పెరుగుతున్న వెండి, బంగారం ధరలు



బంగారం, వెండి ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. అంతర్జాతీయ పరిణామాలు, అమెరికన్ డాలర్ బలహీనపడటంతో సోమవారం రాత్రి 10.30 గంటలకు బులియన్ మార్కెట్లో వెండి ధరలు 6 శాతానికి పైగా పెరిగి కిలో రూ.2.72 లక్షలకు చేరుకున్నాయి, బంగారం ధర దాదాపు 1 శాతం పెరిగి 10 గ్రాములకు రూ. 1.58 లక్షలకు చేరింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, హైదరాబాద్ మార్కెట్లో వెండి ధర కిలో రూ. 15 వేలు పెరిగి రూ.3,00,000కి చేరుకుంది. స్వచ్ఛమైన బంగారం పది గ్రాముల ధర రూ. 1,310 పెరిగి రూ. 1,58,500కి చేరింది.ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల పసిడి ధర రూ. 1,200 పెరిగి రూ. 1,44,750కి పెరిగింది. అమెరికన్ డాలర్ బలహీనపడటం, తక్కువ ధరకు కొనుగోళ్లు జరగడం వల్ల సోమవారం బంగారం ధరలు పెరిగాయి. డాలర్ ఇండెక్స్ దాదాపు 0.30 శాతం తగ్గి 97 స్థాయి వద్ద ట్రేడ్ అవుతోంది. దీనివల్ల బులియన్ ధరలను ప్రభావితం చేశాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ అన్నారు. గ్లోబల్ మార్కెట్లలోనూ ధరలు పెరుగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ వెండి ధర 2.81 శాతం పెరిగి ఔన్సు 80.21 డాలర్లకు చేరుకోగా, బంగారం ధర 1 శాతం పెరిగి ఔన్సుకు 5,012.94 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా జనవరిలో వరుసగా 15వ నెల కూడా బంగారం కొనుగోళ్ల పరంపరను కొనసాగించినట్టు డేటా వెలువడటంతో విలువైన లోహాలపై పెట్టుబడిదారుల సెంటిమెంట్ మరింత పెరిగిందని గాంధీ పేర్కొన్నారు.

# 1,00,000 మార్కు చేరనున్న సెన్సెక్స్

భారతీయ ఈక్విటీ మార్కెట్లు క్రమంగా లాభాల్లో కొనసాగుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో దేశీయ స్టాక్ మార్కెట్ రీ-రేటింగ్‌కు సిద్ధంగా ఉందని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. ఈ క్రమంలో ఏడాది ఆఖరు నాటికి కీలక బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 1,00,000 మార్కును చేరుకుంటుందని అంచనా వేసింది. కొవిడ్-19 మహమ్మారి తర్వాత దేశీయంగా ఆర్థిక పరిస్థితులు



మెరుగుపడ్డాయి. ఫలితంగా స్టాక్ ధరలు పుంజుకునేందుకు అవసరమైన సానుకూల వాతావరణం మార్కెట్లలో కనిపిస్తోంది. ఆర్థిక వృద్ధిని పెంచడానికి ప్రభుత్వం, ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటున్నాయి. వీటిలో వడ్డీ రేట్లను తగ్గించడం, బ్యాంకులు రుణాల జారీ సులభతరం చేయడం, వ్యవస్థలోకి మరింత నగదును చేర్చడం, మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం కేటాయింపులు పెంచడం, పన్ను సంస్కరణలు వంటివి ఉన్నాయి. ఈ చర్యలన్నీ కంపెనీలు వేగంగా వృద్ధి చెందడానికి, ఎక్కువ లాభాలను ఆర్జించడానికి సహాయపడతాయి. తద్వారా స్టాక్ ధరలు పెరుగుతున్నాయి. ఇదే సమయంలో ఇతర మార్కెట్లతో పోలిస్తే భారత ఈక్విటీ మార్కెట్లు చౌకగా ఉండటం, ఇటీవల ర్యాలీ చేస్తుండటం, తాజాగా కొత్త గరిష్టాలకు చేరుతుండటం వల్ల భారతీయ స్టాక్‌లు ప్రస్తుతం ఆకర్షణీయంగా ఉన్నాయని మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. ఇవన్నీ మార్కెట్‌కు మద్దతు ఇస్తాయి. మెరుగుపడుతున్న వాణిజ్య సంబంధాలు, చైనాతో ఉద్రిక్తతలను తగ్గించడం కూడా స్టాక్ మార్కెట్లకు సానుకూల సంకేతాలుగా మారుతున్నాయి. వీటన్నిటి వల్ల ఈ ఏడాది డిసెంబర్ నాటికి సెన్సెక్స్ దాదాపు 95,000కి చేరుకుంటుందని మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది.

# పీఎఫ్ ఉపసంహరణ కోసం.. కొత్త ఈపీఎఫ్ఓ యాప్



ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) చందాదారులు, తమ ఈపీఎఫ్‌లో ఉన్న సొమ్మును యూపీఐ పేమెంట్ గేట్‌వే ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లోకి ఉపసంహరించుకునే సదుపాయం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అందుబాటులోకి రానుంది. ఇందుకోసం సరికొత్త ఈపీఎఫ్ఓ మొబైల్ యాప్‌ను రూపొందిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈపీఎఫ్‌లో కొంత భాగం మినహా మెజారిటీ వాటాను చందాదారులు తమ బ్యాంకు ఖాతాలోకి యూపీఐ ద్వారా ఉపసంహరించుకునే సౌలభ్యాన్ని తీసుకొచ్చే ప్రాజెక్టుపై కార్మిక శాఖ పనిచేస్తుంది. ఈపీఎఫ్ఓ సరికొత్త మొబైల్ యాప్‌ను తీసుకురానుందని, ఇందులో సభ్యులు యూపీఐ ద్వారా సొమ్మును వెనక్కి తీసుకోవచ్చని, పాస్‌బుక్ బ్యాలెన్స్ వంటి ఇతర సేవలను కూడా పొందొచ్చని వెల్లడించాయి. కొత్త మొబైల్ యాప్‌లో బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసేందుకు ఎంత ఈపీఎఫ్ మొత్తం అందుబాటులో ఉంది అనే వివరాలను చందాదారులు తెలుసుకోవచ్చు. చందాదారులు లావాదేవీలను పూర్తి చేయడానికి, వారి బ్యాంక్ ఖాతాలకు నిధులు భద్రంగా వెళ్లడానికి లింక్ చేసిన యూపీఐ పిన్‌ను వినియోగించాలి. సేవలను మెరుగుపరచడానికి, సాంకేతిక లోపాలను తొలగించడానికి ప్రస్తుతం 100 డ్మ ఖాతాలతో ఈపీఎఫ్ఓ ట్రయల్స్ నిర్వహిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఈ యాప్‌ను తీసుకొచ్చేందుకు కార్మిక శాఖ సన్నద్ధమవుతోంది.

# అరబిందో ఫార్మా లాభం రూ.910 కోట్లు



ఔషధ తయారీ సంస్థ అరబిందో ఫార్మా 2025-26 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో మెరుగైన ఫలితాలను ప్రకటించింది. కంపెనీ ఏకీకృత నికర లాభం గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 7.6 శాతం వృద్ధితో రూ.910.29 కోట్లకు చేరింది. 2024-25 మూడో త్రైమాసికంలో నికర లాభం రూ.845.81 కోట్లుగా ఉంది. కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.7,978.52 కోట్ల నుంచి 8.4 శాతం వృద్ధితో రూ.8,646 కోట్లకు చేరింది. ఐరోపా మార్కెట్, యాంటీ రెట్రో వైరల్ విభాగాల్లో విక్రయాలు ఈ వృద్ధికి దోహదం చేశాయి. అమెరికా మార్కెట్‌లో రూ.3,729 కోట్ల విక్రయాలు నమోదయ్యాయి. సక్షా త్రైమాసికంలో కొత్తగా 9 ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేసింది. ఐరోపా ఆదాయం 27.4 శాతం పెరిగి, రూ.2,703 కోట్లకు చేరింది. ఏపీఐ వ్యాపారం 4.3 శాతం క్షీణించి, రూ.963 కోట్లకు పరిమితమైంది. విద్యుత్ ఖర్చుల ఆదాలో భాగంగా గరుడ రెన్యూవబుల్స్‌లో రూ.66 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. ఖర్చులను తగ్గించుకునే చర్యల్లో భాగంగా తన అనుబంధ సంస్థ ఆరో వ్యాక్సిన్స్‌ను మరో అనుబంధ సంస్థ క్యూరేటెక్ బయోలాజిక్స్‌తో విలీనం చేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. కంపెనీ స్వతంత్ర డైరెక్టర్‌గా పునీతా కుమార్ సిన్హాను నియమిస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. 'మా ప్రధాన మార్కెట్లైన అమెరికా, ఐరోపాలలో గిరాకీ నిలకడగా ఉంది. దీంతో ఈ త్రైమాసికంలో స్థిరమైన పనితీరు కనిపించింది.

---




## టాప్ గ్రేడ్‌లో గిల్, బుమ్రా, జడేజా



2025-26 ఏడాదికి భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బిసిసిఐ) జాతీయ జట్టుకు ఆడే ఆటగాళ్లకు ఒప్పందం కుదుర్చుకొని వారికి గ్రేడ్‌లను ప్రకటించింది. సీనియర్ పురుషుల, మహిళల విభాగాల్లో జాతీయ జట్టుకు ఆడే క్రికెటర్లతో బిసిసిఐ ఈ ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందంలో భాగంగా వీరంతా అక్టోబర్ 1, 2025 నుంచి సెప్టెంబర్ 30, 2026వరకు బిసిసిఐ కేటాయించిన మ్యాచ్‌లలోనే మాత్రమే ఆడాల్సి ఉంది. గత ఏడాదిలో ఎ+ గ్రేడ్‌ను ఈసారి తొలగించి కేవలం ఎ గ్రేడ్‌ను టాప్ గ్రేడ్‌గా ప్రకటిస్తూ.. వార్షిక గ్రేడ్ ఒప్పందాలను బిసిసిఐ సోమవారం ప్రకటించింది. ఎ+ గ్రేడ్‌ను తొలగించినప్పటికీ 30మంది సీనియర్ పురుషుల, మహిళల క్రికెటర్లతో కాంట్రాక్టులు కుదుర్చుకుంది. టెస్ట్, టి20లకు గుడ్‌బై చెప్పిన రోహిత్, విరాట్ కోహ్లితోపాటు కేవలం టి20లకే పరిమితమై ఆడుతున్న సూర్యకుమార్, రింకు సింగ్‌లకు గ్రేడ్-బిలో చోటు లభించింది.

## ఇటలీని దెబ్బతీసిన భారీ లక్ష్యం.. స్కాట్లాండ్ చేతిలో ఘోర పరాజయం!

టీ20 ప్రపంచకప్ క్వాలిఫైయర్స్‌లో భాగంగా ఇటలీ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్కాట్లాండ్‌తో జరిగిన



కీలక పోరులో ఇటలీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. మొదట బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ జట్టు నిర్ణీత ఓవర్లలో భారీ స్కోరు సాధించి, ఇటలీ ముందు 208 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇంతటి భారీ టార్గెట్‌ను ఛేదించే క్రమంలో ఇటలీ బ్యాటర్లు తీవ్ర ఒత్తిడికి లోనయ్యారు, ఇది వారి ఆటతీరుపై స్పష్టమైన ప్రభావాన్ని చూపింది. మ్యాచ్ ఆరంభం నుండే ఇటలీకి ఏదీ కలిసిరాలేదు. ముఖ్యంగా ఇన్నింగ్స్‌ను ధాటిగా ప్రారంభించాల్సిన ఓపెనర్లు కనీస ప్రభావం చూపలేక తక్కువ స్కోరుకే వెనుదిరిగారు. పవర్ ప్లేలో ఆశించిన స్థాయిలో పరుగులు రాక పోవడంతో ఆ జట్టు వెనుకబడిపోయింది. బెన్ మనేంటి ఒక్కరే ఒంటరి పోరాటం చేస్తూ 52 పరుగులతో హాఫ్ సెంచరీ సాధించినప్పటికీ, మిగిలిన ఆటగాళ్ల నుండి అతనికి సరైన సహకారం అందలేదు. దీంతో ఇటలీ ఇన్నింగ్స్ ఆరంభం నుండే తడబడుతూ సాగింది.ఈ మ్యాచ్‌లో ఇటలీ పతనం అత్యంత విచారకరంగా సాగింది. ఒక దశలో పర్వాలేదనిపించినా, చివర్లో అనూహ్యంగా వికెట్లు కోల్పోవడం జట్టు విజయావకాశాలను పూర్తిగా దెబ్బతీసింది. కేవలం 129 నుంచి 134 పరుగుల మధ్య అంటే, కేవలం 5 పరుగుల వ్యవధిలో ఏకంగా 6 వికెట్లు కోల్పోవడం అభిమానులను విస్మయానికి గురిచేసింది. ఈ భారీ బ్యాటింగ్ కుప్పకూలడం వల్ల ఇటలీ 134 పరుగుల వద్దే తన పోరాటాన్ని ముగించాల్సి వచ్చింది. చివరికి స్కాట్లాండ్ బౌలర్ల ధాటికి ఇటలీ జట్టు నిలవలేకపోయింది. క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ స్కాట్లాండ్ బౌలర్లు ఇటలీపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. ఫలితంగా 134 రన్స్‌కే ఆలౌట్ అయిన ఇటలీ, భారీ తేడాతో ఓటమిని మూటగట్టుకుంది. మిడిలార్డర్ వైఫల్యం మరియు వరుస వికెట్ల పతనం ఆ జట్టు బలహీనతను ఈ మ్యాచ్‌లో మరోసారి బయటపెట్టింది.

## భారత్‌తో టీ20 ప్రపంచకప్ మ్యాచ్ ఆడతామన్న పాకిస్థాన్

టీ20 ప్రపంచకప్‌లో భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌పై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 15న టీమిండియాతో తలపడేందుకు తమ జాతీయ క్రికెట్ జట్టుకు పాకిస్థాన్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ నిర్ణయంతో క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హైవోల్టేజ్ మ్యాచ్‌కు మార్గం సుగమమైంది. సోమవారం రాత్రి ఈ మేరకు పాక్ ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. స్నేహపూర్వక దేశాల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, బహుళపక్ష చర్చల్లో సాధించిన ఫలితాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. క్రికెట్ స్ఫూర్తిని కాపాడటంతో పాటు, ఈ గ్లోబల్ క్రీడ కొనసాగింపునకు మద్దతు ఇచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించింది.



భద్రతా కారణాల దృష్ట్యా భారత్‌లో ఆడేందుకు బంగ్లాదేశ్ నిరాకరించడంతో, ఆ జట్టును టోర్నీ నుంచి తప్పించారు. దీనికి సంఘీభావంగా తాము భారత్‌తో మ్యాచ్ ఆడబోమని పాకిస్థాన్ మొదట ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రతిష్టంభనను తొలగించేందుకు ఐసీసీ, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు , బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరిగాయి. బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాలు కూడా ఈ మ్యాచ్ ఆడి తీరాలని పాక్‌ను కోరాయి. శ్రీలంక అధ్యక్షుడు కూడా పాక్ ప్రధానితో ఫోన్‌లో మాట్లాడటంతో ఈ సంక్షోభం ముగిసింది.ఈ నిర్ణయంతో, శ్రీలంకలోని కొలంబో వేదికగా ఫిబ్రవరి 15న జరగాల్సిన భారత్-పాక్ మ్యాచ్ యథాతథంగా జరగనుంది. పాకిస్థాన్ తన టోర్నమెంట్ కట్టుబాట్లకు అనుగుణంగా నడుచుకుంటుందని ఐసీసీ కూడా ఓ ప్రకటనలో ధ్రువీకరించింది.

## భారత క్రికెట్ చరిత్రలో అరుదైన ఘటన

ప్రతిష్ఠాత్మక రంజీ ట్రోఫీలో బెంగాల్ బ్యాటర్ సుదీప్ కుమార్ ఘరామి తృటిలో ట్రిపుల్ సెంచరీ కోల్పోయాడు. 596 బంతుల్లో 31 ఫోర్లు, 6 సిక్స్‌లతో 299 పరుగులు చేసిన సుదీప్? ఒక్క పరుగు తేడాతో చరిత్రాత్మక ఘనతకు దూరమయ్యాడు.ఆంధ్ర ప్రదేశ్‌తో జరుగుతున్న క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఈ అరుదైన ఘటన చోటుచేసుకుంది. ట్రిపుల్ సెంచరీకి కేవలం ఒక్క రన్ దూరంలో ఉన్న సుదీప్? ఆంధ్ర పార్ట్‌టైమ్ బౌలర్ షేక్ రషీద్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు.నిరాశతో పెవిలియన్ బాట పట్టిన సుదీప్ కుమార్‌ను ఆంధ్ర ఆటగాళ్లు ఓదార్చారు. ప్రేక్షకులతో పాటు ఇరు జట్ల సపోర్ట్ స్టాఫ్ సైతం అతడికి స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చి గౌరవించారు.భారత క్రికెట్ చరిత్రలోనే ఒక్క పరుగుతో ట్రిపుల్ సెంచరీ చేజార్చుకున్న తొలి బ్యాటర్‌గా సుదీప్ కుమార్ నిలిచాడు. ఓవరాల్‌గా ఇది మూడోసారి కావడం గమనార్హం. అంతకు ముందు 1991లో శ్రీలంకతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో



న్యూజిలాండ్ దిగ్గజం మార్టిన్ క్రో..299 పరుగుల వద్ద ఔటయ్యాడు. అలాగే 2006లో గ్లామోర్గాన్ తరపున ఆడిన మైకేల్ పావెల్ కూడా గ్లౌసెస్టర్‌షైర్‌పై 299 వద్ద వెనుదిరిగాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆంధ్రప్రదేశ్ జట్టు 295 పరుగులకు ఆలౌంది. కెప్టెన్ రికీ భుయ్ 174 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 83 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. శ్రీఖర్ భరత్(47), షేక్ రషీద్(46) హాఫ్ సెంచరీలకు చేరువయ్యారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. అంతర్జాతీయ షూటర్ శంభాజీ పాటిల్ దుర్మరణం





నేషనల్ హైవే పై జరిగిన ఘో రోడ్డు ప్రమాదంలో భారత షూటింగ్ రంగంలో తీవ్ర విషాదం నెలకొంది. అంతర్జాతీయ పిస్టల్ షూటర్ శంభాజీ పాటిల్ మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం లో మరణించారు. ముంబై-అహ్మదాబాద్ హైవేపై ఆయన ప్రయాణిస్తున్న కారు ఒక ట్రక్కును బలంగా ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. 2016 జూనియర్ వరల్డ్ కప్‌లో స్వర్ణ పతకాన్ని సాధించి దేశానికి పేరు తెచ్చిన ఈ యువ క్రీడాకారుడు అకాల మరణం చెందడం క్రీడా లోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది.పోలీసుల సమాచారం ప్రకారం.. ఈ ప్రమాదం సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో జరిగింది. శంభాజీ పాటిల్ తన స్నేహితుడు (ఆయన కూడా ఒక షూటర్) నడుపుతున్న టయోటా ఫార్చ్యూనర్ కారులో షూటింగ్ ప్రాక్టీస్ కోసం గుజరాత్ వెళ్తుండగా ఈ ఘోరం చోటు చేసుకుంది. ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జు కాగా, శంభాజీ పాటిల్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కారు నడుపుతున్న ఆయన స్నేహితుడు తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేవలం 27 ఏళ్ల వయస్సులోనే శంభాజీ పాటిల్ మరణించడం భారత షూటింగ్ రంగానికి తీరని లోటు. చిన్న వయసులోనే అంతర్జాతీయ వేదికలపై తన ప్రతిభను చాటిన ఆయన, భవిష్యత్తులో ఒలింపిక్స్ వంటి ఈవెంట్లలో పతకాలు సాధిస్తారని అందరూ ఆశించారు.

## భారత జట్లకు ఐదు బంగారు పతకాలు



కొలంబోలో జరిగిన సౌత్ ఏషియా సెపక్ టక్రా చాంపియన్‌షిప్‌లో భారత మహిళలు, పురుషుల జట్లు చరిత్ర సృష్టించాయి. ఐదు బంగారు పతకాలు సాధించి అద్భుత విజయాలను నమోదు చేసినట్లు సెపక్ టక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రటరీ పెరిక సురేష్ తెలిపారు.సెపక్ టక్రా మేనేజ్‌మెంట్ కమిటీ నాయకత్వంలో ఈ లీగ్‌లో వాలీబాల్ వేగంగా ప్రాచుర్యం పొందుతోందని అన్నారు. ప్రధాని మోడీ 'ఖేలో ఇండియా ఖేలో' ఉద్యమ స్ఫూర్తిని సాకారం చేస్తూ భారత ఆటగాళ్లు చారిత్రక విజయం సాధించారని పేర్కొన్నారు. ఈ స్పోర్ట్ ఇండియాలో మరింత జనాదరణ పొంది, రికార్డుల సృష్టిస్తుందని, యువతలో క్రీడాభిమానం, స్పోర్ట్స్‌మాన్‌షిప్ భావనను వ్యాప్తి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల టోక్యోలో జరిగిన 2026 ఏషియన్ గేమ్స్ టెస్ట్ ఈవెంట్‌లోనూ భారత పురుషుల సెపక్ టక్రా జట్టు గోల్డ్ మెడల్? సాధించి దేశానికి గౌరవం తెచ్చింది. ఈ అనూహ్య విజయంపై సౌత్ ఏషియా సెపక్ టక్రా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఎస్.ఆర్. ప్రేమ్ రాజ్, సెపక్ టక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు శ్రీనివాసులు, ఉమ్మడి కార్యదర్శి పెరిక సురేష్, జనరల్ సెక్రటరీ నరేష్ కుమార్ లు ఆటగాళ్లు, కోచ్‌లు, మేనేజ్‌మెంట్, ఫెడరేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ చారిత్రక విజయం సెపక్ టక్రా క్రీడకు బలమైన గుర్తింపు తెచ్చిపెడుతుందని, యువ ఆటగాళ్లకు ప్రేరణగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

# వుదయం సినిమా



# ఫంకీ అన్ని వర్గాలకు మెచ్చేలా ఉంటుంది



'జాతిరత్నాలు'తో హాస్య చిత్రాలలో కొత్త పంథాను సృష్టించిన దర్శకుడు కె.వి. అనుదీప్, ఇప్పుడు 'ఫంకీ'తో మరోసారి థియేటర్లలో నవ్వుల వర్షం కురిపించడానికి వస్తున్నారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాలో కయాదు లోహర్ కథానాయిక. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఒకరోజు ముందుగా ఫిబ్రవరి 13న విడుదలవుతున్న 'ఫంకీ' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు విశేషంగా ఆకట్టుకొని అంచనాలను రెట్టింపు చేశాయి. ప్రేక్షకులకు మరిచిపోలేని వినోదాల విందుని అందించడానికి 'ఫంకీ' చిత్రం ఫిబ్రవరి 13న థియేటర్లలో అడుగుపెడుతున్న నేపథ్యంలో తాజాగా దర్శకుడు కె.వి. అనుదీప్ మీడియాతో ముచ్చటించి సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**ఈ సినిమాకి 'ఫంకీ' అనే టైటిల్ పెట్టడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటి?**

'ఫంకీ' టైటిల్ వినడానికి క్యాచీగా ఉంటుంది. అలాగే ఈ తరం అభిరుచులకు తగ్గట్టుగా ఉంటుందని ఈ టైటిల్ ను ఎంచుకోవడం జరిగింది. హీరో పాత్రకు కూడా ఈ టైటిల్ సరిగ్గా సరిపోతుంది.

**విశ్వక్ సేన్ పాత్ర ఎలా ఉండబోతుంది?**

విశ్వక్ సేన్ ఇందులో ఒక సినిమా దర్శకుడి పాత్రలో కనిపిస్తారు. ఈ పాత్రను రాసుకున్నప్పుడే విశ్వక్ అయితే బాగుంటారు అనిపించింది. 'ఈ నగరానికి ఏమైంది' సినిమాలో ఆయన కామెడీ టైమింగ్ బాగుంటుంది.

**'ఫంకీ' సినిమా జానర్, కథాంశం ఏమిటి? జాతిరత్నాలకు భిన్నంగా ఉంటుందా?**

'జాతిరత్నాలు'తో పోలిస్తే 'ఫంకీ' చిత్రం పూర్తి కొత్తగా ఉంటుంది. ఇది అవుట్ అండ్ అవుట్ రొమాంటిక్ కామెడీ మరియు ఫ్యామిలీ ఎంటర్టైనర్. ఇందులో దర్శకుల జీవితాల్లో జరిగే కొన్ని సంఘటనలను సాధారణ ప్రేక్షకులకు కూడా అర్థమయ్యేలా సరదాగా చూపించడం జరిగింది. అలాగే ప్రేమ కథతో పాటు కుటుంబానికి సంబంధించిన మంచి భావోద్వేగ సన్నివేశాలు కూడా ఉంటాయి. నిజ జీవితంలో ప్రేక్షకులను కనెక్ట్ అయ్యే సీన్స్ ఉంటాయి. అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా ఉంటుంది ఈ సినిమా ఉంటుంది.

**'ఫంకీ' సినిమాలో లాజిక్ ఉంటుందా?**

ఖచ్చితంగా లాజిక్ ఉంటుంది. నా సినిమాల్లో కామెడీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి, లాజిక్ ఉండదని మీకు అనిపించవచ్చు. కానీ అన్ని సినిమాల్లో లాజిక్ ఉంటుంది.

**'జాతిరత్నాలు' తరహా హాస్యం ప్రయత్నించి కొందరు విఫలమయ్యారు.. దానిపై మీ అభిప్రాయం?**

మన సృష్టించే ప్రపంచం, పాత్రలు నిజ జీవితానికి దగ్గరగా ఉండాలి. హాస్య సన్నివేశాల్లో సహజత్వం ఉట్టిపడాలి. అప్పుడే అది ప్రేక్షకులకు చేరువ అవుతుందని నేను నమ్ముతాను. 'ఫంకీ' కూడా సినీ నేపథ్యం అయినప్పటికీ, సాధారణ ప్రేక్షకులకు చేరువ అయ్యేలా రూపొందించడం జరిగింది.

**ఈ సినిమాలో మీరు నటించారా? భవిష్యత్తులో పూర్తిస్థాయి నటుడిగా మారే ఆలోచన ఉందా?**

'ఫంకీ'లో నేను అతిథి పాత్రలో కనిపిస్తాను. నాకు నటుడిగా కంటే దర్శకుడిగా సినిమాలు చేయడమే ఆసక్తి. పూర్తిస్థాయి నటుడిగా మారే ఆలోచన లేదు. చెప్పాల్సిన కథలు చాలా ఉన్నాయి. దర్శకుడిగానే మరిన్ని సినిమా చేయాలని ఉంది.

**ట్రైలర్ లో కామెడీ పంచ్ లు బాగా పేలాయి. మీరిలా కామెడీ సినిమాలు మాత్రమే చేస్తారా?**

విభిన్న తరహా సినిమాలు చేయాలని ఉంది. ట్రైలర్ అనేది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడం కోసం పూర్తి వినోదభరితంగా రూపొందించడం జరుగుతుంది. 'ఫంకీ'లో హాస్యంతో పాటు అందమైన ప్రేమ కథ, కుటుంబ భావోద్వేగాలు కూడా ఉంటాయి. అన్ని అంశాలు చక్కగా కుదిరాయి. ఇందులో కొన్ని సర్ ప్రైజ్ లు కూడా ఉంటాయి.

**ఈ సినిమాలో అతిథి పాత్రల్లో ఎవరెవరు కనిపిస్తారు?**

ఈ సినిమాలో దర్శకులు హరీష్ శంకర్ గారు, కళ్యాణ్ శంకర్, నిర్మాతలు దిల్ రాజు గారు, నాగవంశీ గారు అతిథి పాత్రల్లో కనిపిస్తారు. అయితే ఆ పాత్రలు కథలో భాగంగానే వస్తాయి. ఆ పాత్రలతో కూడా సహజమైన సంభాషణలతో హాస్యాన్ని పుట్టించే ప్రయత్నం చేశాము.

**మీ గత చిత్రం 'ప్రిన్స్' ఫలితం మీపై ఏమైనా ప్రభావం చూపిందా?**

జయాపజయాలు సహజం. ఏ సినిమాకి అయినా ఒక మంచి సినిమా చేస్తున్నామనే ఉద్దేశంతోనే శాయశక్తులా కృషి చేస్తాము. అయితే 'ప్రిన్స్' స్క్రిప్ట్ సిద్ధం చేయడానికి అప్పుడు తగిన సమయం లేదు. ఇప్పుడు 'ఫంకీ'కి తగిన సమయం తీసుకొని, మంచి స్క్రిప్ట్ ని సిద్ధం చేశాము.

**'ఫంకీ' కథ మొదట ఎవరికి వినిపించారు?**

నిర్మాత నాగవంశీ గారికి మొదట ఈ కథ వినిపించాను. ఆయనకు కథ నచ్చి, వెంటనే సినిమా చేయడానికి అంగీకరించారు.

**త్రివిక్రమ్ గారు సినిమా చూశారా?**

నిర్మాణాంతర కార్యక్రమాలు జరుగుతున్న సమయంలో త్రివిక్రమ్ గారు సినిమా చూశారు. ఆయనకు సినిమా నచ్చింది. కొన్ని విలువైన సూచనలు చేశారు.

**నిర్మాత చినబాబు(ఎస్.రాధాకృష్ణ) గారి గురించి?**

ఈ సినిమా కోసం చినబాబు గారితో ఎంతగానో ప్రయాణం చేశాను. సినిమాకి సంబంధించిన అన్ని విషయాలు ఆయనతో చర్చించేవాడిని. ఆయన పలు సలహాలు, సూచనలు ఇచ్చేవారు.

**నరేష్ గారి పాత్ర ఎలా ఉండబోతుంది?**

నరేష్ గారి పాత్ర చాలా బాగుంటుంది. ఆ పాత్ర రాసుకునేటప్పుడే ఆయనైతే బాగుంటుంది అనిపించింది. నాకు చిన్నప్పటి నుంచి నరేష్ గారంటే అభిమానం. 'జాతిరత్నాలు' కోసం ఆయనతో కలిసి పనిచేశాను. ఇప్పుడు మరోసారి కలిసి పని చేయడం సంతోషంగా ఉంది.

**భీమ్స్ సిసిరోలియో సంగీతం గురించి?**

భీమ్స్ గారితో పనిచేయడం చాలా కంఫర్టబుల్ గా ఉంది. ఆయన దర్శకులకు విలువ ఇస్తారు, ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. ఫంకీ సినిమాకు ఆయన అద్భుతమైన సంగీతం అందించారు.

**సెన్సార్ రిపోర్ట్ ఎలా ఉంది?**

సినిమా నిడివి 2 గంటల 5 నిమిషాలు. సెన్సార్ బోర్డు U/A సర్టిఫికేట్ ఇచ్చింది. సినిమా చూసి చాలా బాగుంది అన్నారు.

**మీ తదుపరి చిత్రాలు?**

మూడు నిర్మాణ సంస్థలలో సినిమాలు చేయాల్సి ఉంది. ఒక ఫిమేల్ ఓరియెంటెడ్ కథ రాస్తున్నాను. అలాగే, వెంకటేష్ గారి కోసం ఒక కథ సిద్ధం చేస్తున్నాను.

# రేజర్ షూటింగ్ పూర్తి



తెలుగు సినిమాలో యూనిక్ ఫిల్మ్ మేకర్ గా, నటుడిగా ముద్రవేసిన రవిబాబు ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ 'రేజర్' తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. తన గత చిత్రం 'ఏనుగుతొండం ఘటికాచలం' వంటి లైట్‌హార్టెడ్ సినిమాకు పూర్తి డిఫరెంట్ గా, ఈసారి టెన్షన్, వైలెన్స్ కూడిన డార్క్ వరల్డ్‌లోకి అడుగుపెడుతున్నారు ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మక బ్యానర్ సురేష్ ప్రొడక్షన్ స్టార్ ప్రొడ్యూసర్ సురేష్ బాబు ప్రెజెంట్ చేయగా, ఫ్లయింగ్ ఫ్రాగ్స్ నిర్మిస్తోంది. రవిబాబు- సురేష్ బాబు కాంబినేషన్‌లో మరోసారి వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. దర్శకత్వంతో పాటు ఈ చిత్రంలో రవిబాబు హీరోగా కూడా నటిస్తుండటం ప్రత్యేకంగా నిలుస్తోంది. టీం మొత్తం షూట్‌ను పూర్తి చేసింది. ఈ సందర్భంగా ఒక పోస్టర్‌తో పాటు స్పెషల్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. గ్లింప్స్‌లో రవిబాబు వైలెంట్ అవతార్‌లో కనిపించారు. కారు ఇంజిన్ వాల్వ్ కవర్‌తో విలన్‌ను హతమార్చే సన్నివేశం సినిమాకు ఉండబోయే రా అండ్ సావేజ్ టోన్‌ను సూచిస్తోంది. తెలుగు సినిమాల్లో ఇప్పటివరకు చూడని కథాంశంతో 'రేజర్' ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది.

ఈ చిత్రానికి చరణ్ మాధవనేని సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఎస్ఎస్ రాజేశ్ సంగీతం సమకూరుస్తున్నారు. యాక్షన్ సన్నివేశాలకు సతీష్ పోలోజు కొరియోగ్రఫీ చేస్తున్నారు.




# శివోహంలో నటించడం నా అదృష్టం

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మహాశివుడిని పూజిస్తూ రూపొందిన "శివోహం" పాట ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో ఘనంగా జరిగింది. ఈ పాటను రాధాకేశవ్ సమర్పణలో పొత్తపు కేశవరెడ్డి నిర్మించారు. దాముడెడ్డి దర్శకత్వం వహించారు. యశోకృష్ణ సంగీతాన్ని అందించిన శివోహం పాటను ప్రసిద్ధ మలయాళ గాయకుడు మధు బాలకృష్ణన్ పాడారు. ఈ పాట తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో కీర్తన టీవీలో అందుబాటులో ఉండనుంది. శివోహం పాట ఆవిష్కరణ కార్యక్రమానికి శ్రీ జగద్గురు శంకరాచార్య పుష్పగిరి మహాసంస్థాన పీఠాదీశ్వరులు శ్రీశ్రీశ్రీ మదభినవోద్దండ విద్యా శంకర భారతీ మహాస్వామివారు, ప్రముఖ నటులు తనికెళ్ల భరణి, ప్రముఖ గీత రచయిత సుద్దాల అశోక్ తేజ, నటుడు గౌతమ్ రాజు అతిథులుగా పాల్గొన్నారు.

# 'టాక్సిక్' చిత్రానికి హిస్టారికల్ ఓవర్సీస్ డీల్

రాకింగ్ స్టార్ యశ్ నటించిన 'టాక్సిక్' సినిమా విడుదలకు ముందే అన్ని రికార్డుల్ని బద్దలు కొట్టేస్తోంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు తన ప్రతిష్టాత్మకమైన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ మీద రెండు తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేయబోతోన్నారు. ఈ మేరకు రికార్డ్ బ్రేకింగ్ డీల్ జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి అదొక చారిత్రాత్మక డీల్‌గా నిలిచింది. ఏకంగా రూ. 120 కోట్లకు హక్కుల్ని సొంతం చేసుకున్నారన్న సంగతి తెలిసిందే. ఈ డీల్ భారతీయ చిత్ర పరిశ్రమను ఆశ్చర్యపరిచింది.

ఇక ఇప్పుడు 'టాక్సిక్' ఓవర్సీస్ డీల్ గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు. విదేశీ పంపిణీదారులలో ఒకరైన ఫార్స్ ఫిల్మ్ 'టాక్సిక్' మూవీని కొనుగోలు చేసింది. ఇది సినిమా అసాధారణ ప్రీరిలీజ్ బిజినెస్ డీల్స్‌లో మరో భారీ మైలురాయిగా నిలిచింది. ఈ డీల్‌ను ఒక భారతీయ చిత్రానికి ఇప్పటి వరకు జరిగిన అత్యధిక ఓవర్సీస్ ప్రీ రిలీజ్ బిజినెస్‌గా చెబుతున్నారు. కమిషన్ ప్రాతిపదికన ₹105 కోట్లు అడ్వాన్స్‌గా పొందారు. ఇది ప్రపంచ మార్కెట్ నుండి 'టాక్సిక్' మీదున్న నమ్మకాన్ని చాటుతోంది. ఈ లెక్కలు సినిమాపై మార్కెట్ విశ్వాసాన్ని, గ్రౌండ్ లెవెల్ బజ్‌కు సూచికగా నిలుస్తున్నాయి. రాకింగ్ స్టార్ యశ్ సత్తాను, స్టామినాను ఈ లెక్కలు రిలీజ్‌కు ముందే చూపిస్తున్నాయి. టీజర్, ట్రైలర్ వంటివి వదలకపోయినా ఈ చిత్రంపై ఓ రేంజ్ అంచనాలు నెలకొన్నాయి.. భారీ నంబర్లను నమోదు చేస్తున్నాయి.

ముఖ్యంగా ఈ ల్యాండ్‌మార్క్ ఒప్పందం 'టాక్సిక్' భారతీయ భాషా వెర్షన్‌లకు (కన్నడ, తమిళం, తెలుగు, హిందీ, మలయాళం) ప్రత్యేకంగా వర్తిస్తుంది. ఇందులో ఇంగ్లీష్ వెర్షన్‌ను కలిగి ఉండదు. ఇదే కీలకమైన వ్యత్యాసం. ఓవర్సీస్‌లో టాక్సిక్ ఇంగ్లీష్ హక్కుల కోసం భారీ పోటీ నెలకొని ఉండటం చెప్పుకోదగ్గ విషయం.

ఈ చిత్రానికి అద్భుతమైన సాంకేతిక బృందం పని చేసింది. జాతీయ అవార్డు గ్రహీత సినిమాటోగ్రాఫర్ రాజీవ్ రవి, మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్, ఎడిటర్ ఉజ్వల్ కులకర్ణి, ప్రొడక్షన్ డిజైనర్ టిపి అబిద్ వంటి వారు పని చేశారు. ఇక యాక్షన్ సన్నివేశాలను భారీ స్థాయిలో తెరకెక్కించారు. జాతీయ అవార్డు గ్రహీత యాక్షన్ డైరెక్టర్లు అన్బరివ్, కేచా ఖంఫక్డీలతో కలిసి హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్, జాన్ విక్ ఫేమ్ జెజె పెర్రీ పోరాట సన్నివేశాల్ని కంపోజ్ చేశారు..

కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్ స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్లపై వెంకట్ కె. నారాయణ, యశ్ 'టాక్సిక్' మూవీని నిర్మించారు. ఈ 'టాక్సిక్' చిత్రాన్ని ఈద్, ఉగాది, గుడి పడ్వా సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా మార్చి 19న థియేటర్లలో భారీ ఎత్తున విడుదల చేయబోతోన్నారు.




# కపుల్ ఫ్రెండ్లీ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్



సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా "కపుల్ ఫ్రెండ్లీ". ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ గా తెరకెక్కిన "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ నెల 14న తెలుగు, తమిళంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. "కపుల్ ఫ్రెండ్లీ" సినిమాను ప్యాషనేట్ ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని ఏపీ, తెలంగాణలో రిలీజ్ చేస్తున్నారు. ఈ రోజు ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు.



# ఫిబ్రవరి 20న నవాబ్ కేఫ్

శివ కందుకూరి, రాజీవ్ కనకాల, తేజు అశ్విని ప్రధాన పాత్రలో హర్షిక ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాధా వి పప్పుడిప్పు నిర్మించిన చిత్రం 'నవాబ్ కేఫ్'. ఈ మూవీకి ప్రమోద్ హర్ష దర్శకత్వం వహించారు. ఈ సినిమాని ఫిబ్రవరి 20న రిలీజ్ చేయబోతోన్నారు. ఈక్రమంలో చిత్రయూనిట్ గ్రాండ్ ప్రెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. హీరో శివ కందుకూరి మాట్లాడుతూ .. "చాయ్ వాలా' అంటూ మా జర్నీని ప్రారంభించాం. 'చాయ్ వాలా'ని జనాల్లోకి తీసుకు వెళ్లేందుకు చాలా కష్టపడ్డాం. సెన్సార్ రూల్స్, గైడ్ లైన్స్‌ని గౌరవిస్తూ మేం మా టైటిల్‌ను 'నవాబ్ కేఫ్'గా మార్చాం. ప్రమోద్ ముందుగా నాకు ఈ కథను చెప్పినప్పుడు 'నవాబ్ కేఫ్' అని టైటిల్ అనుకున్నాం. నా ఫోన్‌లో ప్రమోద్ పేరు కూడా అదే ఉంటుంది. ఇప్పుడు విధి చివరకు 'నవాబ్ కేఫ్' టైటిల్‌ను పెట్టేలా చేసింది. 'నవాబ్ కేఫ్' టైటిల్ మా సినిమాలోని స్టోరీని, ఆత్మని తెలియజేస్తుంది. టైటిల్ చేంజ్ అయినా, సెన్సార్ సమస్యలు వచ్చినా మా నిర్మాత వెంకట్ ఎక్కడా వెనక్కి తగ్గకుండా, కాంప్రమైజ్ కాకుండా నిలబడ్డారు. 'నవాబ్ కేఫ్' అనే కొత్త టైటిల్‌తోనే మళ్లీ ప్రమోట్ చేద్దామని టీం అంతా ముందుకు వచ్చింది. ఎంతో నిజాయితీతో, జెన్యూన్‌గా ఈ మూవీని చేశాం. ఈ సినిమా అందరికీ కనెక్ట్ అవుతుంది. చిత్రం చూసి బయటకు వచ్చిన తరువాత కచ్చితంగా నాన్నకి ఫోన్ చేసి మాట్లాడతారు. ఫిబ్రవరి 20న 'నవాబ్ కేఫ్' అనే కొత్త పేరుతో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాం. ఇంత వరకు సపోర్ట్ చేస్తూ వచ్చిన మీడియా, ఆడియెన్స్‌కి థాంక్స్' అని అన్నారు.

# అతడు 28న రీ-రిలీజ్



సూపర్‌స్టార్ మహేష్ బాబు ఐకానిక్ క్లాసిక్ 'అతడు' మరోసారి గ్రాండ్‌గా వెండితెరపైకి రాబోతోంది. ప్రేక్షకుల మనసులో చెరగని ముద్రవేసిన ఈ టైమ్‌లెస్ క్లాసిక్ ఫిబ్రవరి 28న 4K ఫార్మాట్‌లో థియేటర్లలో రీ-రిలీజ్ కానుంది. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో త్రిష హీరోయిన్‌గా నటించారు. వెటరన్ నటుడు-నిర్మాత మురళీ మోహన్ ప్రతిష్ఠాత్మకంగా జయభేరి ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మించారు. మహేష్ బాబు స్టైలిష్ పెర్ఫార్మెన్స్, తివిక్రమ్ మార్క్ డైలాగ్స్, క్లాస్ మేకింగ్, అద్భుతమైన పాటలు, మర్చిపోలేని యాక్షన్ తో అతడు కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది.

ఇప్పుడు సూపర్ 4K లో, డాల్బీ ఆడియోతో మరోసారి థియేటర్లలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. థియేటర్ లిస్ట్స్, బుకింగ్ డీటెయిల్స్ త్వరలోనే వెల్లడించనున్నారు. ఈ ఐకానిక్ క్లాసిక్‌ని బిగ్ స్క్రీన్‌పై గ్రాండ్‌గా ఎక్స్‌పీరియన్స్ చేయడానికి ఆడియన్స్ గెట్ రెడీ.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Maria, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.